అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 21-6-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



మోడీ గారూ .. మౌనం వీడండి

- 'మణిపూర్ మామ్స్'

వివరాలు 10లో..

సంపుటి : 9 | సంచిక : 120 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

మహిళలకు ఏం చేశారు..?



రెజ్లర్లు అంటే మీకు అంత చిన్న చూపా..?

- బేటీ బచావో..బేటీ పడావో కాగితాలకే పరిమితం
- జులై 7నుంచి 9వరకు హైదరాబాద్‌లో ఐద్వా కేంద్ర కమిటీ సమావేశాలు
- ఆగస్టులో చలో ఢిల్లీ : ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు సుధాసుందర్‌రామన్

వివరాలు 9లో

లౌకికవాదులు ఒక్కటవ్వాలి

23న బీహార్‌లో ప్రతిపక్ష రాజకీయ పార్టీల సమావేశం

- హాజరవుతున్న సీపీఐ(ఎం).. కేసీఆర్ కలిసి రావాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మోడీ 2024లో మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం కనుమరుగవుతుందని, వాటిని రక్షించేవాళ్లు ఏకతాటిపైకి రావాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎన్నికల వాతావరణం నెలకొందని, అన్ని పార్టీలు ...9లో

గింజ గోస...

విత్తనాలు దొరక్క అన్నదాత అగచాట్లు

సేద్యాన్నే నమ్ముకున్న అన్నదాత అడగడుగునా మోసపోతున్నాడు. పాలకులు,ప్రభుత్వాలు మారినా రైతు తలరాత మారటంలేదు. సీజన్ వచ్చిన ప్రతిసారీ విత్తనం సేకరణ సమస్యగా మారుతోంది. విత్తనాలు కావాల్సినంతగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేయలేకపోతోంది. దీంతో నల్లబజారులో రైతన్న నిలువుదోపిడీకి గురవుతున్నాడు.

- నల్లబజారులో పత్తి, మిర్చి విత్తనాలు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు
- ఎంఆర్‌పీపై రూ.1200 వరకు అదనం
- డిమాండ్ ఉన్నవి ..లేనివి అంటగడుతున్న వైనం
- తనిఖీలు చేస్తున్నా వెనక్కు తగ్గని విక్రేతలు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రైతుల అవసరాలను విత్తన దుకాణాదారులు సొమ్ము చేసుకుంటున్నారు. వర్షాలు కురిస్తే పత్తి, మిర్చి గింజలు లభిస్తాయో లేదోనని.. ఇప్పుడైతే నచ్చిన కంపెనీ విత్తనాలు దొరుకుతాయని మార్కెట్‌కు వచ్చిన రైతుల ఆశలపై నీళ్లు చల్లుతున్నారు. డిమాండ్ ఉన్న విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తూ.. ఒక్కో ప్యాకెట్‌కు ఎంఆర్‌పీపై రూ.200 నుంచి రూ.1200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. లేదంటే తాము అడిగిన విత్తనాల ప్యాకెట్లు కొన్ని ఇచ్చి.. దుకాణదారులకు మార్జిన్ అధికంగా ఉండే సీడ్స్‌ను అంటగడుతున్నారు. డిమాండ్ ఉన్న విత్తనాలను ఏ దుకాణానికి వెళ్లి అడిగినా లేవని చెబుతూ.. రూ.850 ఉన్న ప్యాకెట్‌ను దొడ్డిదారిలో రూ.2000 వరకు విక్రయిస్తున్నారని రైతులు చెబుతున్నారు.


బ్లాక్ దందా ఎలా...?

రాష్ట్రవ్యాప్తంగా వరి తర్వాత పత్తి అధిక విస్తీర్ణంలో సాగవుతుంది. రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల వరకు ఈ పంట సాగయ్యే అవకాశం ఉంది. 2020-21లో 60లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 2021-22లో 50 లక్షల ఎకరాలకు పడిపోయింది. 2022-23లో 60 లక్షల ఎకరాల వరకు సాగు చేశారు. గతేడాది పత్తి పంటకు ఆశాజనకంగా ధర లేకపోవడంతో ఈ ఏడాది కొంత విస్తీర్ణం తగ్గొచ్చని అంటున్నా.. రైతులు మాత్రం పత్తిపై ఆసక్తి చూపుతూనే ఉన్నారు. పత్తిలో రాష్ట్రంలోనే అధిక డిమాండ్ ఉన్న యూఎస్ 7067, ఏబీసీహెచ్ 147, బీటీబీజీ-2 గీత, సూపర్ 971, బీజీ-2 విత్తనాల కృత్రిమకొరత సృష్టిస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. గ్రోమోర్‌తోపాటు సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్స్‌లో ఈ విత్తనాలను కొనుగోలు చేసేవాళ్లకు మరో మూడు రకాల వేరే కంపెనీ విత్తనాలను బలవంతంగా అంటగడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇవే రకాలు కావాలని రైతులు పట్టుబడితే అధిక రేటుకు ...9లో

దేశంలో పరిస్థితులు సరిగాలేకపోతే..విదేశీ పర్యటనలు ఆపుకుని చక్కదిద్దిన ప్రధానులను చూశాం. కానీ మోడీ గారు మాత్రం దేశం కష్టాల్లో ఉంటే వదిలేసి మరీ విదేశాల్లో పర్యటనలకు వెళ్తుంటే ఆందోళన చెందుతున్నాం. ఇది ఆయనకు ఆనవాయితీగా మారింది. దేశంలో నిరసనలు, ఆందోళనలు,అల్లర్లు,ఉద్యమాలు, ప్రకృతి విపత్తులు ఏమొచ్చినా.. పట్టని ప్రధాని.. విదేశాలకు వెళ్లి భారత్ వెలిగిపోతోందని చెప్పుకుంటుంటారు. తాజాగా మణిపూర్‌లో హింస మొదలుకుని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో తుఫాను బీభత్సం కండ్లముందున్నా ఫారిన్ టూర్‌కు విమానమెక్కేశారు.ఈ తీరుపట్ల, మోడీ హయాంలో దేశంలో నెలకొన్న పరిస్థితుల పట్ల దేశంలోనే కాదు విదేశాల్లోనూ మోడీకి నిరసన సెగలు తాకుతున్నాయి. ఆయన పర్యటనలపై ,ఆయనకు బైడెన్ ఆహ్వానంపై పలు అభ్యంతరాలు,విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఇదేం తీరు..?

- అమెరికాకు బయలు దేరిన ప్రధాని మోడీ
- భారత్‌లో బీజేపీ సర్కారు తీరుపై బైడెన్‌కు హెచ్‌ఆర్‌హెచ్ గ్రూపు లేఖ హక్కుల దుర్వినియోగాన్ని ఖండించండి
- చట్టాలను దుర్వినియోగంపై బహిరంగంగా విమర్శించండి
- మణిపూర్ హింస నేపథ్యంలో ప్రధానిని ఆహ్వానించటం సరికాదు
- 58 సంస్థలు, 200 మందికి పైగా వ్యక్తుల లేఖ



కాశ్మీర్ అంశం, హక్కుల ఉల్లంఘన, మైనారిటీలపై దాడులు సహా పలు అంశాల ప్రస్తావన

న్యూఢిల్లీ : భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటన బుధవారం నుంచి అధికారికంగా ప్రారంభం కానున్నది. ఈ పర్యటన కోసం ఆయన ఇప్పటికే భారత్ నుంచి బయలుదేరారు. అయితే, మోడీ అమెరికా పర్యటన నేపథ్యంలో కొన్ని సంస్థలు, వ్యక్తుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. భారత్‌లో హక్కుల దుర్వినియోగం, విమర్శకులపై మోడీ సర్కారు వ్యవహరిస్తున్న తీరును ఉటంకిస్తూ అమెరికాలోని లాభాపేక్షలేని గ్రూపు అయిన హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ (హెచ్‌ఆర్‌హెచ్) అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌కు ఒక లేఖను రాసింది. మోడీ సర్కారు తీరును వ్యతిరేకిస్తూ బహిరంగంగా ఖండించాలని కోరింది. ఈ లేఖపై 58 సంస్థలు, 200 మందికి పైగా వ్యక్తులు సంతకాలు చేశారు.

మోడీకి వ్యతిరేకంగా ర్యాలీ

మణిపూర్‌లో జాతి హింస చెలరేగిన నేపథ్యంలో మోడీని అమెరికా పర్యటనకు ఆహ్వానించటంపై హెచ్‌ఆర్‌హెచ్ బిడెన్‌ను తప్పుబట్టింది. హెచ్‌ఆర్‌హెచ్ లేఖ ...2లో


భారత ప్రజాస్వామ్యంపై మూడు దాడులు

సమ్మిట్ ఫర్ డెమోక్రసీకి వారం ముందు భారత ప్రజాస్వామ్యంపై వరుసగా మూడు దాడులను లేఖ ప్రస్తావించింది. "మొదట, అధికార బీజేపీ రాహుల్ గాంధీని పార్లమెంటు నుంచి బహిష్కరించింది. రెండోది, భారత ప్రభుత్వం పంజాబ్‌లో ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. మూడోది, ఉగ్రవాదానికి ...2లో

భారత్‌లో మానవ హక్కుల సంక్షోభాన్ని పరిష్కరించడానికి మార్గాలు అన్వేషించటం కోసం.. భారతీయ-అమెరికన్ మానవ హక్కుల, పౌర సమాజ నాయకులతో చర్చించాలని అమెరికా అధ్యక్షుడిని హెచ్‌ఆర్‌హెచ్ కోరింది. బిడెన్.. మోడీని వ్యక్తిగతంగా విమర్శించడానికి ఇష్టపడకపోయినా.. అధికారాన్ని ఏకీకృతం చేయడానికి, భారత ప్రజల అభీష్టాన్ని దెబ్బతీసేందుకు భారత ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని, ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడాన్ని విమర్శించడానికి తగినంత అవకాశం ఉన్నదని పేర్కొన్నది. "మీరు మాట్లాడితే ప్రధాని మోడీ వింటారు. మీరు బహిరంగంగా ఒక స్టాండ్ తీసుకుంటేనే అతను, అతని మిత్రులు మారుతారు. భారత్ గురించి పట్టించుకునే మీ మాట వినాలనీ, భారత్‌లో ప్రజల భవిష్యత్తును, హక్కులను ఒక వ్యక్తి దొంగిలించలేదని నిర్ధారించుకోవాలని మేము మిమ్మల్ని కోరుతున్నాం" అని లేఖలో వివరించింది.

డప్పు చప్పుళ్లు... బైక్ ర్యాలీలు...

- రేపు ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు: మంత్రి తలసాని
- హెూంమంత్రితో కలిసి ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డప్పు చప్పుళ్లు... బైక్ ర్యాలీలతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్టు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ...2లో

విద్యతోనే వికాసం-అభివృద్ధి

మన ఊరు- మన బడితో 172పాఠశాలలు అందుబాటులోకి..

- ప్రాధాన్యతాపరంగా ఒక్కో సమస్య పరిష్కరించుకుందాం: మంత్రి కేటీఆర్



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

విద్యతోనే వికాసం, అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రంలో ప్రాధాన్యతాపరంగా ఒక్కో సమస్యను పరిష్కరించుకుందామని మంత్రి కేటీఆర్ అన్నారు. మన ఊరు-మన బడిలో భాగంగా 172 పాఠశాలలు అందుబాటులోకి వస్తున్నట్టు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రూ.8.5 కోట్లతో అభివృద్ధి చేసిన విద్యా క్యాంపస్‌ను మంత్రి కేటీఆర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. చిన్నారుల బంగారు భవిష్యతుపై మరింత దృష్టి సారించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చిన్నారులను ఎట్లా తీర్చిదిద్దాలి, వాళ్ల కాళ్లపై నిలబడేలా.. ఇరుగు పొరుగుతో ఎట్లా మెదులుకోవాలో, సంతోషంగా ఎట్లా జీవించాలో కరికులమ్‌లో ప్రభుత్వం పొందుపరుస్తుందన్నారు. మానవ సంబంధాలు మెరుగుపర్చేందుకు బోధనలో భాగంగా ...9లో

బీఆర్ఎస్ దశాబ్ది దగా

రేపు అన్ని నియోజకవర్గాల్లో కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం : టీపీసీసీ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను దగా చేస్తూ వస్తున్నదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. దీనికి నిరసనగా బుధవారం అన్ని నియోజకవర్గాల్లో 'దశాబ్ది దగా' పేరుతో కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే అధ్యక్షతన రాజకీయాల వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశమైంది. తాజా రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు, పార్టీ ...9లో

దశాబ్ది ఉత్సవాల్లో ఇండ్లు.. గుడిసెల జాడేది?

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్

- గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చే వరకూ పోరాటం ఆగదు : ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య
- గోవిందరావుపేట, భూపాలపల్లిలో బస్సుయాత్రకు ఘన స్వాగతం





నవతెలంగాణ-గోవిందరావుపేట/భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ఇల్లు, ఇండ్ల స్థలాల జాడేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ప్రశ్నించారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ గృహాల సాధనకై ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపుట మండలానికి చేరుకుంది. బస్సుయాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ వందలాది మంది డీవైఎఫ్ఐ కార్యకర్తలు.. రెడ్ టీ షర్ట్లు ధరించి ఎర్రజెండాలు కట్టిన బైకులతో పసర గుడిసెవాసుల ప్రాంతానికి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పసరలో సభ నిర్వహించారు. అక్కడ నుంచి జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకున్న బస్సు యాత్రకు డప్పు చప్పుళ్లు బోనాలతో నృత్యం చేస్తూ బృందానికి స్వాగతం ...9లో

విద్య ఎక్కడుంటే అభివృద్ధి అక్కడే

బడుల్లో క్రీడల పీరియెడ్ ఉండాలి

- తెలంగాణపై కేంద్రం వివక్ష
- రాష్ట్రానికి ఒక్క విద్యాసంస్థనూ కేటాయించలేదు
- విద్యాదినోత్సవంలో మండలి చైర్మెన్ గుత్తా
- బాలల భవితకు బంగారు బాటలు వేద్దాం : సబిత
- అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి : మహమూద్ అలీ
- మూడేండ్లలో విద్యలో సమూల మార్పులు : తలసాని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్య ఎక్కడుంటుందో అభివృద్ధి అక్కడుంటుందని, అభివృద్ధి చెందిన దేశాలే ఇందుకు నిదర్శనమని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో విద్యాదినోత్సవ కార్యక్రమాన్ని ఆ శాఖ నిర్వహించింది. ముఖ్యఅతిథిగా హాజరైన గుత్తా ...2లో

విద్య ఎక్కడుంటే అభివృద్ధి అక్కడే

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ అన్నారు. విద్యుత్ వినియోగం, తలసరి ఆదాయం, జీఎస్‌డీపీలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. విద్యా,వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగం, విద్యుత్‌రంగం ప్రధాన కార్యక్రమాలుగా రాష్ట్ర ప్రభుత్వం భావించిందని చెప్పారు. విద్యపై ప్రత్యేక ఆసక్తి ఉన్నందునే 1,002 గురుకులాలను సీఎం కేసీఆర్ స్థాపించారని వివరించారు. ఏదో ఒక పాఠశాలలో విద్యార్థి నకలు కొట్టినా గోరంతలు కొండంతలు చేసే పరిస్థితి ఉందని అన్నారు. యూపీఏ హయాంలో మోడల్ స్కూళ్లను ప్రారంభించారని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మోడల్ స్కూళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలపైకి నెట్టిందన్నారు. దీంతో మన రాష్ట్ర ప్రభుత్వమే 192 మోడల్ స్కూళ్లను నిర్వహిస్తున్నదని వివరించారు. మెడికల్ కాలేజీ, నవోదయ విద్యాసంస్థ, గిరిజన విశ్వవిద్యాలయం వంటివి రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేయకుండా వివక్ష చూపుతున్నదని విమర్శించారు. తాను చదువుకునే రోజుల్లో సాయంత్రం క్రీడలు నేర్పించేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. క్రీడల కోసం ప్రత్యేకంగా ఒక పీరియెడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. పీఈటీలను నియమించాలని సూచించారు. స్కావెంజర్లు, వాచ్‌మెన్లు లేరని, ఆ సమస్యల మీద తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. బడి కేవలం పిల్లలదే కాదని, ఉపాధ్యాయులది కూడా అని వివరించారు. సొంత ఇంటిలాగే ఉపాధ్యాయులు బడిని కాపాడుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను గురుకుల పాఠశాలగా మార్చే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు.

ప్రయివేటుకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దుతున్నాం : సబిత

ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దుతున్నామని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. గురుకులాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పీజీ, లా కాలేజీ కలిపి 1,200 వరకు గురుకులాలున్నాయని, కేజీ టు పీజీ ఉచిత విద్యలో ఇది భాగమని వివరించారు. తెలంగాణ రాకముందు విద్యారంగానికి రూ.ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.23 వేల కోట్లు కేటాయిస్తున్నామని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ వల్లే ఇది సాధ్యమైందన్నారు. డిగ్రీలో కొత్త కోర్సులను ప్రారంభించిన ఉన్నత విద్యామండలిని ఆమె అభినందించారు. మన ఊరు-మనబడి బృహత్తర కార్యక్రమమని చెప్పారు. సర్కారు బడుల దశదిశను మార్చేలా సీఎం కేసీఆర్ దాన్ని రూపొందించారని వివరించారు. 93 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు న్యాక్ గ్రేడ్ రావడం ఆషామాషీ కాదని అన్నారు. గతంలో స్కూళ్లు ప్రారంభమయ్యాక రెండు, మూడు నెలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు ఇచ్చే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో వెంటనే ఇస్తున్నామని చెప్పారు. గతంలో పాఠ్యపుస్తకాలకు రూ.130 కోట్లు ఖర్చు చేసే వాళ్లమని, ఇప్పుడు రూ.190 కోట్లు ఖర్చయ్యిందని వివరించారు. సర్కారు బడుల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ అంగీకరించారని అన్నారు. మధ్యాహ్న భోజనం గతంలో దొడ్డు బియ్యం వండేవారని, ఇప్పుడు సన్నబియ్యంతో అందిస్తున్నామని గుర్తు చేశారు. పేద విద్యార్థులు ఉదయం తినకుండా వస్తారనే ఉద్దేశంతో మంగళవారం నుంచి రాగిజావ అందిస్తామని వివరించారు. దీనిద్వారా 28,606 ప్రభుత్వ పాఠశాలల్లోని 25,26,907 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. 18 ఏండ్లు నిండిన అమ్మాయిలకే కళ్యాణలక్ష్మి వర్తిస్తుందని అన్నారు. ఈ కారణం వల్ల అమ్మాయిలు ఎక్కువ మంది ఉన్నత విద్య చదువుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహిళా విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు ప్రకటించారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ఇస్తున్నామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామన్నారు.

సమాజంలో చదువుకు ఎంతో ప్రాధాన్యత : తలసాని

సమాజంలో చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉందనిపశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. చదువు... చదువు అంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేయొద్దని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కోరారు. క్రీడలు, సాంస్కృతిక అంశాలకు కూడా ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. రాబోయే మూడేండ్లలో విద్యారంగంలో సమూల మార్పులొస్తాయని చెప్పారు. ఆ తర్వాత ఉత్తమ విద్యాసంస్థ, ఏ ర్యాంకు వచ్చినా తెలంగాణకే దక్కుతుందని వివరించారు. ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ మన ఊరు మనబడి పాఠశాలల్లో వసతుల కల్పనకే పరిమితమని చెప్పారు. జూనియర్, డిగ్రీ, పీజీ, సాంకేతిక కాలేజీలతోపాటు విశ్వవిద్యాలయాలనూ అభివృద్ధి చేయాలని కోరారు. విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలోనే సీఎం కేసీఆర్ నెంబర్‌వన్‌గా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలోని 133 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 93కు న్యాక్ గ్రేడ్ ఉందని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి చెప్పారు. విద్యార్థుల నమోదు నిష్పత్తి జాతీయ స్థాయిలో 27.3 శాతం ఉంటే, తెలంగాణలో 39.1 శాతం ఉందన్నారు. మహిళలకు సంబంధించి జాతీయ స్థాయిలో 27.9 శాతం ఉంటే, తెలంగాణలో 40.3 శాతం ఉందని వివరించారు. ఎస్సీలు జాతీయ స్థాయిలో 23.9 శాతం ఉంటే, తెలంగాణలో 39.3 శాతం ఉందని చెప్పారు. విద్యార్థులకు ఉపాధి, నాణ్యమైన విద్య అందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సెక్టార్ స్కిల్ కౌన్సిల్ కోర్సులు, బీఎస్సీ ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ కోర్సులను ప్రారంభించామని అన్నారు. మన ఊరు మనబడి ప్రారంభించినా, విద్యార్థులకు రాగిజావ అందించినా ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన చెప్పారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లను ప్రశంసాపత్రం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అసోంలో వరద ఉధృతి

- 10 జిల్లాల్లో ప్రభావం

గౌహతి: అసోంలో వరద ఉధృతి కొనసాగుతూనే ఉంది. మంగళవారం నాటికి 10 జిల్లాల్లో వరద ప్రభావం తీవ్రంగా ఉందని, ఈ జిల్లాల్లో ఇప్పటికీ సుమారు 31 వేల మంది వరదలతో ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తెలిపారు. మరోవైపు అస్సాంలో రాబోయే 5 రోజుల్లో భారీ వర్షాలు నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రెడ్‌ఎలర్ట్ జారీ చేసింది. అస్సాం రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (ఏఎస్‌డీఎంఏ) విడుదల చేసిన డైలీ ఫ్లడ్ రిపోర్టు ప్రకారం చిరాగ్, డర్రాంగ్, ధేమాజి, ధుబ్రి, దిబ్రూగఢ్, కొక్రాఝార్, లఖీంపూర్, నల్బరి, సోనిట్‌పూర్, ఉదల్‌గురి జిల్లాల్లో 30,700 మందికి పైగా ప్రజలు వరదల బారీన పడ్డారు. అయితే ఏ జిల్లాలోనూ పునరావస కేంద్రాని ఏర్పాటు చేయలేదు. కానీ 25 పంపిణీ కేంద్రాల ద్వారా సహాయక సామాగ్రిని అంద చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం 444 గ్రామాలు ముంపులో ఉన్నాయని, 4,741.23 హెక్టార్లల్లో పంటలు నాశనమయ్యాయని ఎఎస్‌డిఎంఎ తెలిపింది. అలాగే అనేక ప్రాంతాల్లో కోతలు ఏర్పడుతున్నాయని, కొండ చరియలు విరిగి పడుతున్నాయని తెలిపింది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, వంతెనలు వంటి మౌలిక సదుపాయాలు ధ్వంసమవుతున్నాయని వెల్లడించింది. పట్టణ ప్రాంతాలు కూడా వరద ముంపునకు గురవుతున్నాయని తెలిపింది. బ్రహ్మపుత్రా నదితో సహా రాష్ట్రంలో అన్ని నదులు ప్రమాదకరస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయని చెప్పింది.

నేడు సెంథిల్ బాలాజీకి శస్త్రచికిత్స

చెన్నై : ఈడీ అరెస్టు చేసిన తమిళనాడు మంత్రి వి.సెంథిల్‌బాలాజీకి ఈ నెల 21న ఇక్కడి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో హృదయ సంబంధిత శస్త్రచికిత్సను చేయనున్నారు. ఈ విషయాన్ని తమిళనాడు ఆరోగ్య శాఖ మంత్రి మా. సుబ్రమణ్యం మంగళవారం వెల్లడించారు. క్యాష్ ఫర్ జాబ్స్ కుంభకోణంలో గతవారంలో సెంథిల్‌బాలాజీని ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అదే రోజు సెంథిల్ గుండెపోటుకు గురికావడంతో ముందుగా అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరువాత కోర్టు ఆదేశాలతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. 'సెంథిల్‌బాలాజీకి తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాల్సి ఉంది. కాబట్టి రేపు చేస్తున్నారు' అని మంత్రి సుబ్రమణ్యం మంగళవారం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ వైద్యులు గుర్తించేవరకూ కూడా 'క్రిటికల్ బ్లాక్స్' గురించి సెంథిల్‌బాలాజీకి తెలియదని సుబ్రమణ్యం చెప్పారు. ప్రస్తుతం సెంథిల్‌బాలాజీ చికిత్స పొందుతున్న కావేరీ ఆసుపత్రే ఈ నెల 14న అతనికి బైపాస్ సర్జరీ చేయాలని తొలిసారి సూచించింది.

ఆ పార్టీలపై చర్యలు తీసుకోండి

- ఎలక్షన్ కమిషన్‌కు ఏడీఆర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థుల నేర చరిత్రను ప్రచురించడంలో విఫలమైన రాజకీయ పార్టీలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు ఏడీఆర్ లేఖరాసింది. సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల స్థాయిలో తమ అభ్యర్థుల నేర చరిత్ర, పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి రాజకీయ పార్టీలు వెల్లడించడం తప్పనిసరి అని ఎడిఆర్ తన లేఖలో గుర్తు చేసింది. అలాగే నేర చరిత్ర ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయడానికి గల కారణాలను, నేరచరిత్ర లేని ఇతర వ్యక్తులను అభ్యర్థులుగా ఎందుకు ఎంపిక చేయలేకపోయారనే విషయాలను కూడా రాజకీయ పార్టీలు వెల్లడించాల్సి ఉంటుందని ఎడిఆర్ తెలిపింది. తన ఆదేశాలను పాటించనందుకు 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 10 రాజకీయ పార్టీలకు సుప్రీంకోర్టు జరిమానా విధించిన విషయాన్ని కూడా ఏడీఆర్ గుర్తుచేసింది. దీని తరువాత ఈ ఏడాదిలో త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్, కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు, 2022లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, పంజాబ్ ఎన్నికలు, 2021లో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతం) అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని ఏడీఆర్ తెలిపింది. ఈ ఎన్నికల్లో నిబంధనలు పాటించని రాజకీయ పార్టీలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది.

నవతెలంగాణ వరంగల్ రీజనల్ మేనేజర్.. బోయినపల్లి దేవేందర్ రావుకు పితృవియోగం

నవతెలంగాణ-వరంగల్



నవతెలంగాణ వరంగల్ రీజనల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్ రావు తండ్రి బోయినపల్లి గోపాల్‌రావు (85) వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామంలో అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి పలువురు సంతాపం తెలిపారు. అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్నారు. మృతునికి నలుగురు కుమారులు కాగా, పెద్ద కుమారుడు నవతెలంగాణ వరంగల్ రీజియన్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్ రావు. కాగా, దేవేందర్, ఆయన కుటుంబానికి నవతెలంగాణ సీజీఎం ఎం.ప్రభాకర్, ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్, మఫిషిల్ ఇన్‌చార్జి వేణు తమ సంతాపాన్ని తెలిపారు.

ఐఏఎస్ అధికారులతో పాలనను అడ్డుకుంటుంది

- కేంద్రంపై కేజ్రీవాల్ విమర్శలు

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం ఐఏఎస్ అధికారులతో ఢిల్లీ పాలనను నియంత్రించాలని భావిస్తోందని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్టు ప్రకటించారు. మంగళవారం నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్‌సీసీఎస్‌ఏ) మొదటి సమావేశానికి హాజరైన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా ఎన్నికైన ప్రభుత్వ అధికారాలను లాక్కుందని అన్నారు. మంత్రులకు బదులుగా అధికారులకు బాధ్యతలను కట్టబెట్టిందని, ఆర్డినెన్స్ ఢిల్లీ చీఫ్ సెక్రటరీని కేంద్రం కన్నా ఉన్నత స్థానంలో ఉంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు తీసుకున్న నిర్ణయాలను తోసిపుచ్చే అధికారం ఐఏఎస్‌లకు ఉందని అన్నారు. ఎన్‌సీసీ ఎస్‌ఏ సమావేశానికి కొద్ది రోజుల ముందు ఓ అధికారి సస్పెన్షన్‌కు సంబం ధించిన ఫైల్ తనకు అందిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. కొన్ని ప్రశ్నలు లేవనెత్త డంతో ఆ ఫైల్ తిరిగి తన దగ్గరకు రాకుండా.. లెఫ్టినెంట్ గవర్నర్ కార్యా లయానికి వెళ్లిందని.. ఎన్‌సీసీఎస్‌ఏకు చెందిన ఇద్దరు సభ్యులు ఆమోదించ డంతో ఆ అధికారి సస్పెండ్ అయ్యారని అన్నారు. త్వరలో ఆర్డినెన్స్ తో పాటు ఈ అంశాలన్నింటినీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువెళ్లనున్నామని అన్నారు.

ఇదేం తీరు..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం.. మానవ హక్కులపై భారత ప్రభుత్వం పెంచుతున్న దాడులకు వ్యతిరేకంగా బహిరంగంగా, అర్థవంతంగా వెనక్కి నెట్టాలని కోరింది. మానవ హక్కుల పట్ల కట్టుబాట్లను గౌరవించాలని భారత ప్రభుత్వానికి బహిరంగంగా పిలుపునివ్వాలనీ, రాజకీయ విమర్శకులను ఏకపక్షంగా నిర్బంధించడానికి చట్టాలను ఉపయోగిస్తున్న మోడీ, ఆయన క్యాబినెట్‌ను హెచ్చరించాలని చెప్పింది. మోడీకి, ఆయన ఫాసిస్టు పాలనలో మానవ హక్కులు, ముఖ్యంగా మైనారిటీల హక్కులు ప్రమాదంలోకి పడిపోవటానికి వ్యతిరేకంగా బుధవారం అమెరికాలో ఒక ర్యాలీ జరగనున్నది. ఈ ర్యాలీ స్పాన్సర్లలో హెచ్‌ఆర్‌హెచ్ కూడా ఉన్నది.

మోడీ పాలనలో నిరంకుశ దేశంగా భారత్

భారత-అమెరికన్ హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, దళితులు, పౌర హక్కులు, మతాంతర సంస్థల కూటమి అయిన కొయలిషన్ ఫర్ రీక్లెయిమింగ్ ఇండియన్ డెమోక్రసీ.. మోడీని ఆహ్వానించాలనే బిడెన్ నిర్ణయానికి, భారత్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా వాషింగ్టన్ డీసీలో రెండు విలేకరుల సమావేశాలను నిర్వహించనున్నది. మోడీ పాలనలో భారత్.. ప్రపంచంలో అత్యంత వేగమైన నిరంకుశ దేశాలలో ఒకటని ఈ కూటమి ఆరోపించింది. గత మూడేండ్లుగా భారత్‌ను మోడీ ప్రభుత్వం 'పాక్షిక స్వేచ్ఛా' దేశంగా తయారు చేసిందని 'ఫ్రీడమ్ హౌజ్' వివరించింది. మోడీ సర్కారు కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసిన తర్వాత అక్కడ మానవ, పౌర, రాజకీయ హక్కుల ఉల్లంఘన జరిగిందనీ, కాశ్మీర్ స్వేచ్ఛా ప్రాంతం కాదని ఆరోపించింది. పత్రికా స్వేచ్ఛ ర్యాంకింగ్-2023లో భారత్ స్థానం 161కి పడిపోయిందనీ, అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల హత్యల జవాబుదారీతనాన్ని పరిశీలించే సూచీలో గత 15 ఏండ్లుగా భారత్ ఉన్నదనీ, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా భారత 11వ స్థానంలో ఉన్నదని హెచ్‌ఆర్‌హెచ్ వివరించింది. ప్రపంచవ్యాప్తంగా రచయితలను జైలుకు పంపిన టాప్-10 దేశాలలో భారత్ ఒకటని 2022 పెన్ అమెరికాస్ ఫ్రీడమ్ టు రైట్ ఇండెక్స్‌ను ఉటంకించింది. 2017 నుంచి ప్రతి ఏడాదీ సామూహిక దురాగతానికి గురయ్యే ప్రమాదంలో ఉన్న టాప్-15 దేశాలలో భారత్ ఒకటిగా ఉన్నదనీ, ఇది మోడీ హయాంలో భారత రాజకీయాల విషపూరితతను ప్రతిబింబిస్తుందన్న యూఎస్ హోలోకాస్ట్ మెమోరియల్ మ్యూజియం వెల్లడించిన అంశాన్ని హెచ్‌ఆర్‌హెచ్ గుర్తు చేసింది. కౌన్సిల్ ఆన్ అమెరికన్-ఇస్లామిక్ రిలేషన్స్, ఫెడరే షన్ ఆఫ్ ఇండియన్ అమెరికన్ క్రిస్టియన్ ఆర్గనైజే షన్స్, ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్, ఇంటర్నే షనల్ కమిషన్ ఫర్ దళిత్ రైట్స్‌తో పాటు పలు సంస్థలు ఈ లేఖపై సంతకాలు చేసిన వాటిలో ఉన్నాయి.

భారత ప్రజాస్వామ్యంపై మూడు దాడులు

సంబంధించి భారతీయులను దోషులుగా గుర్తించ వచ్చని భారత సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది" అని లేఖలో పేర్కొన్నది. బిడెన్ ప్రభుత్వంలో వీటి గురిం చి ఎవరూ మాట్లాడలేదు అని వివరించింది. ఇస్లా మోఫోబిక్ హింస భారత్‌ను పట్టుకున్న తర్వాత స మ్మిట్ ఫర్ డెమోక్రసీలో మాట్లాడాలని మీరు (బిడెన్) మోడీని ఆహ్వానించారు అని ఆందోళన వ్యక్తం చేసింది.

రచయిత సల్మాన్ రష్దీకి ప్రతిష్టాత్మక జర్మన్ పురస్కారం

బెర్లిన్: ప్రముఖ రచయిత సల్మాన్ రష్దీ ప్రతిష్టాత్మక జర్మన్ పురస్కారానికి ఎంపికయ్యారు. సాహిత్యంలో చేసిన విశేష కృషికి, నిరంతరం ప్రమాదాలు ఎదురవుతున్నా చెక్కుచెదరని ఆయన సంకల్పం, సానుకూల వైఖరికి గాను ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 22న ఫ్రాంక్ ఫర్ట్‌లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఆయన రచనల్లో కథనాత్మక దృష్టితో పాటు నిరంతర సాహిత్య ఆవిష్కరణ, హాస్యం, మరియు జ్ఞానాన్ని మిళితం చేస్తారని జ్యూరీ తెలిపింది. హింసాత్మకతో కూడిన పాలనాశక్తులు మొత్తం సమాజాన్ని నాశనం చేసే విధానాన్ని వివరించడంతో పాటు వ్యక్తుల ప్రతిఘటనను నాశనం చేయలేరని కూడా వివరిస్తారని పేర్కొంది. గతేడాది ఆగస్టులో న్యూయార్క్‌లో నిర్వహించిన ఓ సాహిత్య వేడుకలో ఆయన దాడికి గురైన సంగతి తెలిసిందే. ఆయన నిరంతరం శారీరక, మానసిక సమస్యలతో పోరాటం చేస్తున్నప్పటికీ .. ఇప్పటికీ రచనలను కొనసాగిస్తున్నారని జ్యూరీ ప్రశంసించింది.

గ్రేట్ ప్లేస్ టు వర్క్‌లో సింక్రోనీకి ఐదో స్థానం

హైదరాబాద్ : పని చేసేందుకు అత్యుత్తమ కంపెనీలో ఒక్కటిగా తమ సంస్థ నిలిచిందని ప్రీమియర్ కన్స్యూమర్ ఫైనాన్సియల్ సర్వీసెస్ కంపెనీ సింక్రోనీ వెల్లడించింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా జాబితాలో తమ సంస్థ ఐదో స్థానం దక్కించుకుందని పేర్కొంది. తమ ఉద్యోగులకు సమ్మిళిత, మద్దతుతో కూడిన, స్ఫూర్తిదాయక వాతావరణం అభివృద్ధి చేయడంలో సింక్రోనీ రాజీలేని నిబద్ధతకు ఇది ప్రతీకగా నిలుస్తుందని తెలిపింది.

డప్పు చప్పుళ్లు... బైక్ ర్యాలీలు...

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద గల 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద హోంమంత్రి మహమూద్ అలీ, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, డీజీపీ అంజనీ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాసరాజులతో కలిసి తలసాని ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నగరంలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో బైక్‌లపై ర్యాలీగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని సూచించారు. అనంతరం వేలాదిమంది కళాకారుల నృత్యాలు, డప్పు చప్పుళ్లు, వివిధ వేషధారణలతో ర్యాలీగా వేలాదిమంది ప్రజలతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక కేంద్రం వద్దకు చేరుకోవాలని కోరారు. అనంతరం సీఎం కేసీఆర్.... స్మారక కేంద్రాన్ని ప్రారంభించి అక్కడే ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారని తెలిపారు. తదనంతరం గడిచిన తొమ్మిదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించే విధంగా 750 డ్రోన్ లతో భారీ షో ఉంటుందని చెప్పారు. ప్రజలు డ్రోన్ షోను వీక్షించే విధంగా ట్యాంక్ బండ్‌పై అదే రోజు సాయంత్రం రాకపోకలు నిలిపేస్తామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అమయ్ కుమార్, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ, పలువురు డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

బెంగాలీలకు రాష్ట్రావిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో స్థిరపడ్డ ఎనిమిది లక్షల మంది బెంగాలీలకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ పశ్చిమబెంగాల్ రాష్ట్రావిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఆ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వించారు. ఈ కార్యక్రమంలో ఆయా బెంగాలీ అసోసియేషన్ల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాలను కళాకారులు ఆలపించారు. గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో బెంగాలీలు భాగమయ్యారని గుర్తు చేశారు. నిజాం కాలేజీ మొదటి ప్రిన్సిపాల్ అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, ఆయన పిల్లలు హరింద్రనాథ్ ఛటోపాధ్యాయ, సరోజినీ నాయుడు తమ గోల్డెన్ త్రిషోల్డ్ ఇంటిని 1974లో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి విరాళంగా ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వివిధ రంగాల్లో సేవలందించిన బెంగాలీ ప్రముఖులను గుర్తుచేసుకున్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. యోగా, ధాన్యం, ప్రాణాయామాలు కోవిడ్-19 వల్ల ఏర్పడిన మానసిక, శారీరక ప్రభావాలను అధిగమించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.

వర్సిటీ కాంట్రాక్టు టీచర్ల జేఏసీ చైర్మెన్‌గా శ్రీధర్‌కుమార్ లోధ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ల జేఏసీ నూతన కమిటీ ఎన్నికైంది. ఈ జేఏసీ నూతన చైర్మెన్‌గా కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మంగళవారం జూమ్‌లో సమావేశాన్ని నిర్వహించారు. జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా రాజేష్ కన్నా, చైర్‌పర్సన్‌గా పల్లా రేష్మారెడ్డి, వర్కింగ్ చైర్మెన్‌గా డాక్టర్ రామేశ్వరరావు, కో చైర్మెన్‌గా డాక్టర్ ఎస్ రవికుమార్‌తోపాటు మరో 47 మందిని ఎన్నుకున్నారు. విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ దశలవారీగా కార్యాచరణను రూపొందించారు. బుధవారం ఉన్నత విద్యామండలి అధికారులను కలుస్తారు. ఈనెల 22న వినూత్న నిరసన, 23న పరిపాలన భవనం ముందు ధర్నా, 24న అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు ఇస్తారు. 26న కాలేజీల ముందు ధర్నా 27న వినూత్న నిరసన, 28న విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సీఎస్ శాంతికుమారిని కలిసి వినతిపత్రం సమర్పిస్తారు. 29న అధికారులకు వినతిపత్రాల సమర్పణ, 30న విశ్వవిద్యాలయాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ముగిసిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

- జులై మొదటివారంలో ఫలితాలు విడుదల

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఈనెల 12 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వర కు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించారు.



కేసుల దర్యాప్తుల్లో న్యాయపరమైన చిక్కులపై దృష్టి పెట్టండి

డీఎస్పీలు, అదనపు ఎస్పీలకు న్యాయ నిపుణుల సూచనలు

- డీజీపీ కార్యాలయం నుంచి అధికారులకు ఆన్‌లైన్ వర్క్‌షాప్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

క్లిష్టమైన కేసుల దర్యాప్తుల్లో న్యాయపరంగా చిక్కులు ఎదురుకాకుండా తగిన శ్రద్ధ వహించాలని పోలీసు అధికారులకు న్యాయ నిపుణులు సూచించారు. డీఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారులకు మంగళవారం డీజీపీ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో పోలీసు లీగల్‌సెల్ విభాగానికి చెందిన న్యాయ నిపుణులు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్, సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్, డీజీపీ, ఉన్నతాధికారులకు న్యాయ సలహాదారుడైన ప్రముఖ న్యాయవాది రాములుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ నిపుణులు మాట్లాడుతూ.. కేసు నమోదు చేయటంలో వహిస్తున్న శ్రద్ధ తదుపరి దర్యాప్తుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లోపిస్తున్నదనీ, కొందరు దర్యాప్తు అధికారుల్లో ఉన్న నిర్లక్ష్యం కూడా దీనికి కారణమవుతున్నదని వారు అన్నారు. నేరాలు చేసిన వారికి కోర్టులలో శిక్షలు పడితేనే నిందితులలో భయాన్ని పాదుగొలపగలమనీ, అదే సమయంలో బాధితులకు న్యాయం కూడా జరుగుతుందని డీజీపీ అంజనీకుమార్ తెలిపారు. కేసులు కోర్టులలో వీగిపోకుండా ఉండాలంటే దర్యాప్తు ప్రారంభం నుంచి ఆ కేసుకు సంబంధించిన న్యాయ నిపుణులతో తగిన సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు సాగితేనే చక్కటి ఫలితాలు లభిస్తాయని ఆయన అన్నారు. నేరాలకు పాల్పడ్డ నిందితులు ఆ కేసు నుంచి తప్పించుకోవటానికి చట్టపరమైన లొసుగులను ఎప్పుడూ అన్వేషిస్తూనే ఉంటారనీ, వారికి ఆ అవకాశాన్ని ఇవ్వకుండా శాస్త్ర, సాంకేతిక పరంగా తగిన ఆధారాలను సేకరించాల్సినవసరం ఉన్నదనీ, అప్పుడే నేరస్థుల జిత్తులు పారకుండా ఉంటాయని పోలీసు లీగల్ సెల్ విభాగానికి చెందిన అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కొన్ని క్లిష్టమైన కేసులకు సంబంధించి వివిధ ప్రాంతాలకు చెందిన డీఎస్పీలు, అదనపు ఎస్పీలు అడిగిన పలు ప్రశ్నలకు న్యాయ నిపుణులు సమాధానాలిచ్చారు.

కాశ్మీర్‌లో ఎస్ఐఏ సోదాలు

- సోషల్ మీడియా దుర్వినియోగం పేరుతో...

శ్రీనగర్: సోషల్ మీడియా దుర్వినియోగానికి సంబంధించిన కేసులో జమ్ముకాశ్మీర్ స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎస్ఐఏ) మంగళవారం సోదాలు జరిపింది. లోయలోని నాలుగు జిల్లాల్లోని ఆరు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. పలు మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డులతో పాటు ఇతర డిజిటల్ వస్తువులను సీజ్ చేసినట్టు వివరించారు. వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వేర్పాటువాద, భారత వ్యతిరేక భావాలను ప్రచారం చేయడంలో ప్రమేయం ఉన్న వ్యక్తులు, బృందాలను గుర్తించే లక్ష్యంతో ఈ సోదాలు చేపట్టినట్టు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం కార్యాలయము: దేవరకొండ నల్గొండ జిల్లా
లేఖ.సంఖ్యం.పి.డి.ఏ.ఇ/ఇ1/04/2023-24 ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు తేది: 20.06.2023
దేవరకొండ పురపాలక సంఘం నందు యంజిఎఫ్ 2023-24, నిధుల నుండి చేయవలసిన (02) పనికి గాను (రూ.6.00 లక్షలు) "ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా దిగువ తెలిపిన తేదీల ప్రకారం టెండర్లు స్వీకరించుటకు టెండర్లు పిలవబడుచున్నవి N.I.T.No: MCDVK/E1/01/MGF2023-24, MCDVK/E1/02/MGF2023-24 1.బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు తేది : తేది: 21.06.2023 ఉ॥ గం॥ 11.00 నుండి. 2. బిడ్ డాక్యుమెంట్ సబ్మిట్ చివరి తేది :28.06.2023 మ॥ గం॥ 4.30 వరకు టెండరు నోటీసు వివరములకై https://tender.telangana.gov.in ద్వారా తెలుసుకోగలరు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళలో ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు. మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీర్ పురపాలక సంఘం దేవరకొండ గారి సెల్ నెం.9618455155, 9618455244
సం/- మున్సిపల్ కమీషనర్
పురపాలక సంఘం, దేవరకొండ
DIPR R.O.No.3420-PP/CL/ADVT/1/2023-24, Dt. 20-06-2023

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం ఆర్మూర్, జిల్లా: నిజామాబాద్
టెండర్ నోటీస్
ఇ1/04/ఎంసిఎ/2023 తేది: 20.06.2023
ఆర్మూర్ పట్టణములో వివిధ అభివృద్ధి పనులు, హరితహారము పనులు మరియు సానిటేషన్ నిర్వహణ పనులు చేపట్టుటకు గాను ఆన్‌లైన్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరుచున్నాము. మిగిలా వివరాల కొరకు తెలంగాణ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫామ్ https://tender.telangana.gov.in లో లేదా పురపాలక సంఘ కార్యాలయమున పని వేళల్లో సంప్రదించగలరు.
సం/- కమీషనర్
పురపాలక సంఘం, ఆర్మూర్
DIPR R.O.No.3416-PP/CL/ADVT/1/2023-24, Dt. 20-06-2023

NAVA నవ లిమిటెడ్
(ఇది వరకు నవభారత్ వెంచర్స్ లిమిటెడ్ గా పిలువబడు)
కార్పొరేట్ ఐడెంటిటీ నెం.: L27101TG1972PLC001549
నమోదిత కార్యాలయం:నవభారత్ ఛాంబర్స్, 6-3-1109/1, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్-500082. తెలంగాణ. ఫోన్ నెం.: 040-2340 3501/40345999 ఈ ఫ్యాక్స్: 080-6688 6121. ఈమెయిల్ : investorservices@navalimited.com ; వెబ్ సైట్ : www.navalimited.com

వాటాదారులకు ప్రకటన

విషయం: (1) తిరిగి చెల్లించని/ఎవరికీ చెందని డివిడెండ్ల కొరకు రిమైండర్
(2) కంపెనీయొక్క ఎవ్వరూ తీసుకోని ఈక్విటీ షేర్లను పెట్టుబడిదారుల విద్య మరియు రక్షణ నిధి (ఐఇపిఎఫ్) ఖాతాకు బదిలీ
(3) మీ హెూల్డింగ్స్ పై ఇ-మెయిల్, పాన్ మరియు బ్యాంకు వివరాలు తప్పని సరిగా అప్‌డేట్‌చేయుటకై

ఈ ప్రకటన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ), భారత ప్రభుత్వము వారు గుర్తించిన కంపెనీల చట్టము 2013 (ఇకముందు చట్టముగా) లోని సదుపాయములను పరిశీలిస్తూ పెట్టుబడిదారుల విద్య మరియు రక్షణ నిధి అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, బదిలీ, తిరిగి చెల్లించునది), రూల్స్, 2016 (ఇక ముందు రూల్స్‌గా) కు అనుగుణముగా ఇవ్వబడుచున్నది.

కంపెనీల చట్టం, 2013 (చట్టం) లోని సెక్షన్ 124(5) ప్రకారము, గత ఏడు సంవత్సరములుగా తిరిగి చెల్లించని /ఎవరికీ చెందని మిగిలి పోయిన అన్ని డివిడెండ్లను కంపెనీద్వారా పెట్టుబడిదారుల విద్య మరియు రక్షణ నిధి (ఐఇపిఎఫ్)కు బదిలీ చేయవలసిన అవసరము ఉన్నది.

మరియు, సదరు చట్టం లోని సెక్షన్ 124(6) యొక్క రూల్స్ ప్రకారము, అన్ని వాటాలు, వేటికైతే డివిడెండ్లను వరుసగా ఏడు లేదా ఆపై సంవత్సరములుగా తిరిగి చెల్లించబడని /ఎవరికీ చెందని (సంబంధిత వాటాలను), కంపెనీద్వారా, సంబంధిత వివరాలతో కూడిన పట్టికతో పాటు పెట్టుబడిదారుల విద్య మరియు రక్షణ నిధి (ఐఇపిఎఫ్)కు బదిలీ చేయవలెను.

సదరు రూల్స్ ప్రకారము, ఎవరి వాటాలైతే ఐఇపిఎఫ్ కు బదిలీ అర్హత పొందినవో, ఆ సంబంధిత వాటాదారులందరికి, విడివిడిగా, తీసుకోవలసిన సముచిత చర్యలకై ఓ సమాచారము పంపబడుతున్నది. సదరు వాటాదారుల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్ పై పొందుపర్చబడినవి.

తదనుసారం, ఆర్థిక సంవత్సరం 2015-16 కు సంబంధించి ప్రకటించిన తుది డివిడెండ్, ఏడు సంవత్సరాలుగా తిరిగి చెల్లించని లేదా ఎవరికీ చెందని డివిడెండ్ గా మిగిలిన వాటిని సెప్టెంబరు 23, 2023 న/లోపు, ఐఇపిఎఫ్ కు బదిలీ చేయబడతాయి. సదరు డివిడెండ్లకు సంబంధించి మిమ్ములను కోరడమేమనగా 2015-16 సంవత్సరం నుండి చెల్లించబడని/ మీరు క్లెయిమ్ చేయని డివిడెండ్లు ఏవైనా మిగిలి ఉన్నట్లయితే కంపెనీ వారి రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ) లైన కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (కెటిఎల్) వారికి క్లెయిమ్ కొరకు దరఖాస్తు చేయండి.

పైనతెలిపిన విధంగా డివిడెండ్లపై సెప్టెంబరు 11,2023 లోగా ఎటువంటి క్లెయిమ్‌లు రానిచో, సదరు చట్టం మరియు రూల్స్ క్రింద అవసరమని భావిస్తూ, తెలిపిన నిర్ణీత పద్ధతిలో సంబంధిత షేర్లను ఐఇపిఎఫ్ ఖాతాకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా బదిలీచెయబడును. షేర్‌హెూల్డర్స్‌కు తెలియజేయడమేమనగా పైన తెలిపిన బదిలీ తర్వాత భవిష్య డివిడెండ్లను కలుపుకొని అన్ని భవిష్య ప్రయోజనములు ఏవైనా వచ్చినట్లయితే ఐఇపిఎఫ్ కు జమ చేయబడును.

అంతేకాక షేర్‌హెూల్డర్స్‌కు తెలియజేయడమేమనగా, పైనతెలిపిన బదిలీ తరువాత ఐఇపిఎఫ్ నుండి తిరిగిపొందుటకు సదరు రూల్స్ లోని రూల్ 7లోని సదుపాయములో మాత్రమే క్లెయిమ్ చేసుకొనవచ్చును.

సెబి సర్క్యులర్ తేది ఏప్రిల్ 20, 2018 మరియు తేది మార్చ్ 16, 2023 ప్రకారము, ఎవరివైతే లెడ్జర్ ఫోలియోలు ఇ-మెయిల్, పాన్ మరియు బ్యాంకు ఖాతా వివరాలతో మ్యాచ్ చేయబడలేదో అట్టి షేర్‌హెూల్డర్స్, సదరు ఫోలియో(ల)తో దానిని రిజిస్టరుచేసుకొనుట కొరకు తమ వివరాలను ఆర్‌టిఏ/కంపెనీకి తప్పనిసరిగా సమర్పించవలసిందిగా కోరబడుచున్నది.

పైన తెలిపిన విషయము మరియు రూల్స్‌లోని ఎవైనా పిర్యాదుల కొరకు కంపెనీ ఆర్‌టిఏ లైన కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, శ్రీ మొహమ్మద్ మోహసీనుద్దీన్, సెలీనియమ్ టవర్ బి, ప్లాట్ నెం. 31-32, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గుడ, శేరిలింగంపల్లి మండల్, హైదరాబాద్-500032. ఫోన్ నెం. 040-67161500, 040-67161562, ఇ-మెయిల్: mohsin.mohd@kfintech.com లేదా క్రింది సంతకందారుని కంపెనీ నమోదిత కార్యాలయము లో సంప్రదించవచ్చును.

నవ లిమిటెడ్ కొరకు
(ఇది వరకు నవభారత్ వెంచర్స్ లిమిటెడ్ గా పిలువబడు)
తేది : 21.06.2023
ప్రదేశం : హైదరాబాద్
సం/- విఎస్ఎన్ రాజు
కంపెనీ సెక్రెటరి & వైస్ ప్రెసిడెంట్

ఐలూ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా విద్యాసాగర్



నవతెలంగాణ - భువనగిరి

భువనగిరిలో ఈ నెల 17, 18న జరిగిన ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర మహాసభలో 47 మందితో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కె.పార్థసారథి, కోశాధికారిగా వేణుగోపాల్‌రావు ఎన్నికయ్యారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా విద్యాసాగర్ నియమి తులయ్యారు.

కన్నుల పండుగగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి తలసాని శ్రీనివాస్ దంపతులు
- హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణ-బేగంపేట్ హైదరాబాద్

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ఎల్లమ్మ కల్యాణం మంగళవారం కన్నుల పండుగగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, స్వర్ణ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. మంత్రి దంపతులకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి వస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో సందర్శకులు అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చారు. దాంతో ఆలయ ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. మంత్రి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మీ బాల్‌రెడ్డి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలను పరిష్కరించాలి

- ఎస్టీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శికి వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్, నాయకులు వి రామ్‌కుమార్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ అంజయ్య నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి క్రిష్టినా చోంగ్తూను కలిసి వినతి పత్రం సమర్పించారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ.రైల్వే టెండరు ప్రకటన వివరాలకు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును
ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నెం.DRM/Works/SC/98-111/AZC/2023/OT తేది:16-06-2023

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున, దిగువ పేర్కొన్న సంతకందారు తేది:01-07-2023 నుంచి 30-06-2024 వరకు దిగువ పేర్కొన్న వార్షిక జోనల్ కాంట్రాక్ట్ పనుల కోసం 12-07-2023, గం.14-00 వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్రమ సంఖ్య:1, ఇ- టెండర్ నెం.98_CO_SC_23_OT, పని పేరు: ఎస్‌డబ్ల్యు1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్-సికింద్రాబాద్ స్టేషన్ (సర్వీస్ భవనాలు మరియు యార్డ్ కలుపుకొని) మరియు బిజి డివిజనల్ కార్యాలయం కాంప్లెక్స్ మరియు జేమ్స్ స్ట్రీట్ (కలుపుకొని) ఎస్‌డబ్ల్యు2) వార్షిక జోనల్ కాంట్రాక్ట్ -హైదరాబాద్ (కలుపుకొని) నుంచి బేగంపేట్ (కలుపుకొని)& హుస్సేన్ సాగర్ జంక్షన్ (కలుపుకొని) నుంచి జేమ్స్ వీధి(కలుపుకొని). ఎస్‌డబ్ల్యు3) వార్షిక జోనల్ కాంట్రాక్ట్-ఎలక్ట్రికల్ లోకో షెడ్ /లాలాగూడ (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) :1,99,00,000/- ఇఎండి (రూ.) :2,49,500/-

క్రమ సంఖ్య :2, ఇ- టెండర్ నెం.99_CR_SC_23_OT, పని పేరు: ఎస్‌డబ్ల్యు1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- వంగపల్లి (మినహాయింపుకొని) నుంచి కాజీపేట్ (మినహాయింపుకొని), డిఎల్‌ఎస్ కెజడ్‌జె కాలనీ (కలుపుకొని) ఎస్‌డబ్ల్యు2) వార్షిక జోనల్ కాంట్రాక్ట్-కాజీపేట్ వద్ద డీజిల్ లోకో షెడ్ (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో):1,03,80,000/- - ఇఎండి (రూ.) :2,01,900/-

క్రమ సంఖ్య:3, ఇ- టెండర్ నెం.100_CR_SC_23_OT, పని పేరు: ఎస్‌డబ్ల్యు1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- కాజీపేట్ స్టేషన్ (కలుపుకొని), కాజీపేట్ కాలనీ ఇఎల్ఎస్ కాలనీ (కలుపుకొని), డిఎల్ఎస్ కాలనీ (మినహాయింపుకొని), కాజీపేట్ యార్డ్& స్టేషన్ లిమిట్స్ తదితరమైనవి ఎస్‌డబ్ల్యు2) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- కాజీపేట్ వద్ద ఎలక్ట్రిక్ లోకోషెడ్ (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) :1,57,40,000/- ఇఎండి (రూ.) :2,28,700/-

క్రమ సంఖ్య:4, ఇ- టెండర్ నెం.101_CR_SC_23_OT, పని పేరు: ఎస్‌డబ్ల్యు1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- సనత్‌నగర్ (కలుపుకొని),గూడ్స్ కాంప్లెక్స్ కలుపుకొని మరియు మౌలాలి-సనత్‌నగర్ బైపాస్ లైన్ నుంచి హుస్సేన్‌సాగర్ జంక్షన్ (మినహాయింపుకొని), మౌలాలి (మినహాయింపుకొని) నుంచి బేగంపేట్ (మినహాయింపుకొని) ఎస్‌డబ్ల్యు2) వార్షిక జోనల్ కాంట్రాక్ట్-మౌలాలి (కలుపుకొని) నుంచి వంగపల్లి (కలుపుకొని) (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) :1,45,00,000/- ఇఎండి (రూ.) :2,22,500/-

క్రమ సంఖ్య : 5, ఇ- టెండర్ నెం.102_N_SC_23_OT, పని పేరు:వార్షిక జోనల్ కాంట్రాక్ట్-పొట్కపల్లి (కలుపుకొని) నుంచి బెల్లంపల్లి (మినహాయింపుకొని) (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) : 75,00,000/- ఇఎండి (రూ.) :1,50,000/-

క్రమ సంఖ్య:6, ఇ- టెండర్ నెం.103_N_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్-కాజీపేట్ (మినహాయింపుకొని- పోట్కపల్లి (మినహాయింపుకొని) (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) : 36,00,000/- ఇఎండి (రూ.) :72,000/-

క్రమ సంఖ్య:7, ఇ- టెండర్ నెం.104_N_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్-బెల్లంపల్లి (కలుపుకొని)-బల్లార్షా (కలుపుకొని) బెల్లంపల్లి వద్ద కాలరీస్ సైడింగ్స్ కలుపుకొని-బలార్షా స్టేషన్ మరియు మాణిక్‌ఘర్-గడ్‌చందూర్ సెక్షన్ (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో): 1,54,00,000/- ఇఎండి (రూ.): 2,27,000/-

క్రమ సంఖ్య:8, ఇ- టెండర్ నెం.105_N_SC_23_OT, పని పేరు:వార్షిక జోనల్ కాంట్రాక్ట్-పెద్దపల్లి (మినహాయింపుకొని)- నిజామాబాద్ (మినహాయింపుకొని) (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) : 80,00,000/- ఇఎండి (రూ.): 1,60,000/-

క్రమ సంఖ్య:9, ఇ- టెండర్ నెం.106_S_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్-ఖమ్మం (మినహాయింపుకొని) నుంచి కొండపల్లి (మినహాయింపుకొని) మరియు మోటుమర్రి నుంచి జగ్గయ్యపేట్ సెక్షన్ వరకు (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో): 88,00,000/- ఇఎండి (రూ.): 1,76,000/-

క్రమ సంఖ్య:10, ఇ- టెండర్ నెం.107_S_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- కాజీపేట్ (మినహాయింపుకొని) నుంచి గార్ల వరకు (మినహాయింపుకొని) మరియు కేసముద్రం వద్ద మైక్రోవేవ్ స్టేషన్ వరకు (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో): 95,00,000/- ఇఎండి (రూ.): 1,90,000/-

క్రమ సంఖ్య:11, ఇ- టెండర్ నెం.108_S_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- డోర్నకల్ (కలుపుకొని) నుంచి భద్రాచలం రోడ్డు (కలుపుకొని), గార్ల (మినహాయింపుకొని) నుంచి డోర్నకల్ (మినహాయింపుకొని) నుంచి ఖమ్మం (కలుపుకొని)కలుపుకొని కారేపల్లి నుంచి సింగరేణి కాలరీస్ మరియు భద్రాచలం రోడ్డు నుంచి మణుగూరు సెక్షన్ (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) : 1,41,00,000/- ఇఎండి (రూ.): 2,20,500/-

క్రమ సంఖ్య:12, ఇ- టెండర్ నెం.109_W_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్-సనత్‌నగర్ (మినహాయింపుకొని) నుంచి ధారూర్ (కలుపుకొని) మరియు వికారాబాద్ నుంచి జహీరాబాద్ (కలుపుకొని) మరియు తెల్లాపూర్ బిహెచ్ఇఎల్ వద్ద ఎంఎంటిఎస్ స్టేషన్లు మరియు రామచంద్రాపురం (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) : 1,06,75,000/- ఇఎండి (రూ.) : 2,03,400/-

క్రమ సంఖ్య:13, ఇ- టెండర్ నెం.110_W_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- దారూర్ (మినహాయింపుకొని) నుంచి వాడీ వరకు (కలుపుకొని) (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) : 1,24,00,000/- ఇఎండి (రూ.) : 2,12,000/-

క్రమ సంఖ్య:14, ఇ- టెండర్ నెం.111_W_SC_23_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- జహీరాబాద్ (మినహాయింపుకొని) నుంచి పార్లివైజ్‌నాథ్ వరకు (కలుపుకొని) మరియు ఖానాపూర్ సెక్షన్-తేజ్-నల్లాన్‌పూర్ (మినహాయింపుకొని) (01-07-2023 నుంచి 30-06-2024 కాలపరిమితి కోసం) టెండర్ అంచనా విలువ (రూ.ల్లో) : 95,00,000/- ఇఎండి (రూ.) : 1,90,000/-

పైన పేర్కొన్న పనికి సంబంధించి విలువ రూ.50.00లక్షలకు పైగా ఉన్నట్లయితే, అలాంటి పనులకు సంబంధించి ఆటువంటి క్రైటీరియా సి-క: ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పనులు/జోనల్ మెయింటెనెన్స్ పనులకు వర్తింపజేస్తాయి.

1) టెండర్‌లో పాల్గొనే టెండరర్లంతా ఇ-టెండరింగ్ విధానం ద్వారా మాత్రమే తమ యొక్క టెండర్లను సమర్పించాలి మరియు భౌతికంగా సమర్పించే టెండర్లు అంగీకరించబడవు.
2) ఔత్సాహిక టెండరర్లంతా ఇఎండిని ఆన్‌లైన్/బిజి ద్వారా చెల్లింపు విధానం ద్వారా మాత్రమే సమర్పించాలి.
3) ఎలాంటి కారణం చూపకుండానే టెండర్‌ను రద్దుపరిచే అధికారం రైల్వేకు ఉన్నది.
4) ఔత్సాహిక టెండరర్లంతా జీఎస్‌టీఐఎన్ ధ్రువీకరణ నెంబర్లను పొందాలని మరియు దీనితో పాటు తమ యొక్క ఆఫర్లను సమర్పించాల్సి ఉంటుంది.

సీనియర్ డిఇఎన్/ కో-ఆర్డినేషన్/సికింద్రాబాద్
A0938

పూర్తి వివరాలు, టెండర్ షరతులు, నిబంధనల కోసం మరియు టెండర్ డాక్యుమెంట్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకునేందుకు దిగువ వెబ్‌సైట్లను సంప్రదించాలి.
http://www.ireps.gov.in or www.scr.indianrailways.gov.in

ఆరంభంలో హంగామా... ఆ తర్వాత నిస్తేజం
ఆ ఏడాదికి వెయ్యి కోట్లు అని ప్రకటించినా..

అటకెక్కిన ఎంబీసీ కార్పొరేషన్..

మంజూరు చేసింది రూ.350 కోట్లే.

- రెండేండ్లుగా ఖాళీగా చైర్మెన్ పోస్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అత్యంత వెనకబడిన కులాల కోసం ఒక కార్పొరేషన్.. దానికి ఒక చైర్మెన్.. వేల కొట్ల నిధుల కేటాయింపు.. ఇదంతా విని కుల వృత్తులకు మంచి రోజులొచ్చాయని అంతా అనుకున్నారు. కానీ వాస్తం మరోలా ఉంది. 'రాష్ట్రంలో అత్యంత వెనకబడిన తరగతుల (ఎంబీసీ) కార్పొరేషన్ ఏర్పాటు చేసి సుమారు ఐదేండ్లు దాటుతున్నా.. లబ్దిదారులకు ఆశించిన స్థాయిలో ఒరిగిందేమీ లేదు. ఎంబీసీ చైర్మెన్‌కు మాత్రం మూడేండ్లు వేతనం చెల్లించారు. మిగిలిన నిధులు ఇతర ప్రభుత్వ పథకాలకు దారి మళ్లించారు. కార్పొరేషన్ చైర్మెన్ పదవీకాలం ముగియడంతో రెండేండ్లుగా ఆ పోస్టు కూడా ఖాళీగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు ఎంబీసీల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు రెండోసారి అధికారంలోకి వచ్చినా అమలుకు నోచుకోవడం లేదని వెనకబడ్డ కుల, వృత్తి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.



కార్పొరేషన్ ఏర్పాటు సరే..

ఎంబీసీ కార్పొరేషన్‌ను ప్రభుత్వం 2017లో ఏర్పాటు చేసింది. కార్పొరేషన్ చైర్మెన్‌గా తాడూరి శ్రీనివాస్‌ను నియమించింది. కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు అధికార యంత్రాంగం, విధి విధానాలు ఇలా అన్ని కార్యకలాపాలు మొదలయ్యాయి. కార్పొరేషన్‌కు ప్రతి ఏడాది రూ. రెండు వేల కోట్లు కేటాయిస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు 2017-18లోనే ఎంబీసీలకు పథకాలు అమలు చేస్తారని అనుకున్నప్పటికీ అవేమీ జరగలేదు.

ఎంబీసీ నివేదిక ఎటుపాయే..?

స్వయంగా సీఎం కేసీఆర్ 2018లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటన చేస్తూ.. బీసీ ఎమ్మెల్యేలతో సమావేశమై ఎంబీసీల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి? ఏ పథకాలు వారి అభివృద్ధికి లబ్ది చేకూరుస్తాయి? ఇలా అనేక అంశాలపై చర్చించి ప్రతిపాదనలు చేయాలని సూచించారు. తర్వాత అప్పటి మంత్రులు ఈటల రాజేందర్, జోగు రామన్న టీఆర్ఎస్‌కు చెందిన బీసీ ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యే కె. లక్ష్మణ్, ఆర్ కృష్ణయ్య తదితరులు రెండు రోజులపాటు సమావేశమయ్యారు. అనేక అంశాలపై చర్చించి పలు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆ తర్వాత అప్పటి మంత్రి ఈటల రాజేందర్ అధ్యక్షతన మంత్రులు జోగు రామన్న, తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమావేశమయ్యారు. ప్రతిపాదనలపై చర్చించి వాటికి తుదిరూపు ఇచ్చి ఎంబీసీ నివేదిక రూపొందించారు. ఆ నివేదికను సీఎం కేసీఆర్‌కు అందజేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ నివేదిక గురించి ఊసే లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం ఎంబీసీ కార్పొరేషన్ ఒకటుందనే విషయాన్ని కూడా పట్టించుకోవటం లేదని వెనుకబడిన కుల సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఆ కార్పొరేషన్ కార్యాలయాలు మట్టికొట్టుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన ప్రకటనకు, ప్రతిపక్షాల ఎమ్మెల్యేలతో జరిగిన ప్రత్యేక సమావేశాలకు అర్థం లేకుండా పోయిందంటూ విమర్శలు చేస్తున్నారు.

మొదటి మూడేండ్లలో రూ.2,400 కోట్లు

ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు అనంతరం మొదటి మూడు సంవత్సరాల్లో ప్రభుత్వం సుమారు రూ.2,400 కోట్లు కేటాయించింది. మంజూరు చేసింది మాత్రం కేవలం రూ. 350 కోట్లు మాత్రమే. అందులోనూ కార్పొరేషన్ ఖాతాలో జమ అయింది వంద కోట్ల లోపు మాత్రమే. లబ్ధిదారులకు చేరింది కేవలం రూ. 10 కోట్లు లోపే. ఒక 2020-21 బడ్జెట్‌లో బీసీలు, ఎంబీసీలకు కలిపి.. రూ. 500 కోట్లు, 2021-22 బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించినా..వాటి ఖర్చు విషయంలోనూ పాత విధానాన్నే కొనసాగిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. వేలాది మంది కార్పొరేషన్ ద్వారా రుణాలకోసం దరఖాస్తులు చేసుకున్నా..వాటికి మోక్షం రావటం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పుడు కొత్తగా కుల వృత్తులకు రూ.లక్ష సాయమంటూ ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం అమలు పేరుతో కార్పొరేషన్‌ను అటకెక్కిస్తారేమోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాథమిక ఆస్పత్రిలో మెడిసిన్ దహనం

- కాలం చెల్లిందాక గదిలో పెట్టి వృథా చేశారు



నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులను కాల్చేశారు. సమయానికి రోగులకు ఇవ్వకుండా మందులను మూలనపెట్టి.. కాలం చెల్లాక గుట్టుచప్పుడు కాకుండా ఆస్పత్రి వెనకాల తగులబెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

పేద ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రులకు పోయి రూ.లక్షలు ఖర్చు పెట్టుకొనే స్థోమత లేక ప్రభుత్వ దవాఖానకు వెళ్తే సరైన చికిత్స, సరిపడా మందులు లేవని చెప్పి తిరిగి పంపిస్తున్నారు. చివరకు మందులను తగలబెట్టడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెడిసిన్ కాలం చెల్లే వరకు రూములో స్టోర్ చేసి, కాల్చి వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దీనిపై స్థానిక డాక్టర్‌ను విలేకరులు వివరణ కోరగా.. ఏమి రాసుకుంటారో రాసుకోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.

జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్నా.. జిల్లా వైద్యాధికారి అందుబాటులో ఉన్నప్పటికీ వైద్యాధికారుల పర్యవేక్షణ లోపించిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా మంత్రి దృష్టి సారించి.. మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

విచారణ చేపడతాం : డీఎంహెచ్ఓ కోటాచలం

రోగులకు అందివ్వాల్సిన మందులను తగలబెట్టకూడదు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

కేసీఆర్ కృషితోనే రామప్ప గుడికి యునెస్కో గుర్తింపు

- మంత్రి శ్రీనివాసగౌడ్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ కృషితోనే రామప్ప గుడికి యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు లభించిందని రాష్ట్ర ఎక్సైజ్, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలోనారాయణపేట జిల్లా ముడుమాల్ గ్రామంలో ఉన్న ప్రముఖ పురావస్తు కట్టడాన్ని యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు కోసం అవసరమైన డాక్యుమెంటేషన్, పరిరక్షణకు, సాంకేతికమైన సేవలు అందించేందుకు తెలంగాణ హెరిటేజ్ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టుల మధ్య జరిగిన పరస్పర ఒప్పంద పత్రాలను మంత్రి అందజేశారు. తెలంగాణ హెరిటేజ్ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమి ట్రస్ట్ చైర్మెన్ వేదకుమార్, తెలంగాణ హెరిటేజ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్, హెరిటేజ్ అకాడమీ ట్రస్టు ప్రతినిధులు కట్ట ప్రభాకర్, ప్రొఫెసర్ కేపీరావు తదితరుల పాల్గొన్నారు.

పోలవరం పోరుకేక | మహా పాదయాత్ర ప్రారంభం

- జెండా ఊపి ప్రారంభించిన ఏఐకేఎస్ జనరల్ సెక్రెటరీ విజ్జూ కృష్ణన్
- మండుటెండలో, జోరు వానలో సాగిన పాదయాత్ర



ఎటపాక (అల్లూరి సీతారామరాజు జిల్లా):

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో మంగళవారం పోలవరం పోరు కేక మహా పాదయాత్రను ఆల్ ఇండియా కేంద్ర కిసాన్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. నిర్వాసితులు పూలమాల వేసి పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు.

గిరిజన డోలు కొమ్ము రేల నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గిరిజన సంప్రదాయ రేలా నృత్యాన్ని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్, తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) నాయకులు పోతినేని సుదర్శన్, సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు కళాకారులతో కలిసి నృత్యం చేశారు. నెల్లిపాక ప్రధాన కూడలి వద్ద భారీ సంఖ్యలో సీపీఐ(ఎం)కార్యకర్తలు అభిమానులు నిర్వాసితులు పాల్గొని పాదయాత్రను విజయవంతంగా ప్రారంభించారు. పాదయాత్ర కాపవరం, బుట్టాయిగూడెం, సీతాపురం మీదుగా తోటపల్లి చేరుకుంది. తోటపల్లిలో భోజనం చేసిన అనంతరం గన్నవరం గౌరీదేవిపేట, నందిగామ మీదుగా మురుమూరు చేరుకుంది. మురుమూరులో రాత్రి బస చేశారు.

నెల్లిపాకలో ఏర్పాటుచేసిన సభకు కార్యకర్తలు, నిర్వాసితులు ట్రాక్టర్లలోను, ఆటోల్లోనూ, మోటార్ బైకులపై వందలాదిగా తరలివచ్చారు. ఎర్రని ఎండను సైతం లెక్కచేయకుండా, జోరున వర్షంలో తడుచుకుంటూ ఎర్రజెండాలతో పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయ కొమ్ము డోలు ధరించిన రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, విజ్జూ కృష్ణన్, తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు సంబంధించి పుస్తకావిష్కరణ, ప్రత్యేక పాటల సీడీని ఆవిష్కరించారు. సభ ముగింపులో పాదయాత్ర సారధి వి.శ్రీనివాసరావు వాలంటీర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

భగీరథ ప్రయత్నం

- మంచినీరు కోసం బావి పూడిక తీసిన గ్రామస్తులు
- జైనూర్ మండలం పట్నపూర్ వాసుల ఐక్యత

నవతెలంగాణ- జైనూర్



ఎవరి కోసం ఎదురు చూడకుండా తమ ప్రాంతంలో ఉన్న మంచినీటి సమస్యను సొంతంగా పరిష్కరించుకునేందుకు ఆ ఊరు గ్రామస్తులు నడుం బిగించారు. భగీరథ ప్రయత్నమే చేశారు. ఊరిలో ఉన్న పెద్దబావిలో పూడిక తీశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నపూర్ గ్రామంలో మంచి నీటి సమస్యతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. ఒకవైపు ఎండలు, మరోవైపు మంచినీరు వచ్చే ప్రత్యామ్నాయ మార్గాలు లేవని గ్రామస్తులు అంటున్నారు. మూగజీవాలకు నీరు కరువు ఏర్పడింది. అందరికీ బావి నీరే దిక్కు.దీంతో సిద్దేశ్వర్ యూత్, పట్నపూర్ యువత ఒక్కటై గ్రామానికి కిలో మీటర్ దూరంలో ఉన్న మంచి నీటి భావిలో నీరు అడుగున చేరడంతో పూడిక తీశారు. మంచి నీరు వచ్చే భావి పూడిక తీసి ఆదర్శంగా నిలిచారు. గ్రామ సర్పంచ్ ఖండరే బాలాజీ గ్రామ పటేల్ హన్మంతరావు లింగు దంబి పటేల్ పవన్ పట్నపూర్ సిద్దేశ్వర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిలిచిన పాడి ప్రోత్సాహకం

పాడి రైతులకు రూ.12 కోట్ల బకాయిలు

- నిధులు రాగానే ఖాతాల్లో జమ చేస్తాం: జిల్లా అధికారి

నవ తెలంగాణ - అచ్చంపేట

ప్రభుత్వ విజయ డెయిరీ పాల రైతులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకం ఆగిపోయింది. నాగర్ కర్నూల్ జిల్లాలో 2020 మే నుంచి 4 రూపాయల ప్రోత్సాహం నిధులను ప్రభుత్వం విడుదల చేయడం లేదు. విజయ డెయిరీకి పాలు పోస్తున్న రైతులకు లీటర్ ధరపై అదనంగా ప్రభుత్వం 4 రూపాయలు ఇస్తామని ప్రకటించింది. ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించి రైతులు మోసపోకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయ డెయిరీలోనే పాలు అమ్ముకునేలా ప్రోత్సాహకం అమలు చేసింది. కానీ ఆ నిధులు ఆగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో విజయ డెయిరీకి పాలు పోస్తున్న రైతుల సంఖ్య పెరిగింది. పాల సేకరణ కూడా పెరుగుతున్నది. జిల్లా వ్యాప్తంగా పాడి రైతులకు 12 కోట్ల రూపాయల బకాయిలు రావాల్సి ఉంది. ఆవు పాలు లీటరు ధర 42 నుంచి 49 రూపాయలు చెల్లిస్తున్నారు. గేదె పాలు లీటరుకు 40 రూపాయల నుంచి 80 రూపాయల వరకు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. పాలలో ఉన్న ఫ్యాట్ ప్రకారంగా ధర ఖరారు చేస్తారు. అచ్చంపేట నాగర్ కర్నూల్, వెల్దండ, కుప్పగండ్ల, మాదారం, ఊరకొండ, గూడూరు, కల్వకుర్తిల్లో పాలశీతలీకరణ కేంద్రాలు రైతుల నుంచి పాలు సేకరిస్తున్నాయి. రోజుకు 62 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతున్నది. మొత్తం 7200 మంది రైతులు ప్రభుత్వ విజయ డెయిరీకి పాలు పోస్తున్నారు. విజయ డెయిరీకి పాలు పోయాలని రైతులను ప్రోత్స హించడానికి ప్రభుత్వం లీటర్ ధరపై అదనంగా నాలుగు రూపాయల ప్రోత్సా హం చెల్లిస్తూ వస్తోంది. కానీ మూడేండ్ల నుంచి ప్రోత్సాహక నిధులు నిలిచిపో వడంతో రైతులు నిరుత్సాహంతో ఉన్నారు. మరోపక్క ప్రయివేటు డెయిరీ నిర్వాహకులు పాడి రైతులకు ముందుగానే అడ్వాన్స్ రూపంలో నగదు చెల్లించి పాలు పోయించు కుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాల ప్రోత్సాహక నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.



పట్టణంలోని పాల సేకరణ కేంద్రం

రూ. 12 కోట్ల బకాయిలు ఉన్నాయి

విజయ డెయిరీకి పాలు పోస్తున్న రైతులకు లీటర్ ధరపై అదనంగా ప్రోత్సాహం కింద 4 రూపాయలు కలిపి చెల్లిస్తున్నాం. అయితే, మూడేండ్లుగా ప్రోత్సాహక నిధులు నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా 7200 మంది రైతులకు సంబంధించి రూ.12 కోట్లు బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే రైతుల ఖాతాలో జమ చేస్తాం.

సత్యనారాయణ, విజయ డెయిరీ జిల్లా అధికారి

ప్రోత్సాహక నిధులు విడుదల చేయాలి



ప్రభుత్వ విజయ డెయిరీకి పాలు పోస్తున్న. లీటరు పాల ధరపై అదనంగా నాలుగు రూపాయలు ప్రోత్సహకం కింద ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ డబ్బులు ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేయాలి.

- రైతు సాయిబాబు, రాయిచేడి గ్రామం

సంపాదకీయం

వానమ్మా... రావమ్మా...

నైరుతి రుతుపవనాల ఆలస్యంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వానాకాలం సాగు అదును దాటుతున్నది. మూడు వారాలవుతున్నా వరుణుడు కరుణించక, వర్షాల కోసం రైతులు ఆకాశానికేసి చూసే దుస్థితి. వర్షపాతం మైనస్‌కు పడిపోగా, ఉష్ణోగ్రత 44డిగ్రీలకు చేరింది. 16జిల్లాల్లో వేడిగాలులు వీస్తున్నాయి. దీంతో పంటల సాగు కాస్త డైలమాలో పడింది. ప్రత్యామ్నాయం వైపు ఆలోచన తప్పకపోవచ్చు. సాధారణంగా రుతుపవనాలు జూన్ 10న కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించి వానలు పడాలి. కానీ, ఈ ఏడాది అవి బలహీనడటంతో తొలకరి జాడే లేదు.

> తాజాగా సోమవారం సీఎం కేసీఆర్ సైతం వర్షాలు, వ్యవసాయం, సాగునీటి అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షిస్తూ చెరువుల్లో నీటిని నింపాలని ఆదేశించారు. అది మంచిదే. కానీ, అదనపు చర్యలు కచ్చితంగా తీసుకోవాల్సిందే. మొదటిసారి విత్తనాలు నష్టపోయిన రైతులకు వాటిని ఉచితంగా అందించడం, విత్తనాలు బ్లాక్‌మార్కెట్ కాకుండా జాగ్రత్త పడటం, చివరి ఆయకట్టుదాకా నీరు చేరడానికి ఆయా ప్రాజెక్టుల లైనింగ్ కాలువలను సరిచేయడం, నాణ్యతలేని విత్తనాలు అమ్మే వ్యాపారుల లైసెన్స్‌లను రద్దుచేయడం, ఒకవేళ వర్షాభావ పరిస్థితులొస్తే ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులను మళ్లించడం ప్రధానం.

సాధారణంగా బోర్లు, బావుల్లో నీరుంటే నిజామాబాద్, కామారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో ముందస్తుగానే సాగు చేస్తారు. కాగా, తొలకరి పలకరించకపోవడంతో అక్కడా సాగుకు మొగ్గుచూపడంలేదు. ఎల్‌నినో ప్రభావంతో మేఘాలు ఏర్పడటంలో కదలికల్లేవు. వానాకాలంలో సుమారు కోటి 30లక్షల మేర సాగుచేస్తారు. ఇప్పటికే 20లక్షల ఎకరాల్లో విత్తనాలేసినా, తొలకరి లేక సగం కూడా మొలకెత్తలేదు. సుమారు 70శాతం మంది రైతుల నాగళ్లకు పనేలేదు. పత్తి సాగుకు ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో విత్తనాలు చల్లారు. నిజామాబాద్, మహబూబాబాద్, నిర్మల్, వరంగల్, ములుగు జిల్లాల్లో వర్షాభావంతో ఎండిపోతుండటం ఆందోళనకరం. రోహిణి కార్తెలో మే 25 నుంచి సాగుకు శ్రీకారం చుడతారు. జూన్ 10 నుంచి 25 వరకు మృగశీర నడుస్తుంది. ఈ కాలంలో పంటలేస్తే రోగాలు అంటవు. ఆరుద్రలో పురుగు విపరీతంగా ఆశించి పంటలు పోతాయి. అయితే రెక్కల పురుగులు, ఆరుద్ర పురుగులు, బల్లిపాత్ర తదితర క్రిమికీటకాలతో పంటలకు మేలే. పంటలపై ఫెరిత్రాయిడ్ ఫెస్టిసైడ్స్ కొడితే మాత్రం లాభం చేసే క్రిములూ చనిపోతాయి. అందుకే విత్తిన 90రోజులదాకా, ఆ మందులు చల్లొద్దనే సర్కారు నిబంధనలే ఉన్నాయి. కాగా కార్పొరేట్ కంపెనీలు, మందుల దుకాణాల యాజమాన్యాలు మాత్రం తమ లాభాల కోసం ఫెస్టిసైడ్ వాడకాన్ని విపరీతంగా ప్రోత్సహిస్తున్నాయి. రైతులను మోసం చేస్తున్నాయి. ఇదిలావుంటే, ముందస్తు సర్కారు వ్యవసాయ ప్రణాళికతో వీటిని ఎదుర్కోవచ్చు.



అంటార్కిటికా సముద్రంలోని వేడిగాలులతో అక్కడున్న తేమ ఆవిరై, మబ్బుల్లోనే నీరు కరుగుతున్నది. అదే 'ఎల్‌నినో'. దాని ఫలితమే రుతుపవనాల ఆలస్యం. ఎండల వేడితగ్గాకనే వర్షాలు కురుస్తాయని అంటున్నది వాతావరణ శాఖ. అప్పటిదాకా విత్తనాలు వేయొద్దంటూ సర్కారు చావు కబురు చల్లగా చెబుతోంది. ఈ ఏడాది ఉగాది పంచాంగం ప్రసంగాల్లో వర్షాలు భారీగా కురుస్తాయని ప్రచారం చేశారు. దీన్ని నమ్మి రైతులు మృగశిరలో పత్తి, మొక్కజొన్న, వేరుశెనగను లక్షల ఎకరాల్లో సాగుచేశారు. అయితే వానల్లేక వేసిన విత్తనాలకు పురుగులు ఆశించి, 50శాతం మేర ఆదిలోనే దెబ్బతిన్నాయి. కూలీ, విత్తనాలు, సాగు అవసరాలకుగాను రైతులు ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి పెట్టారు. అలాగే మార్కెట్లో 450గ్రాముల విత్తనాల ప్యాకెట్లను రూ.930కి గాను, రూ.1500కి పెంచి విక్రయిస్తుండటం విడ్డూరం. గత ఏడాది దిగుబడి బాగా వచ్చిందనే పేరుతో బ్రాండెడ్ కంపెనీ అయిన రాశీ 659లాంటి విత్తనాల కోసం స్థానిక రైతులతోపాటు కర్నాటక వారూ ఎగబడుతున్నారు. అవేకాకుండా మొక్కజొన్న, నూనెగింజల విత్తనాలు మార్కెట్లో అందుబాటులో లేవు. వీటిపై వ్యవసాయశాఖకు నియంత్రణే లేదు. నీమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో సాగుతగ్గే అవకాశం ఉంది. అలాగే కరువూ ఏర్పడే పరిస్థితులూ రావచ్చు. ప్రస్తుతం అన్నిరకాలు కలిపి 20లక్షల క్వింటాళ్ల విత్తనాలు కావాలి. కానీ, సర్కారు దగ్గర 22లక్షల క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని ప్రకటించింది. ఒకవేళ అదే నిజమైతే, ఇప్పుడు విత్తనాల ధరలు ఎందుకు పెరుగుతున్నట్టు? అంతేగాక నాణ్యతలేని విత్తనాల వ్యాపారం జోరుగా సాగుతుండటం దేనికి సంకేతం? ప్రభుత్వం చెప్పిన గణాంకాలే ఆందోళన కలిగిస్తున్నాయి. గత రెండేండ్లుగా వందల మంది అక్రమార్కులు పట్టుబడటం, ఆ కేసులకు సంబంధించి నిందితులకు శిక్షలు పడకుండా తప్పించుకోవడం సర్కారు చిత్తశుద్ధిని తెలిపేదే. తాజాగా సోమవారం సీఎం కేసీఆర్ సైతం వర్షాలు, వ్యవసాయం, సాగునీటి అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షిస్తూ చెరువుల్లో నీటిని నింపాలని ఆదేశించారు. అది మంచిదే. కానీ, అదనపు చర్యలు కచ్చితంగా తీసుకోవాల్సిందే. మొదటిసారి విత్తనాలు నష్టపోయిన రైతులకు వాటిని ఉచితంగా అందించడం, విత్తనాలు బ్లాక్‌మార్కెట్ కాకుండా జాగ్రత్త పడటం, చివరి ఆయకట్టుదాకా నీరు చేరడానికి ఆయా ప్రాజెక్టుల లైనింగ్ కాలువలను సరిచేయడం, నాణ్యతలేని విత్తనాలు అమ్మే వ్యాపారుల లైసెన్స్‌లను రద్దుచేయడం, ఒకవేళ వర్షాభావ పరిస్థితులొస్తే ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులను మళ్లించడం ప్రధానం. అలా చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడమేగాక, నిజంగా వ్యవసాయం పండుగే అవుతుంది.

విదేశాల్లో చైనా పోలీస్ స్టేషన్ల కట్టుకథలు, పిట్టకథలు!

ఒకటి మాత్రం వాస్తవం. ప్రస్తుతం ప్రపంచంలో కరోనా తీవ్రత తగ్గిన తరువాత వివిధ దేశాల ఆర్థిక రంగాలు ఎలా కోలుకుంటాయి, ఉక్రెయిన్ సంక్షోభం ఎలా ముగుస్తుంది. చైనా ఆర్థిక వ్యవస్థ ఏమవుతుంది అన్నవి ఎక్కువగా చర్చలో ఉన్న అంశాలు. కొద్ది రోజులుగా చైనా ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ల గురించి సోషల్ మీడియా, సంప్రదాయ మీడియాలో కూడా కొందరు తెగ స్పందిస్తున్నారు. విదేశాల్లో చైనా పోలీస్ స్టేషన్లంటూ ప్రచారం సాగుతున్నది. ప్రపంచ ఆర్థిక రంగంతో చైనా ముడిపడి ఉన్నంతగా ప్రపంచంలో ప్రస్తుతం మరొక దేశం లేదని గ్రహించాలి. 2018 తరువాత తొలిసారిగా చైనా పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చైనా మంత్రి క్విన్ గాంగ్‌తో రహస్య చర్చలు జరిపినట్లు జపాన్ వార్తా సంస్థ నికెయి పేర్కొన్నది. దాపరికం ఏమీ లేదు, చైనాతో అమీతుమీ తేల్చుకొనేందుకు సిద్ధం అంటూ చొక్కా చేతులు మడుస్తున్న అమెరికా మూసిన తలుపుల వెనుక ఏమి చర్చించి ఉంటుంది. రెండు దేశాల సంబంధాల గురించి సుభాషితాలు చెప్పటం కాదు, ఆచరణలో చూపండి అని చైనా అధినేత షీ జిన్‌పింగ్ చెప్పినట్లు వెల్లడైంది. మరోసందర్భంలో దాని గురించి చూద్దాం.



ఎం. కోటేశ్వరరావు

చైనా ఆర్థిరంగం మందగించిందంటూ అనేక కథనాలు వెలువడుతున్న తరుణంలో అమెరికా విదేశాంగ మంత్రి బీజింగ్ వచ్చాడు. అందరూ చెబుతున్నట్లు నిజంగా ఆర్థికంగా కుంగిపోతుందా? గడచిన నాలుగు దశాబ్దాలుగా అనేక మంది ఇలాంటి కథలు వినిపిస్తూనే ఉన్నారు. మరింకేమీ పని లేనట్లు కొందరు వాటిని మన జనానికి సరఫరా గొలుసు ద్వారా పంపిణీ చేస్తున్నారు. కాళిదాసు కవిత్వానికి తమ పైత్యం జోడిస్తున్నారు. మే నెలలో ఆర్థిక పరిస్థితి గురించి ప్రతి ప్రభుత్వం వివరాలను వెల్లడిస్తున్నది. మన సర్కార్ మాదిరే చైనా కూడా అదే చేసింది. ఏప్రిల్ మాసంతో పోలిస్తే ఆర్థికరంగం పురోగతి మందగించిందని పేర్కొన్నది. దాన్ని చూపి ఇంకేముంది ఫినిష్ అన్నట్లుగా సంబరపడి పోతున్నారు. వేగం తగ్గటం వేరు, ప్రతికూల వృద్ధి నమోదు వేరు. చైనా తనను తాను సమర్థించుకోగలదు,లోపాలు ఉంటే సరిచేసుకోగలదు. దాన్ని ఎవరూ భుజాన వేసుకొని మోయాల్సిన అవసరం లేదు. వామపక్ష శక్తులే కాదు, ఇతరులకూ అక్కడి పరిణామాల వాస్తవాలను తెలుసు కోవాలన్న ఆసక్తి ఉన్నవారి కోసం కొన్ని మాటలు చెప్పుకోక తప్పదు. అంతర్జాతీయ వాతావరణం ఇప్పటికీ సంక్లిష్టంగాను, తీవ్రంగా ఉందని, ప్రపంచ ఆర్థిక పరిస్థితి స్తబ్దుగా ఉందని, తమ ఆర్థికరంగం సరిగానే కోలుకుంటున్నప్పటికీ, మార్కెట్ గిరాకీ ఇంకా తక్కువగా ఉందని చైనా ప్రతినిధి విలేకర్లతో చెప్పారు. ఏ రంగంలో ఎంత పురోగతి ఉంది, దేనిలో ఎంత తిరోగమనం ఉందో కూడా అంకెలను వెల్లడించారు. మందగమనాన్ని అరికట్టి వేగాన్ని పెంచేందుకు ఉద్దీపన పాకేజీ గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానిలో భాగంగానే 2.75శాతం ఉన్న వడ్డీ రేటును 2.65కు తగ్గించింది.

ప్రైస్‌వాటర్ కూపర్ హౌస్ అనే అంతర్జాతీయ సంస్థ జరిపిన సర్వే గురించి టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఒక వార్తను ప్రచురించింది. దాని ప్రకారం 74శాతం మంది జీవన వ్యయ పెరుగుదల, తమ వ్యక్తిగత ఆర్థిక స్థితి గురించి ఆందోళన వెల్లడించగా, 63శాతం మంది సేవలు, అత్యవసరంగాని వస్తువుల గురించి ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్నట్లు చెప్పారట. మరి మన కేంద్ర ప్రభుత్వం పాకేజీలేమైనా ప్రకటిస్తుందా? ఆరున్నరశాతంగా ఉన్న వడ్డీ రేటును తగ్గిస్తుందా? ఎందుకంటే చైనా కంటే మన పరిస్థితి మెరుగ్గా వుందని చెబుతున్నారు కదా! చైనాలో వేతనాలు పెరుగుతున్నందున తక్కువ ధరలకు అక్కడ సరుకులను ఉత్పత్తి చేసేందుకు వీలులేని కారణంగా కంపెనీలు మనవైపు చూస్తున్నాయని ఎప్పటి నుంచో చెబుతున్నారు. ఎర్రతివాచీలు పరచి ఏమేమి రాయితీలు ఇచ్చేది చెబుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను తెగనమ్మి కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. బండి గుర్రానికి గడ్డి చూపించి పరుగెత్తిస్తున్నట్లు తాము సూచించిన సంస్కరణలను అమలు జరిపితే అప్పుల పరిమితి పెంచుతామని చెబుతోంది తప్ప జనజీవన వ్యయ పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వమూ ముందుకు రావటం లేదు, రాష్ట్రాలనూ కోరిన దాఖలాలు లేవేమి?

చైనా నుంచి తరలి పోతున్నట్లు కొన్ని కంపెనీలు ప్రకటించిన మాట నిజం. అవి మన దేశానికి వస్తాయని చెప్పిన వారి అంచనాలు తప్పిందీ అంతే వాస్తవం. 2022 డిసెంబరు నాటికి తొమ్మిది నెలల కాలంలో మన దేశానికి వచ్చిన ఎఫ్‌డిఐలు 36.7 బి.డాలర్లు, అదే అంతకు ముందు ఏడాది వచ్చిన మొత్తం 43.2 బి.డాలర్లని మార్చి 20న బిజినెస్ స్టాండర్డ్ పత్రిక వార్త పేర్కొన్నది. చైనాలో కూడా ఎఫ్‌డిఐ పెరుగుదల తగ్గినప్పటికీ 2022లో కొత్తగా 18,532 విదేశీ పెట్టుబడి సంస్థలు నమోదైనట్లు, అంతకు ముందేడాదితో పోలిస్తే 38.3శాతం ఎక్కువని చైనా పేర్కొన్నది. ప్రపంచమంతటా కరోనా లాక్‌డౌన్లు ఎత్తివేసినా చైనాలో 2022 డిసెంబరు వరకు దాదాపు దేశమంతటా సున్నా కోవిడ్ కేసులు అనే విధానంలో భాగంగా లాక్‌డౌన్ కొనసాగింది, తరువాత ఎత్తివేశారు. ఈ కారణంగా ఈ ఏడాది ఏప్రిల్ నాటికి తిరిగి అనేక రంగాల్లో వినిమయం పెరిగి మే నెలలో తగ్గిందని చెబుతున్నారు. దాన్ని నమ్మటమా లేదా అనేది ఎవరికి వారు నిర్ణయించుకోవాల్సిందే. అంతర్గత మార్కెట్‌తో పాటు అనేక ధనిక దేశాల్లో తలెత్తిన మాంద్యం కూడా తోడైంది. మన దేశంలో ఈ ఏడాది మార్చి నెలతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటుతో పోలిస్తే వర్తమాన సంవత్సరం రేటు తక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అదే చైనాకూ వర్తించుతుంది.

చైనాలో 16-24 సంవత్సరాల వయస్సు గల వారిలో మే నెలలో 20.8శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నట్లు చైనా ప్రభుత్వం ప్రకటించిన అధికారిక సర్వే వెల్లడించింది. మన దేశంలో ఎంత ఉందో ప్రభుత్వం ప్రకటించిన దాఖలాల్లేవు. ఇక్కడి పరిస్థితి మామూలేగా, అద్భుతాలు సృష్టిస్తున్నదని చెబుతున్న చైనాలో అలా ఉండటం ఏమిటని కొందరు అమాయకత్వాన్ని నటిస్తారు. చైనా పురోగతి అద్భుతమనటంలో ఎలాంటి సందేహం లేదు. నూటనలభై కోట్ల మంది అవసరాలను తీర్చగల స్థాయికి ఇంకా పెరగలేదు గనుకనే కొన్ని సమస్యలు. వాటిని తీర్చేందుకు అక్కడి ప్రభుత్వం చూస్తున్నదా లేదా లేక మన ప్రధాని చెప్పినట్లు పకోడీ, బజ్జీల బండి పెట్టుకొని ఉపాధి చూసుకోండని గాలికి వదలివేసిందా అన్నదే ప్రశ్న. మన దేశంలో ఏటా 65లక్షల మంది డిగ్రీలు తీసుకొని కాలేజీల నుంచి వెలుపలికి వస్తుంటే చైనాలో దానికి రెట్టింపుగా రికార్డు స్థాయిలో 115.8లక్షల మంది ఈ ఏడాది వచ్చారు.

> నేషనల్ ఎండోమెంట్ ఫర్ డెమోక్రసీ(ఎన్ఇడి) అనే పేరుతో పనిచేసే అమెరికా సంస్థ ప్రపంచంలో తప్పుడు ప్రచారం, కట్టుకథలు అల్లే వారికి, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారకులకు పెద్ద మొత్తంలో నిధులు అందజేస్తుంది. దీనికి సిఐఏ మార్గదర్శకత్వం ఉంది. ఆ సంస్థ నుంచి డాహ్లిన్ నిధులు పొందినట్లు 2017లో హాంకాంగ్ ఫ్రీ ప్రెస్ అనే కమ్యూనిస్టు వ్యతిరేక పత్రికతో చెప్పాడు. అమెరికా ఎన్ఇడి మాదిరి ఐరోపా ఇఇడి సంస్థ డాహ్లిన్‌కు పెద్ద మొత్తంలో నిధులు అందజేసింది. ఈ సంస్థలు అనేక దేశాల్లో అక్కడి పాలకుల మీద జనాలను రెచ్చగొట్టి వాటికి రంగుల విప్లవాలని పేరు పెట్టి ప్రచారం చేసిన చరిత్ర ఉంది. ఇప్పటికీ అదే జరుగుతోంది.

మే నెలలో మొత్తం 3.3కోట్ల మందికి గాను 2.6కోట్ల మంది ఏదో ఒక ఉపాధిలో చేరారని, 60లక్షల మంది వేచి ఉన్నారని కూడా చైనా సర్వే పేర్కొన్నది. మన దేశంలోని సిఎంఐఇ సంస్థ పేర్కొన్న సమాచారం ప్రకారం పాతికేండ్ల లోపు యువత మన జనాభాలో 40శాతం ఉన్నారు. వారిలో 2022 డిసెంబరు నాటికి 45.8శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారు. చైనాలో 20శాతంపైన ఉంటే అక్కడి వారి గురించి కడవల కొద్దీ కన్నీరు కారుస్తున్నవారు మన దేశంలో దానికి రెట్టింపుకు మించి ఉన్నవారి గురించి మాట్లాడరేం? చైనాలో మే నెలలో నిరుద్యోగులు మే నెలలో



4.1శాతం, అదే మన దేశంలో ఏప్రిల్ నెలలో 8.11శాతం ఉంది.

చైనా గడచిన నాలుగు దశాబ్దాలలో అనేక విజయాలతో పాటు కొన్ని సమస్యలను కూడా ఎదుర్కొన్నది. వాటిని అధిగమించి ముందుకు పోతున్నది. ఇప్పుడు కూడా అంతే. అక్కడి నాయకత్వం మరింత పరిణితి చెందింది. కిటికీ తెరిచినపుడు మంచి గాలితో పాటు క్రిమి కీటకాలు కూడా లోనికి వస్తాయి, వాటిని ఎలా అరికట్టాలో మాకు తెలుసు అని సంస్కరణలకు ఆద్యుడైన డెంగ్ సియావో పింగ్ చైనా మార్కెట్‌ను తెరిచేటపుడు చెప్పాడు. ఇప్పుడూ ఎదురైన సవాళ్లను అధిగమించగలదని గత చరిత్రను బట్టి చెప్పవచ్చు. మన దేశంతో సహా విదేశాలలో 110చైనా పోలీస్ స్టేషన్లు అంటూ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. తన వ్యతిరేకులను పట్టుకొనేందుకు అనధికారికంగా వాటిని తెరిచిందనే ప్రచారం ఇప్పటికీ సాగుతోంది. దున్న ఈనిందంటే దూడను గాటన కట్టేయమన్నట్లుగా ఈ కట్టుకథలను పిట్టకథలను నమ్ముతున్నవారు లేకపోలేదు.

తమ రాజధాని సియోల్, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న చైనా రహస్య పోలీస్ స్టేషన్ల గురించి విచారణ జరుపుతున్నట్లు దక్షిణ కొరియా అధికారులు తాజాగా చెప్పారు. ఒక చైనా రెస్టారెంట్ కేంద్రంగా పని చేస్తున్నట్లు గుర్తించారట. స్పెయిన్ కేంద్రంగా పని చేస్తున్న సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ అనే ఒక స్వచ్ఛంద సంస్థ చేస్తున్న ప్రచారం ప్రకారం 53దేశాల్లో చైనా పోలీస్ స్టేషన్లు ఉన్నాయట. కరోనా మహమ్మారి విజృంభించినపుడు వివిధ దేశాల్లో ఉన్న తమ జాతీయులను స్వదేశానికి రప్పించేందుకు కొన్ని సంస్థలు పని చేశాయి తప్ప పోలీస్ స్టేషన్లు లేవని మే 15న చైనా విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. చైనా జాతీయులు నిర్వహించే రెస్టారెంట్లు, వాణిజ్య సంస్థల ముసుగులో పోలీస్ స్టేషన్లు నడుపుతున్నారని గత కొద్ది నెలలుగా ప్రచారం చేస్తున్నారు. న్యూయార్క్ నగరంలో అలాంటి ఒక పోలీస్ స్టేషన్ను పట్టుకున్నామని, 1998 నుంచి పని చేస్తున్న ఒక ధార్మిక సంస్థకు చెందిన ఇద్దర్ని గుర్తించినట్లు అమెరికా పోలీసులు ప్రకటించారు. నగరంలోని చైనీయులకు అవసరమైన సేవలు అందిస్తామంటూ ఆ సంస్థ బహిరంగంగానే మీడియాలో చిరునామాతో సహా ప్రకటనలు జారీ చేసినప్పటికీ అమెరికా పోలీసులు అది రహస్యంగా పని చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేశారు. బ్రిటన్‌లో కూడా ఇలాంటివే ఉన్నట్లు సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ చెప్పటంతో మూడు అనుమానిత ప్రాంతాల్లో సోదా చేసిన పోలీసులు తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు, చట్ట ఉల్లంఘనలు కనిపించలేదని బ్రిటన్ భద్రతా మంత్రి టామ్ ప్రకటించాడు.

చైనా పోలీస్ స్టేషన్ల ప్రచారం సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ సంస్థ నుంచే జరుగుతోందన్నది స్పష్టం. దీని కథను చూస్తే అది అమెరికా సిఐఏ ఏర్పాటు చేసినది అని స్పష్టం అవుతున్నది. మానవహక్కుల కార్యకర్త పేరుతో స్వీడిష్ జాతీయుడైన పీటర్ డాహిలిన్ చైనాలో 2009లో కుర్ర లాయర్లు, గ్రామీణులకు సాయం చేసే పేరుతో చైనా యాక్షన్ అనే ఒక సంస్థను ఏర్పాటు చేశాడు. చేస్తున్న సాయం సంగతి పక్కన పెడితే ప్రభుత్వ వ్యతిరేకతను రెచ్చగొట్టటం అసలు లక్ష్యంగా వెల్లడి కావటంతో 2016 చైనా అధికారులు డాహ్లిన్‌తో సహా పని చేస్తున్న వారందరినీ పట్టుకొని జైల్లో పెట్టారు. కొందరు కనిపించకుండా పోయారు. డాహ్లిన్ కేవలం 23రోజులు మాత్రమే జైల్లో ఉన్నాడు. తాను చట్టవిరుద్ధంగా పని చేశానని అంగీకరించటంతో విడుదల చేసి పది సంవత్సరాల పాటు తిరిగి చైనాలో అడుగు పెట్టకుండా నిషేధం విధించారు. అప్పటి నుంచి చైనా గురించి ప్రపంచానికి కట్టుకథలు చెప్పటం ప్రారంభించాడు. నేషనల్ ఎండోమెంట్ ఫర్ డెమోక్రసీ(ఎన్ఇడి) అనే పేరుతో పనిచేసే అమెరికా సంస్థ ప్రపంచంలో తప్పుడు ప్రచారం, కట్టుకథలు అల్లే వారికి, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారకులకు పెద్ద మొత్తంలో నిధులు అందజేస్తుంది. దీనికి సిఐఏ మార్గదర్శకత్వం ఉంది. ఆ సంస్థ నుంచి డాహ్లిన్ నిధులు పొందినట్లు 2017లో హాంకాంగ్ ఫ్రీ ప్రెస్ అనే కమ్యూనిస్టు వ్యతిరేక పత్రికతో చెప్పాడు. అమెరికా ఎన్ఇడి మాదిరి ఐరోపా ఇఇడి సంస్థ డాహ్లిన్‌కు పెద్ద మొత్తంలో నిధులు అందజేసింది. ఈ సంస్థలు అనేక దేశాల్లో అక్కడి పాలకుల మీద జనాలను రెచ్చగొట్టి వాటికి రంగుల విప్లవాలని పేరు పెట్టి ప్రచారం చేసిన చరిత్ర ఉంది. ఇప్పటికీ అదే జరుగుతోంది. చైనా గురించి ఎన్నిక కథలు చెప్పినా దాని పురోగతి ఆగటం లేదు, ఆగదు!



'మిర్రర్ ఇమేజ్'

- వావ్! ఈ డ్రస్‌లో మీరు సూపర్. అదిరిపోతున్నార్ సార్...

- ఆ విషయం నాకు తెలుస్తుందిలే సెక్రటరీ. నీవు మరీ అంతగా ఇదైపోనక్కర్లా... డ్రస్సింగ్ టేబుల్ దగ్గరున్న నిలువుటద్దంలో చూసుకుంటున్నాగా... డ్రస్‌లోపల నా ఛాతీ యాభైఆరు ఇంచ్‌లు పొడుగువుతున్నాయా... లేదా... అది... అది తేల్చుకోవాలి.


- ఎందుకు పొడగవ్వుసార్. మీరిప్పుడు విశ్వగురూ... విశ్వనేత... జగజ్జేతగా అగ్రరాజ్యం అమెరికా వెళ్ళబోతున్నారు. యోగాడే నాడు ఆ దేశం నుండే ప్రపంచానికి పాఠాలు చెప్పబోతున్నారు సార్!

- విసిత్రం ఏంటంటే సెక్రటరీ... ఒకనాడు నేను గుజరాత్ నేతగా ఉన్నప్పుడు వీసా ఇవ్వడానికే నిరాకరించిన అమెరికా, మరిప్పుడు రెడ్‌కార్పెట్ పరిచి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పడం చూస్తుంటే... ఛాతీ నిజంగానే ఉప్పొంగుతుందయ్యా! అక్కడ మనం ఇమానం దిగిన దగ్గర నుండీ... ఏదీ, తిరుగు ప్రయాణం అయ్యేంత వరకు అన్నీ రాచమర్యాదలే అనుకో.

- రాచమర్యాదలు అని చిన్నగా అంటారేంటి సార్. రాజభోగం. కాకపోతే మీడియా పత్రికల వాళ్ళకే కన్నుకుడుతుంది. ఏదిబడితే అది రాస్తున్నారు సార్.

- ఏమని? ఓసారి చదువు...

- ప్రస్తుతం అమెరికాలో 50లక్షల మంది భారతీయులు ఉన్నారని, వారిలో చాలామంది అక్కడ ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ... వారి ఓటు బ్యాంకును ప్రభావితం చేస్తున్నారని, గనుకనే గత ఎన్నికల్లో భారత సంతతికి చెందిన కమలా హ్యారిస్ ఉపాధ్యక్ష పదవికి ఎన్నికయ్యారని రాసారు. గత ఎన్నికల్లో 74శాతం మంది ఇండియన్ అమెరికన్లు ఇప్పటి అధ్యక్షుడు జోబైడెన్ గెలుపునకు ఆ విధంగా మద్దతు ఇచ్చారని పేర్కొంటూనే... ఈసారి ఎన్నికల్లో అభ్యర్థిత్వం కోసం నిక్కీహేలీ, వివేక్ రామస్వామి వంటివారు పోటీపడుతున్నారని తెలిపారు. తత్ కారణంగానే తమరికి ఘనమైన ఆతిథ్యం ఇవ్వడం ద్వారా అమెరికన్ డెమోక్రాట్లు భారత్‌కు మరింత సన్నిహితం అన్న సంకేతాలు పంపడానికే ఇంత హడావుడి చేస్తున్నారని విమర్శిస్తున్నారు.



కె. శాంతారావు
9959745723

- ఇందులో విమర్శేముంది సెక్రటరీ? అదంతా నిజమేగా...

- నిజమా..? ఇందులో మీ గొప్పఏమీలేదనీ, ఇదంతా అమెరికావారి స్వప్రయోజనం కోసమే వారు చేస్తున్నారని ఇన్‌డైరెక్టుగా రాసారు సార్. ఒక విధంగా మిమ్మల్ని వాడుకుంటున్నారు స్సార్...

- ఆ... రాసేవాడు రాసుకోనీ, వాగేవాడు వాగుకోనీ... ఎవరేమనుకుంటే మనకెందుగ్గానీ, మనకు దక్కాల్సిన మర్యాదలు, భోగభాగ్యాలు మనకు దక్కుతున్నాయిగా... అయినా నీవంతగా మరీ ఇదైపోనక్కర్లా సెక్రటరీ. గతంలో ఏదీ 2014లో దేశాధినేతగా అమెరికా వెళ్ళానా... అప్పుడు న్యూయార్క్‌లోని మాడిన్ స్క్వేర్‌లో ఇరవై వేలమంది ఏదీ మన భారతీయులు జమయ్యారు. తెలుసా. మరల 2019లో అదేంటీ హౌడీ...డీ ప్రోగ్రాంకి ఏభైవేల మంది జమయ్యారు. ఈసారి టైమ్‌స్క్వేర్ నుండి నయాగరా జలపాతం వరకు కనీసం లక్షమంది జమవుతారు కచ్చితంగా... మరి నా ఛాతి పెరగకుండా ఎలా ఉంటుంది?

- అందుకే ఇంట్లో ఈగల మోత - బయట పల్లకీమోత అని మన మీడియా ఘోషిస్తున్నది.

- అబ్బా సెక్రటరీ... శుభం పలకరా మంకా అంటే పెళ్ళికూతురు ముండ ఎక్కడుందీ అన్నట్టు ఆ అపశకునపు మాటలేమిటి?

- మణిపూర్‌లో మారణహోమం చెలరేగి వందమందికి పైగా ప్రాణాలు పోయాయి. నెలరోజులైనా మంటలు ఆరడం లేదు. పచ్చటి అడవులు నెత్తురోడుతున్నాయి. ప్రజల హాహాకారాలు మిన్నంటుతున్నాయి. అయినా దేశాధినేత కానరావడం లేదు. పెదవి విప్పడం లేదు? ఏమయ్యాడు? అంటూ పోస్టర్‌లు వేసి గగ్గోలు పెడుతున్నారు సార్...

- ఏనుగు దారెంట పోతుంటే ఎన్నో కుక్కలు మొరుగుతాయి. వాటిని లెక్కచేస్తామా ఏమిటి? తాపీగా ఈ చెవితో విని ఈ చెవితో వదిలెయ్యాలి. ఈ రాజకీయ రహస్యం తెలియకపోతే ఎలా సెక్రటరీ...

- రహస్యం కాదు సార్. అంతా బహిరంగమే. ఈ పత్రిక చూడండి... ఏమని రాసిందో. 22వ తేదీన తమరు అమెరికా పర్యటనలో ఉన్నప్పుడే, మీరాకకు నిరసన తెలియజేస్తూ అమెరికా అధ్యక్ష భవనం సమీపంలోనే హక్కుల సంఘాలవాళ్ళు పెద్దఎత్తున ప్రదర్శన చేస్తారట. అంతే కాదు సారూ... వాషింగ్టన్‌లో, గుజరాత్ నరమేధం-2002పై ప్రత్యేకంగా రూపొందించిన బి.బి.సి. డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శిస్తారట. ఆ ప్రదర్శనలు తిలకించేందుకు అక్కడి ప్రజా ప్రతినిధులను, మేధావులను, పాత్రికేయులను ఆహ్వానిస్తాయట.

- ఊ... సెక్రటరీ... దీని తస్సాదియ్యా! ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని వేరే చెప్పాలా... ఈ కుట్రలో స్వదేశీయులేగాక విదేశీయులు కూడా ఉంటారు. నీవంతగా ఆశ్చర్యపడక్కర్లేదు. మీడియావాళ్ళే ఆ కుట్రదారుల్ని ఉద్యమకారులు, ఆందోళనకారులు, హక్కుల కార్యకర్తలు అని నానాపేర్లు పెడతారు. (అద్దంలో చూసుకుంటూ) ఇంతకీ చెప్పొచ్చేదేంటంటే... ఇప్పుడేసుకున్నా డ్రస్ కన్నా గొప్ప డ్రస్‌లు మరో డజను సెలక్ట్ చేసిపెట్టు. అమెరికాలో వేసుకోవాలి. ఛాతీకూడా పెరుగుద్దీ, గుర్తుంచుకో. వస్తా.

- చిత్తంసార్. (బుర్ర గోక్కుంటూ పత్రికలో వ్యాఖ్యను చదువుకున్నాడు)

'అద్దంలో కనపడే ప్రతిబింబాన్ని చూసి కుక్క... తనే అనుకుంటుందా లేక వేరేకుక్క అని మొరుగుతూ భ్రాంతి పడుతుందా...?!

ఆర్. రాజేశమ్

మన కోర్టులలో మనువుముద్ర!

ఈ దేశపు న్యాయస్థానాలను నడిపించే చోదక శక్తి తానే అని చాటింపు వేస్తున్నట్టుగా రాజస్థాన్ హైకోర్టు ఆవరణలో మనువు విగ్రహం నేటికీ ఉన్నది. సమాజంలోని మెజారిటీ వర్గాలను, స్త్రీలను బానిసలుగా భావించిన మనువుకు ఆధునిక వ్యవస్థలో స్థానం లేదని... ఆ విగ్రహాన్ని తొలగించాలంటూ బహుజన వర్గాలవారు, ప్రజాస్వామికవాదులు, మహిళా సంఘాలూ ఉద్యమాలు చేసినా పాలకులు పట్టించుకోవడం లేదు. మనువు విగ్రహం బయట తిష్ట వేసుకోవడంతో పాటు... మను భావజాలం న్యాయస్థానాలలోనూ నిండుకొని ఉన్నదని నేటికి ఎన్నోమార్లు నిరూపితమైంది. తాజాగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్య న్యాయస్థానమైన అలహాబాద్ హైకోర్టు సైతం మనుస్మృతిని నిలబెట్టే దిశలో ఒక ఉత్తర్వును విడుదల చేసింది. పెళ్లి పేరుతో మోసగించి, లైంగికదాడి చేసిన ఒక వ్యక్తిపై బాధిత మహిళ ఫిర్యాదు చేయగా... పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. సదరు కేసు హైకోర్టుకు చేరగా... అమ్మాయి 'మాంగళిక్' (మంగళ (కుజ) దోషం ఉన్నది) కాబట్టి... పెళ్లి చేసుకోవడం కుదరదంటూ ఆ నిందితుడు ఉల్టా దబాయించాడు. ఆ నిందితుడి వాదనలను పరిగణనలోకి తీసుకున్న అలహాబాద్ హైకోర్టు... నిందితుడు, బాధితురాలి జాతకాలను అలహాబాద్ జ్యోతిష్య విద్యాలయం ప్రొఫెసర్‌కు పంపించాలని జ్యోతిష్య ప్రొఫెసర్ తేల్చిన విషయాల ఆధారంగా నిర్ణయం వెలువరిస్తామని ఉత్తర్వులు జారీచేసింది. మే 23న ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నప్పుడు అడ్డురాని కుజదోషము పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు మాత్రం ఎలా అడ్డు వచ్చిందనే కనీస ప్రశ్న గౌరవ న్యాయమూర్తులకు తోచలేదు!

అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుల వార్త పేపర్లలో ప్రముఖంగా రావడంతో సామాన్య ప్రజలతో పాటు న్యాయ నిపుణులూ విస్తుపోయారు. జాతకాల ఆధారంగా న్యాయస్థానాలు నిర్ణయం తీసుకోవడమేమిటని సందేహం వెలిబుచ్చారు. చివరికి సుమోటోగా రంగప్రవేశం చేసిన సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ సదరు హైకోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తూ... జాతకాలతో సంబంధం లేకుండా హైకోర్టు నిర్ణయం తీసుకోవాలంటూ జూన్ 3న ఆదేశాలిచ్చింది. గమ్మత్తైన విషయం ఏమిటంటే... సుప్రీంకోర్టు ముందు హాజరైన బాధితురాలి లాయర్ సైతం జ్యోతిష్య ప్రొఫెసరు తేల్చిన దానికి తామూ కట్టబడి ఉంటామని, సదరు ఉత్తర్వుల పట్ల తమకు అభ్యంతరమేదీ లేదనీ తెలిపారు. అమ్మాయి ఒకవేళ 'మాంగళిక్'గా తేలిన పక్షంలో వివాహం జరిగే అవకాశమే లేదని ఆయన సైతం వాదించేవాడు. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులో ఎలాంటి అసమంజసత్వం లేదని, ఇరువైపుల వారూ అందుకు సమ్మతించారని సదరు లాయర్ సుప్రీంకోర్టుకు తెలిపారు. జ్యోతిష్యం కూడా సైన్స్‌లో ఒక భాగమే. నేడు యూనివర్సిటీలు సైతం జ్యోతిష్యంలో డిగ్రీలు ప్రధానం చేస్తున్నవి అనే విలువైన అంశాన్ని సైతం ఆ లాయరు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు వారు కూడా "ఆ అంశంలోకి మేము వెళ్లడం లేదు, జ్యోతిష్యమూ సైన్సేనని మేమూ ఒప్పుకుంటాం. అయితే, సదరు ఉత్తర్వులు మాత్రం అసంబద్ధమైనవి" అంటూ తీర్పునిచ్చారు.

మన న్యాయస్థానాల నుండి వెలువడే తీర్పులలో మనువుముద్ర ఎన్నోమార్లు నిరూపితమైంది. 40ఏండ్ల క్రితం సంచలనం సృష్టించిన భన్వారీదేవి సామూహిక లైంగికదాడి కేసు తీర్పులో సైతం గౌరవ న్యాయమూర్తులు మనువు మార్గానే నడిచారు. దళితురాలైన భన్వారీదేవి రాజస్థాన్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా అభివృద్ధి కార్యక్రమంలో సాథిన్‌గా పనిచేసేది. ఆమె విధులు నిర్వహిస్తున్న భటేరీ గ్రామంలో ఒక తొమ్మిది నెలల పసికందుకు పెళ్లి చేయాలని ఊరిపెద్దలు ప్రయత్నించినపుడు... ఆ దారుణానికి మౌనసాక్షిగా నిలబడలేని భన్వారీదేవి



పోలీసులకు ఫిర్యాదు చేసి ఆ పెళ్ళిని అడ్డుకున్నది. తమ దురహంకారంపై దెబ్బ పడటంతో గ్రామ పెద్దలు సహించలేకపోయారు. అందులోనూ ఒక దళితురాలు తమని ఎదిరించడాన్ని పెద్దకులపు గుజ్జర్లు జీర్ణించుకోలేకపోయారు. మన దేశంలో నిమ్నవర్గాల స్త్రీలపై ప్రతీకారం తీర్చుకోవడానికి ఉన్నది ఒకటే తోవ. దాని ప్రకారమే వారు 22 సెప్టెంబర్ 1992న ఆమెపై సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. 1995 నవంబర్ 15 జైపూర్ జిల్లా సెషన్స్ జడ్జి తీర్పునిస్తూ... భన్వారీదేవిపై మానభంగమే జరగలేదని తేల్చేశారు. గౌరవనీయ న్యాయమూర్తి అందుకు గమ్మత్తైన కారణాలు చూపారు. తమ కుల పవిత్రతకు ప్రాధాన్యతనిచ్చే పెద్దకులపు వ్యక్తులు దళితురాలిపై లైంగికదాడి చేయలేరని ఆయన తేల్చేశాడు. వైద్యపరీక్షల్లో నిందితుల వీర్య అవశేషాలు బాధితురాలి శరీరంపై లభించినా న్యాయమూర్తి ఆ సాక్ష్యానికి విలువ లేదన్నాడు. ఒక వ్యక్తి తన మేనల్లుడి సమక్షంలో సామూహిక లైంగికదాడిలో పాల్గొనలేడు. గ్రామ పెద్ద మానభంగం చేయలేడు. వేరువేరు కులాలకు చెందినవారు సామూహిక మానభంగంలో కలిసి పాల్గొనలేరు అనే కారణాలను సైతం న్యాయమూర్తి జోడించాడు. రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యే కన్నయ్యలాల్ మీనా, రాష్ట్ర రాజధాని జైపూర్‌లో నిందితుల విడుదలను స్వాగతిస్తూ పెద్ద ర్యాలీ నిర్వహించాడు. బీజేపీ మహిళా విభాగం సైతం భన్వారీదేవినే నిందిస్తూ ప్రచారం చేపట్టింది. మహిళా సంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడంతో తప్పనిసరి పరిస్థితులలో రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలు చేసింది. సదరు అప్పీలు నేటికీ రాజస్థాన్ హైకోర్టు విచారణలో ఉన్నది. బాధితురాలు భన్వారీదేవికి న్యాయం ఇంకా అందని ద్రాక్షగానే మిగిలి ఉన్నది.

> నేడు ఏపీ గవర్నర్‌గా వ్యవహరిస్తున్న అబ్దుల్ నజీర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు మనువు, కౌటిల్యుడి బోధనలను నేటి భారత న్యాయ వ్యవస్థ అనుసరించాలని, పాశ్చాత్య దేశాల నుండి స్వీకరించిన న్యాయవ్యవస్థ మనకు పనికిరాదని ఉద్బోధించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ప్రతిభా సింగ్ గత సంవత్సరం ఆగస్టులో ఢిల్లీలో జరిగిన ఫిక్కీ సమావేశంలో ప్రసంగిస్తూ... మనుస్మృతితో సహా భారతీయ స్మృతులన్నీ మహిళలకు గొప్ప గౌరవాన్ని ఆపాదించాయంటూ పొగిడేశారు. 'స్త్రీలు ఎదుర్కొంటున్న అవాంతరాలు' అనే అంశంపై ప్రసంగించిన ఆమె భారతదేశంలోని స్త్రీలు మిగతా దేశాల స్త్రీల కంటే అదృష్టవంతులని, మనువు స్త్రీలకు ఉన్నత స్థానాన్ని ఇచ్చాడని పేర్కొన్నారు.

మన న్యాయాధిపతుల్లో కొందరికి మనుస్మృతి పట్ల విపరీతమైన గౌరవం ఉందన్న సంగతి బహిర్గతమే. నేడు ఏపీ గవర్నర్‌గా వ్యవహరిస్తున్న అబ్దుల్ నజీర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు మనువు, కౌటిల్యుడి బోధనలను నేటి భారత న్యాయ వ్యవస్థ అనుసరించాలని, పాశ్చాత్య దేశాల నుండి స్వీకరించిన న్యాయవ్యవస్థ మనకు పనికిరాదని ఉద్బోధించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ప్రతిభా సింగ్ గత సంవత్సరం ఆగస్టులో ఢిల్లీలో జరిగిన ఫిక్కీ సమావేశంలో ప్రసంగిస్తూ... మనుస్మృతితో సహా భారతీయ స్మృతులన్నీ మహిళలకు గొప్ప గౌరవాన్ని ఆపాదించాయంటూ పొగిడేశారు. 'స్త్రీలు ఎదుర్కొంటున్న అవాంతరాలు' అనే అంశంపై ప్రసంగించిన ఆమె భారతదేశంలోని స్త్రీలు మిగతా దేశాల స్త్రీల కంటే అదృష్టవంతులని, మనువు స్త్రీలకు ఉన్నత స్థానాన్ని ఇచ్చాడని పేర్కొన్నారు. 'స్త్రీ స్వాతంత్ర్యమర్హతి' అని ఘోషించిన మనువు పట్ల ఆమె మనోగతమది. భారత రాజ్యాంగం ప్రవచించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న గ్రంథాలను గౌరవ న్యాయమూర్తి పొగడటం పట్ల మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తపరిచాయి. మొన్నటి సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత నెలకొన్న పరిస్థితి ఏమిటంటే... 'కుజ దోష ప్రమాదం' తాత్కాలికంగా వెనక్కు నెట్టి వేయబడినా 'జ్యోతిష్య శాస్త్ర ప్రమాదం' మాత్రం ఇంకా పొంచి ఉన్నది. ప్రజల్లో హేతుబద్ధ ఆలోచనా ధోరణిని పెంపొందించే దిశలో ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని నిర్దేశిస్తున్న రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ పై నీలినీడలు ఆవరించి ఉన్నాయి. సామాజిక ప్రగతికి ఆటంకంగా నిలిచిన మనువాదం అంతరించాలని.. రాజ్యాంగం దృఢతరం కావాలని ఆకాంక్షించే వారందరికీ ఆందోళన కలిగించే అంశాలివి.

సెల్: 9440443183

డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సస్పెన్షన్

నవతెలంగాణ-వైరా

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో అందరికీ భోజనాలు పెట్టాలి...అందరి మెప్పుపొందాలన్న తాపత్రయం వైరా నియోజకవర్గానికి నోడల్ అధికారిగా పనిచేసిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ రాంబాబు సస్పెన్షన్‌కు దారి తీసింది. ఈ నెల 14న ఏనుకూరు మండల కేంద్రములో జరగాల్సిన వైద్య ఆరోగ్య దినోత్సవాలను రాత్రికి రాత్రి వైరాకు మార్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు చాలక నియోజక వర్గంలోని అన్ని మండలాల ఆరోగ్య సిబ్బంది నుండి నిధులు పోగేసారు. ఈ విషయం ఆ శాఖ సిబ్బంది ద్వారానే బయటకు పొక్కి వాట్సాప్ గ్రూపుల్లోనూ, మీడియాలోనూ వార్తలు వచ్చాయి. ఈ విషయమై వైరా పిహెచ్‌సి వైద్యులను ఖమ్మం పిలిపించి డిఎంఅండ్‌హెచ్‌ఓ స్థాయిలో విచారణ జరిపారు. డబ్బు వసూలు కొంప ముంచనున్నట్లు గ్రహించిన డిడిఎంఅండ్‌హెచ్‌ఓ ఆది, సోమవారంలో డబ్బు తిరిగి చెల్లించినట్లు తెలిసింది. అధికారుల విచారణలో డబ్బు వసూలు చేసినట్లు నిర్ధారణ కావటంతో బాధ్యుడైన రాంబాబును సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు వెలువరించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ- ఖమ్మం

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రాణవాయువును ఒడిసిపట్టి జీవనశైలిని కొనసాగించేందుకు యోగ ఒక అద్భుతమైన ప్రాణవాయువుగా ప్రపంచాన్ని చుట్టేసిందని యోగ నిర్వాహకులు బండి ఉష - దండ లక్ష్మణరావు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ప్రతిరోజు 200 మందికి ఆన్లైన్ ద్వారా, మరో 100 మందికి ప్రత్యక్షంగా యోగాసనాలు ఇస్తున్నామన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన

నవతెలంగాణ-ముదిగొండ



త్రిపుర రాష్ట్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ గూండాలు వామపక్ష కార్యకర్తలపై దాడులు నిర్వహించి ఇండ్లు, ఆస్తులను ధ్వంసం చేసి తీవ్రంగా నష్టపరచటాన్ని నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో వామపక్ష కార్యకర్తలకు సంఘీభావంగా ముదిగొండలో మంగళవారం ప్రదర్శన చేసి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్రసాద్, సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి కందుల భాస్కరరావు, కోలేటి ఉపేందర్, నాయకులు బట్టు పురుషోత్తం, పయ్యావుల రామనాథం, బత్తినేని రామారావు, పుచ్చకాయల లక్ష్మయ్య కృష్ణసాగరపు సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ - గాంధీచౌక్

తెలంగాణ మోటార్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రైవర్ వంగూరు పవన్‌కి న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ నందు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. అతనికి అగ్ని ప్రమాదం జరిగి ట్రీట్మెంట్ చేయించడం జరిగింది. ఈ గ్రూపు ఇన్సూరెన్స్ నుంచి 2 లక్షల రూపాయలు క్లైమ్ చేయడం జరిగింది. ఈ చెక్కును న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ సీనియర్ డివిజనల్ మేనేజర్ బి.కామేశ్వరరావు, స్వామి చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ తోట రామారావు, తెలంగాణ మోటార్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ పెరుగు బిక్షం, వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య, క్యాషరీ నాగిరెడ్డి, త్రీ టౌన్ ఇంచార్జి అజిత్, బి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

45 మందికి ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్‌లో చేతన ఫౌండేషన్, ఏకం యు.ఎస్.ఏ (యుఎస్ఏ) వారి ఆర్థిక సహాయంతో 1,57,500 రూపాయలు విలువ గల కృత్రిమ పాదాలను ఉచితంగా 45 మంది వికలాంగులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఖమ్మం రోటరీ ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్, చేతన ఫౌండేషన్ ఖమ్మం వాసులు వెనిగళ్ళ అనిల్ కుమార్, గురుదక్షిణ ఫౌండేషన్ చైర్మన్ గంగవరపు శంకర్‌రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు వి.జగన్నాథం మాట్లాడుతూ అందించిన కృత్రిమ పాదాలను జాగ్రత్తగా వాడుకుని ఎక్కువ కాలం వచ్చేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పసుమర్తి రంగారావు, దొడ్డపనేని సాంబశివరావు, అక్బర్ పాషా మరియు యూత్ రోటరీ సభ్యులు, చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరూ పాఠశాలలో ఉండాలి

నవతెలంగాణ-ముదిగొండ

బాల కార్మికులను నిర్మూలించాలని ప్రజ్వల యువజన సంఘం, ఎయిడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలపరిధిలో బాణాపురం జడ్.పి.హెచ్.ఎస్ లో మంగళవారం ప్రపంచ బాలకార్మికుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల పిల్లలచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, గ్రామసర్పంచ్ ఆవుల రమలక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ చింతకాయల రామారావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె ప్రేమకుమార్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పంద్రకోల రాంబాబు, ఎయిడ్ కోఆర్డినేటర్ రాంబాబు, ఎస్ఎంసి చైర్మన్ సామెల్, కౌన్సిలర్ రమేష్ వాలంటీర్స్ హరీష్, అక్బర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం క్రాస్ రోడ్‌లోని మారెమ్మ తల్లి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయంలోకి చొరబడిన దుండగుకులు అమ్మవారి మెడలోని పుస్తెతాడుతో పాటు హుండీని ఎత్తుకెళ్ళారు. ఉదయం పూజ చేయటానికి వెళ్ళిన నిర్వాహకుకాలైన మాణిక్యారం ఎంపీటీసీ శివరాత్రి పార్వతి-అచ్చయ్య దంపతులు చోరి విషయం గుర్తించి కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

దొరికిన ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-కారేపల్లి

రైల్వే స్టేషన్‌లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తిని గుర్తించి సెల్ ఫోన్ అతనికి అందజేసి వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అనుచరుడు బీఆర్ఎస్ నేత అజ్మీర వీరన్న తన నిజాయితీ చాటుకున్నారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం బీఆర్ఎస్ మాజీ ప్రధానకార్యదర్శి అజ్మీర వీరన్న స్టేషన్ ఘన్‌పూర్ నుండి కారేపల్లికి వస్తున్న క్రమంలో నెక్కొండ రైల్వే స్టేషన్‌లో రైలు ఆగింది. రైలు దిగిన వీరన్నకు రైల్వే ప్లాట్ ఫారం బల్లాపై కూర్చోవటానికి ప్రయత్నించగా బల్లాపై రెడ్‌మీ సెల్ ఫోన్ కనిపించింది. దాని యాజమానికి గురించి చట్టుపక్కల వాకబు చేసినా ఎవరు దాని యాజమానికి సమాచారం ఇవ్వలేదు. ఇంతలో రైలు కదలటంతో దానిని తీసుకోని కారేపల్లి వచ్చిన వీరన్న దానిని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావుకు అప్పగించాడు. వాకబు చేసిన పోలీసులు కు అది నెక్కొండకు చెందిన ప్రవీణ్‌పూరి గోస్వామి గా తెలటంతో అతనికి కబురు చేశారు. మంగళవారం కారేపల్లికి చెందిన సెల్ ఫోన్ యాజమాని ప్రవీణ్‌పూరి గోస్వామికి అజ్మీర వీరన్న సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యల చేతుల మీదిగా అందజేశారు. పొగొట్టుకున్న రూ.15 వేల విలువైన ఫోన్‌ను అందించిన బాధితుడు వీరన్నకు కృతజ్ఞతలు తెలిపాడు.

బోనకల్ ఎస్ఐగా సాయికుమార్

నవతెలంగాణ - బోనకల్

బోనకల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తేజావత్ కవిత మధిర టౌన్ అదనపు ఎస్సైగా బదిలీ అయ్యారు. బోనకల్ ఎస్సైగా ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి సాయికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ బదిలీ ఉత్తర్వులను మంగళవారం రాత్రి విడుదల చేశారు. బోనకల్ ఎస్సైగా తేజావత్ కవిత 13 జనవరి 2022న బాధ్యతలు స్వీకరించారు. ఒక సంవత్సరం 5 నెలల 7 రోజులు పాటు ఆమె బోనకల్ ఎస్సైగా పనిచేశారు.

వైరా ఎస్ఐ వీర ప్రసాద్ బదిలీ



నవతెలంగాణ- వైరా

వైరా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శాఖమూరి వీర ప్రసాద్ ఖమ్మం రెండవ టౌన్ కు బదిలీ అయినట్లు ఉత్తర్వులు విడుదల చేశారు. వైరా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఖమ్మం రెండవ టౌన్ నుండి మేడా ప్రసాద్ ను నియమిస్తూ పోలీస్ కమిషనరేట్ ఉత్తర్వులు వెలువరించింది.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

జిల్లా అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత

నవతెలంగాణ - బోనకల్



గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని వీటిని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత కోరారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల, లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన గ్రామ గ్రంథాలయాలను మంగళవారం మొగిలి స్నేహలత ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయాలలో గల పుస్తకాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్, ఎంపిఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సర్పంచులు షేక్ బిజాన్ బి, నన్నక లక్ష్మి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ గుడ్డురి ఉమ, పంచాయతీ కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బంధం అర్జున్, భానోత్ శివుడు, అంగనవాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

పోడు రైతులపై ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసులు ఎత్తేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం



రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న పోడు రైతులు హక్కు పత్రాల కోసం దరఖాస్తులు చేసిన వాటన్నింటికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, అదే విధంగా గత పది సంవత్సరాల కాలంలో పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం వైరా నియోజకవర్గ సమావేశం ఖమ్మం సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నింటికీ హక్కులు కల్పిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు గిరిజనులకే ఇస్తామని ప్రకటించడం రాబోయే కాలంలో గిరిజనేతర రైతుల భూములను లాక్కునే కుట్ర చేస్తున్నట్లుగా అనుమానించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈనెల 24 నుంచి పోడు భూములకు హక్కు పత్రాల పంపిణీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మిగతా వారికి కూడా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నేడు గిరిజనులకు పట్టాలు వస్తున్నాయ్ అంటే సిపిఎం, గిరిజన సంఘాల పోరాట ఫలితమేనని పోడు రైతులు గమనించాలని కోరారు. గిరిజనులందరికీ కూడా పూర్తిస్థాయిలో హక్కు పత్రాలు ఇచ్చే పరిస్థితి కనబడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడితే తప్ప హక్కులు సాధించలేమని, భవిష్యత్ పోరాటాల్లో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. రైతుల లక్ష రూపాయల రుణమాఫీని కూడా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, పార్టీ ఏన్కూర్, కారేపల్లి, కొణిజర్ల, వైరారూరల్ మండల కార్యదర్శులు దొంతబోయిన నాగేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, కే.నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబరావు, వజ్జా రామారావు, ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ భూసేకరణకు రైతులు సహకరించాలి : ఆర్‌డివో

నవతెలంగాణ - బోనకల్



మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో మూడవ రైల్వే లైన్ కోసం భూ సేకరణకు రైతులు సహకరించాలని ఖమ్మం ఆర్డీవో మల్లాది వెంకట రవీంద్రనాథ్ కోరారు. గోవిందాపురం ఏ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆ గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు అధ్యక్షతన రైతులతో ఆర్డిఓ ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. 3వ రైల్వే లైన్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ఒక్కొక్క ఎకరానికి 22 లక్షల 25 వేల రూపాయలు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది అని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం తమ భూములకు తక్కువ విలువను చూపిస్తుందని మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతులు ఆర్డీవో అనుకోరారు. సర్పంచ్ భాగం శ్రీనువాసరావు మాట్లాడుతూ గ్రామంలో రైతులకు చెరువు కింద దారి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. గతంలో దండుబాట దారి ఉండేదని, కానీ కొంతమంది రైతులు ఆ దారిని ఆక్రమించుకున్నారని ఆర్డిఓకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులు ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. దీంతో ఆర్డీవో స్పందిస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వే కారణంగా కొంత ఆలస్యం జరిగిందని, దండు బాట దారి సర్వే చేసి హద్దులు చూపిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సర్వే చేసి వెంటనే హద్దులు చూపిస్తే గ్రామ పంచాయితీ సహకారంతో రైతుల పొలాలకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ సమావేశంలో రైతులు భాగం నాగేశ్వరరావు తదితర రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తు తేదీ పొడిగించాలి

- పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి
- సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పొన్నం
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

నవతెలంగాణ - చింతకాని



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం దరఖాస్తు తేదీ పొడిగించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకాని మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పేదలకు పంపిణీ చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బంధు పథకం దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలని, సర్టిఫికెట్లు మంజూరు కాకపోవడంతో చాలామంది అర్హులు దరఖాస్తు చేసుకోలేదని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ మంగీలాల్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, పార్టీ మండల కమిటీ సభ్యులు కాటబత్తిని వీరబాబు, రాచబంటి రాము, పంగా గోపయ్య, నన్నక కృష్ణమూర్తి, లింగం కోటేశ్వరరావు, గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ-వైరాటౌన్

మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం మంగళవారం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ జట్ల రంగారావు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నుంచి యువత స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్త దానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఇద్దరు మహిళలతో సహా మొత్తం 50 మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుదీర్, ఆదూరి ప్రేమ్ కుమార్, రేచెర్ల వెంకటేష్, రోషన్ బేగ్, షేక్.ఆశ్రిఫ్, జి.వి.రామన్, జి.వి.రోషన్, జి.వి.రోహన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణాకుమారి, బుడిగి భవాణి, తెల్లబోయిన రామకృష్ణ, సురభి నరసింహారావు, ఖాసిం బేగ్, గంగరాజు, నరేంద్ర, గణేష్, అర్జున్, బాలరాజు, గుత్తికొండ వినోద్, వాసు, పూజన్, శ్రావణ్, రిషి, ప్రశాంత్, రవిశంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం కేఎంసికి రాష్ట్ర అవార్డు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో హరితహారంలో భాగంగా అత్యధిక మొక్కలు నాటి సంరక్షించినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం కేఎంసీని ఉత్తమ హరిత నగరంగా ప్రకటించింది. హరితోత్సవంలో భాగంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీద నగర మేయర్ పునుకొల్లు నీరజ, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర లకు ప్రశంసాపత్రం తో పాటు రాష్ట్ర అవార్డు కూడా అందజేశారు.

రుణం పేరుతో మోసం

కేసు నమోదు... దర్యాప్తు : ఎస్సై కవిత

నవ తెలంగాణ - బోనకల్

రుణం పేరుతో ఓ మహిళను సినీ పక్కీలో ఓ గంతుకుడు తీసుకెళ్లాడు. మహిళ వద్ద ఉన్న ఎనిమిది వేల రూపాయలను తీసుకొని ఆమెను వదిలేసి పారిపోయాడు. ఆ మహిళ ఎంతసేపటికి రాకపోవడంతో మహిళ మామ బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఐదు గంటల అనంతరం ఆ మహిళ మామ వద్దకు చేరుకుంది. ఈ సంఘటన మండల కేంద్రంలో మంగళవారం సంచలనంగా మారింది. ఎస్సై తేజావత్ కవిత, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16వ తేదీన కొనిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామం ఓ ముస్లిం వ్యక్తి వెళ్ళాడు. తుమ్మలపల్లిలో ముస్లిం సామాజిక వర్గం నివాసం ఉంటున్న ప్రదేశానికి వెళ్లి తాను భర్త లేని ముస్లిం మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికాడు. దీంతో ఓ ముస్లిం కుటుంబం మధిర మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన తమ బంధు అయినా భర్త లేని ముస్లిం మహిళ షేక్ మీరాబి మొబైల్ నెంబర్ ఇచ్చారు. దీంతో ఆగంతుకుడు ఈనెల 17వ తేదీ నుంచి ఆ మహిళకు ప్రతిరోజు ఫోన్ చేస్తూ భర్త లేని ముస్లిం మహిళలకు రుణాలు ఇప్పిస్తున్నానని నమ్మ పలుకుతూ వచ్చాడు. దీంతో ఆ మహిళ కూడా అతని మాయమాటలను నమ్మింది. తాను బోనకల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్ద ఉన్నానని పదివేల రూపాయలు, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలని చెప్పాడు. దీంతో ఆ మహిళ అత్యాశతో తన వృద్ధ మామని తీసుకొని అక్కడికి వెళ్లింది. వెంటనే ఆగంతకుడు లోన్ల ఫారాలు మీద సంతకాలు చేయాలని ఆమెను మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని బోనకల్ ఉన్నత పాఠశాల సమీపంలో గల ఓ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ఆ ఇంట్లో ఎవరూ ఆ సమయంలో లేరు. ఆ వెంటనే ఆ మహిళను తీసుకువచ్చిన డబ్బులు ఇవ్వమని అడగగా ఆ మహిళ వెంటనే తన వద్ద ఎనిమిది వేల రూపాయల మాత్రమే ఉన్నాయని చెప్పింది. దీంతో ఆగంతకుడు ఆ ఎనిమిది వేల రూపాయలు ఉన్న కవరు తీసుకొని ఆ ఇంటి సమీపంలోనే గోడ పక్కకు వెళ్ళాడు. 10 నిమిషాల అనంతరం ఆమె వద్దకు వచ్చాడు. ఆ కవర్లో గల ఆమె ఫోన్, ఆధార్ కార్డ్, ఫోటోలు కూడా తీసుకున్నాడు. మామ వద్ద నుంచి వెళ్లిన కోడలు ఎంతసేపటికి రాకపోవడంతో ఆయన బోనకల్ పోలీస్ స్టేషన్లో సుమారు 11 గంటల సమయంలో ఫిర్యాదు చేశాడు. ఆగంతకుడు ఆ మహిళ వద్ద డబ్బులు తీసుకొని మీ మామయ్యను తీసుకొని వస్తానని నీవు నేను వచ్చేవరకు ఇక్కడే ఉండు అని చెప్పి ఆగంతుకుడు అక్కడ నుంచి వెళ్లిపోయాడు. అయితే ఆ మహిళ సాయంత్రం రెండు గంటల వరకు ఆ ఇంటి ముందే వెళ్లిన ఆగంతకుడు కోసం వేచి చూస్తూ ఉంది. ఎంతసేపటికి రాకపోయేసరికి ఆ మహిళ తన తమ్ముడికి గ్రామస్తుల సహకారంతో ఫోన్ చేసింది. దీంతో ఖమ్మంపాడు నుంచి ఆమె తమ్ముడు తుమ్మలపల్లి నుంచి ఆమె సమాచారం అందించిన బంధువు కూడా హుటాహుటిన బోనకల్లు మండల కేంద్రానికి చేరుకున్నారు. ఆమె ఎట్టకేలకు ఐదు గంటల అనంతరం వారి వద్దకు చేరుకుంది. తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై బోనకల్ ఎస్ఐ తేజావత్ కవితను వివరణ కోరగా బాధితురాలు మామ మౌలాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎబివిపి గూండాల దాడిని ఖండించండి

నవతెలంగాణ- ఖమ్మం

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై ఎబివిపి గూండాల దాడిని ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్ ఓక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థ అనుమతి లేకుండా యూనిఫామ్, బుక్స్ అమ్ముతుంటే ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై యాజమాన్యంకు మద్దతుగా నిలిచి ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై దాడి చేశారని, విద్యార్థి సమస్యలపై పోరాడుతూ ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐపై భౌతికంగా దాడి చేయడం పిరికిపంద చర్య, చేతనైతే సమస్యలపై పోరాడాలని, భౌతిక దాడులకు దిగడం సరైనది కాదన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో యోగాపై అవగాహన

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



మండల పరిధిలో మద్దులపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఖమ్మంలోని హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. విద్యార్థులకు యోగా గురించి వివరించి, యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీరాణి మాట్లాడారు...యోగా విశిష్టత గురించి వివరించారు. విద్యాదినోత్సవాన్ని పురస్కరిం చుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అతియాబేగం, పీడీ చామంతి, అధ్యాపకులు ఉషారాణి, అర్చన, అంజలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- తల్లాడ

అన్నారుగూడెం గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరైన నాలుగు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ డి.శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోయింగ్ శ్రీనివాసరావు తల్లాడ మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు చిన్న శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సుంకర రోశయ్య బీసీ సెల్ నాయకులు తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురలో రైతు నాయకులపై భౌతిక దాడులపై నిరసన

నవతెలంగాణ-ఖమ్మం

త్రిపుర రాష్ట్రంలో ఎన్నికల అనంతరం రైతు సంఘం నాయకులపై భౌతిక దాడులు, ఇండ్లు విధ్వంసంకు నిరసనగా అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ త్రిపుర ప్రభుత్వ అండతో వామపక్ష పార్టీల కార్యకర్తలు, రైతు సంఘం నాయకులపై బిజెపి భౌతిక దాడులు చేస్తూ, ఇండ్లు విధ్వంసం చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వేసిన ప్రజలపై దాడులను ఖండించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి వర ప్రసాద్, తాళ్ళపల్లి కృష్ణ, కుసుమూడి మధు, తోట నాగేశ్వరరావు, చెరుకూరి మురళి, తాతా తిలక్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ లోన్ సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-ముదిగొండ

మండల కేంద్రమైన ముదిగొండ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో గోల్డ్ లోన్ తోపాటు, వ్యవసాయ రుణములను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ రాచకొండ రవిచందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గోల్డ్ లోన్‌లో ఒక్కొక్క గ్రాముకు రూ.4150 చొప్పున గరిష్టంగా 20 లక్షలు వరకు బ్యాంకు రుణం సదుపాయం ఆయన తెలియజేశారు. వ్యవసాయంపై గోల్డ్ లోన్ రుణం పొందచ్చని, ఖాతాదారులు, రైతులు ఉపయోగించుకొని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

వర్షం రాకతో ఊరట

చెట్టు విరిగి ట్రాక్టర్‌పై పడటంతో రాకపోకలకు అంతరాయం

నవతెలంగాణ- ఎర్రుపాలెం

గత కొన్ని నెలల నుండి భానుడి ఉగ్రత వలన ఎండలు అగ్ని గుండంగా మారటం ఆ వేడికి తట్టుకోలేక అల్లాడి పోతున్న ప్రజలకు మంగళవారం కురిసిన వర్షానికి కొంత ఊరట కలిగినట్లు అనిపించింది. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామం నుండి మైలవరం వెళ్లే మార్గంలో వెంకటాపురం గ్రామ సమీపంలో ఆర్అండ్‌బి రోడ్డుపై ప్రయాణిస్తున్న ట్రాక్టర్ పైన ఈదుర గాలులతో కూడిన వర్షం కురవడం తో భారీ వేప చెట్టు విరిగి ట్రాక్టర్ పైన పడటంతో మైలవరం వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎటువంటి ప్రమాదమూ సంభవించలేదు.

ఇళ్ల స్థలాల కోసం నేడు ధర్నా

నవతెలంగాణ-ముదిగొండ

మండలంలోని ప్రజలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ముదిగొండ తాసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించినట్లు మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మంగళవారం ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాల ఉన్న ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరూ ముదిగొండలో జరిగే ధర్నాలో పాల్గొని దరఖాస్తులు పెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు.

పొలంలో జేసీబీ తగిలి రైతు మృతి

నవతెలంగాణ-వైరా

వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్య నగర్‌కు చెందిన రైతు ఉయ్యూరి నరసింహారావు పొలం పనిలో ఉండగా మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు జెసిబి తగిలి తీవ్రగాయాలైనవి. నరసింహారావును ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తన అనుచరులతో వెళ్లి నరసింహారావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . సీపీఎం, కాంగ్రెస్, టిడిపి నాయకులు, విద్యా సంస్థల యజమానులు నరసింహారావుకు నివాళులర్పించారు. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, జిల్లా నాయకులు కాపా మురళీకృష్ణ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

- జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-మధిర

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా మంగళవారం జరిగిన తెలంగాణా విద్య దినోత్సవం, విద్యారంగంలో తెలంగాణా సాధించిన విజయలపై సభలు కార్యక్రమానికి కలెక్టర్ గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మధిర మండలం వంగవీడు ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలకు హాజరై ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా మన ఊరు - మన బడి కార్యక్రమంలో బాగంగా నూతనంగా నిర్మించుకున్న అదనపు తరగతి గదులను, వంటశాల మౌళిక వసతులను పిల్లలకు టీచర్స్‌కు నూతన బల్లలు మంచి నీళ్ళ ట్యాంక్ ను ప్రారంభించారు. పిల్లలకు పాఠ్య పుస్తకాలను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎన్నో రంగాలలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని దానిలో భాగంగా విద్యారంగం మరింత అభివృద్ధి పరుగులు పెడుతుందని మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ ఏర్పడిందని విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సిరిపురం గ్రామంలో గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన నూతన లైబ్రరీను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



లైసెన్స్ లేని విత్తన ప్యాకెట్లు పట్టుకున్న అధికారులు

నవతెలంగాణ-కొణిజర్ల

లైసెన్స్ లేకుండా విక్రయిస్తున్న పత్తి విత్తనాల ప్యాకెట్లను టాస్కఫోర్స్, వ్యవసాయ అధికారులు పట్టుకున్నారు. ఈ సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్మిన్ని సుధాకర్ అనే వ్యక్తి లైసెన్స్ లేకుండా కామేపల్లి మండలం ముచర్లలో గల లక్ష్మి గణేష్ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపు నుండి బిల్లులు లేని పత్తి విత్తనాలు తీసుకొచ్చి రైతులకు విక్రయిస్తుండగా టాస్క్ ఫోర్స్, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల పత్తి విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మటం నేరమన్నారు. ఎవరు అయినా బిల్లులు లేకుండ ఎక్కువ ధరకు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిల్లులు లేని వ్యక్తుల వద్ద ఎట్టి పరిస్థితులలో విత్తనాలు కొనవద్దని లైసెన్స్ వున్నా డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లు తప్పకుండ తీసుకోవాలన్నారు. బిల్లులో మీరు తీసుకున్న విత్తనాలు వివరాలు నిజమే అని నిర్ధారణ చేసుకోవాలని, బిల్లు పంట పూర్తి అయ్యే వరకు దాచుకోవాలని సూచించారు. లైసెన్స్, బిల్లులు లేకుండా గ్రామాల్లో విత్తనాలు అమ్మితే స్థానిక మండల వ్యవసాయ అధికారి లేదా ఎస్సై కు తెలియపర్చాలని సూచించారు. రాత్రి పూట తండాలలోకి వచ్చి అమాయక గిరిజన రైతులను మోసం చేసే అవకాశం వుందని రైతుల ప్రభుత్వంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం విత్తన షాపులను జేడిఏ తనిఖీ చేశారు. విత్తనాలు కొనే రైతులకు తప్పకుండ బిల్లులివ్వాలని డీలర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్, ఏఎస్ఐ రామారావు, ఏడిఏలు సరిత, బాబురావు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి కన్నవారి కలలను నెరవేర్చాలి

నవతెలంగాణ-వైరా



ప్రతి విద్యార్థి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలు ఆశయాల నెరవేర్చడంతో పాటు విద్యా సంస్థల పేరు నిలపాలని కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సిపల్ ఉమా సుందరి ఆకాంక్షించారు. మంగళవారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కళాశాలలో విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 2023 మార్చి లో జరిగిన పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు .అధ్యాపకులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు శ్రమపడి చదివితే భవిష్యత్ జీవితం ఆనందమయం అవుతుందన్నారు. అత్యధిక మార్కులతో పాటు జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు సత్యలీనా, సిహెచ్ ఆశ్రిత, కె.అర్చన, టి.అర్చన, ఎస్.సురేష్, పఠాన్ ఇర్ఫాన్ హుస్సేన్, పి.వీరేషా, టి.విజయలక్ష్మి, డి.శివ, కె.చందు తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, డాక్టర్ కొప్పిసెట్టి సురేష్, శ్రీకాంత్, ఈశ్వరరావు, రోషన్ బీ, ముత్యం, కవిత, మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో కనీస వసతులు కల్పించాలి

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

కళాశాలలలో చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు ముఖ్యంగా మహిళా విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయమూర్తి మంగళవారం స్థానిక మహిళా జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుబాటులో ఉన్న మరుగుదొడ్డి సౌకర్యాలను పరిశీలించారు. టాయిలెట్ లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సరిపడా నీటి వసతి కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ఒక మహిళ జూనియర్ కళాశాలలోని మరుగుదొడ్ల దుస్థితిపై రాష్ట్ర హైకోర్టు సుమోటోగా కేసును స్వీకరించి విచారిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ విచారణలో భాగంగానే అన్ని జిల్లా న్యాయ సేవా సంస్థలకు తమ పరిధిలోని కళాశాలల సౌకర్యాలను పరిశీలించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిందని ఆయన అన్నారు. మరుగుదొడ్ల నీటి సదుపాయంతో పాటు విద్యార్థినులకు సానిటరీ పాడ్లు అందుబాటులో ఉన్నాయా అన్న విషయాన్ని పరిశీలించారు. జిల్లాలోని మిగతా అన్ని విద్యాసంస్థలను సందర్శించి అక్కడి సౌకర్యాలపై ఒక నివేదికను ఫోటోలతో సహా రాష్ట్ర హైకోర్టుకు నివేదించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.

ఎన్నికలను తలపించేలా ప్రచారం

- పోటాపోటీగా అభ్యర్థులు ఓటర్ల చుట్టూ ప్రదక్షణలు
- కాంగ్రెస్ టికెట్ కోసం నలుగురు యత్నం
- తాను సాధించిన విజయాలను చెబుతున్న సండ్ర

నవతెలంగాణ-కల్లూరు

మరో ఆరు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటే సత్తుపల్లి నియోజకవర్గంలో మాత్రం ఇప్పుడే ఎన్నికల వాతావరణం వచ్చేసింది. ఎవరికి వారే పోటీపడుతూ వెనకబడి పోతున్నామని ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం నాన్న తంటాలు పడుతున్నారు. వచ్చే నవంబర్, డిసెంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. అయితే అక్టోబర్, నవంబర్ నెలలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. సాధారణంగా ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చే ముందే రాజకీయ పార్టీలు ఆయా పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేస్తుంటారు. అప్పుడు ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. కానీ సత్తుపల్లి నియోజకవర్గంలో గత రెండు నెలల నుండి ఎన్నికల ప్రచారం మొదలు కావడం విశేషం.

సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ, మండలాల పరిధిలో విస్తరించి ఉంది. నియోజకవర్గంలో సండ్ర వెంకట వీరయ్య గత మూడు సార్లుగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. నాలుగో సారి కూడా విజయం సాధించి రికార్డ్ సృష్టించాలని, పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రతిరోజు ప్రజల మధ్యన ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని, ప్రజలకు దగ్గర కావాలని లక్ష్యంతో ఎవరు ఏమి చెప్పిన ఆ సమస్యని పరిష్కరించడం కోసం విశ్వప్రయత్నం చేస్తున్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, వంటి సంక్షేమ పథకాలను తీసుకురావడం లబ్ధిదారులకు పంపిణీ చేయటంలో సఫలీకృతం అవుతున్నారు. ఇవి కాకుండా శుభకార్యాలు చావులు పరామర్శలు ఇలా ఏ చిన్న అవకాశం దొరికిన ప్రజల మధ్యలో దూరిపోతు బాధితులకు కవర్లులో ఎంతో కొంత ఆర్థిక సహాయం ఇస్తూ, కవర్లు ఇస్తున్నారు. అవతల ప్రత్యర్థులు చేపట్టే ట్రిక్సని తాను కూడా ఉపయోగిస్తూ ఓటర్లకు మరింత చేరవుతున్నారు. ఇవి వ్యక్తిగత ఉపయోగాలు కాకుండా శాశ్వత నిర్మాణాలకు కూడా పెద్దమొత్తంలో నిధులు తీసుకురావడంలో తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకున్నారు. ఇలా ప్రతిరోజు ఐదు మండలాల్లో ఏదో ఒక గ్రామాన్ని సందర్శించటం ప్రజల మధ్యలో ఉండటం జరుగుతుంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీ నాయకులు ఉపాధికూలీలను ప్రసన్నం చేసుకునేందుకు మజ్జిగ, స్వీట్ ప్యాకెట్లు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ ఇలా ఎవరికి తోచింది వారు చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. గ్రామాల్లో సైతం ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్ టికెట్ కోసం పోటాపోటీ

సత్తుపల్లి నియోజక వర్గం ప్రత్యేకత సంతరించుకొని ఉంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటింగ్ ఉంది. కాంగ్రెస్ తరపున టిక్కెట్ వస్తే గెలుపు గ్యారెంటీ అనే నమ్మకం ఉంది. దీంతో పాత కొత్త నాయకులు టిక్కెట్లు ఆశిస్తూ ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. మాజీ మంత్రి టీపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ టికెట్ నాకే వస్తుందని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్‌సే హాత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానల ను ఎండ కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ చేసే పనుల గురించి వివరిస్తున్నారు. తెలంగాణ కోసం ఉద్యమం పోరాటంలో దెబ్బలు తిని జైలుకు పోయి కష్టాలు పడ్డ యువకుడ్ని తనకే టికెట్ వస్తుందని మానవతారాయ్ గట్టి నమ్మకంతో ఉన్నారు. గత ఆరు నెలలుగా సత్తుపల్లిలోనే మఖం వేసి ఐదు మండలాల్లో తిరుగుతూ ఇటీవల వరంగల్లో హైదరాబాద్ డిక్లరేషన్ల పత్రాలును యువతకి ప్రజలకి పంపిణీ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు. సందు దొరికినప్పుడల్లా ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. మొన్నటి వరకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జుట్టు గట్టి తిరిగిన మట్టా దయానంద్ విజయకుమార్ మట్ట రాగమయా ఇటీవల కాంగ్రెస్ కండకప్పుకున్నారు. గతంలో ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోయారు. దీంతో ప్రజల్లో సానుభూతి ఉంది. కాంగ్రెస్లో చేరి టిక్కెట్ సంపాదించుకుంటే గెలుపు నాదే అంటూ ప్రచారానికి దిగారు. భార్యాభర్తలు ఇద్దరు మండలాల్లో ప్రచారం చేస్తున్నారు. పరామర్శలు చావులు ఎక్కడ జరిగితే అక్కడ వాలిపోతూ ఆర్థిక సహాయం పేరుతో కవర్లు అందిస్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పూర్వం తేవడమే తమ లక్ష్యం అంటూ ప్రజల్లో మైనేకమై, తిరుగుతూ చాప కింద నీరు లాగా ప్రచారం చేస్తున్నారు. ఉపాధి హామీ కూలీలు దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. ఇలా తిరుగుతూనే కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిఆర్ఈఈగా పనిచేస్తున్న కొండూరి సుధాకర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావడంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థిగా సుధాకర్ రావును శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటివరకు ప్రజలతో ఎలాంటి సంబంధం లేని సుధాకర్, గ్రామాల్లో రాజకీయ నాయకులు కలుసుకుంటూ పరిచయాలు చేసుకుంటున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మద్దతుతో సత్తుపల్లి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నామని స్థానికుడిని తనకు మద్దతు ఇవ్వాలంటే ప్రచారం చేస్తున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరాలంటే సత్తుపల్లి టికెట్ తమ అభ్యర్థికి ఇవ్వాలని పట్టుబడినట్లు తెలుస్తుంది. అదే జరిగితే సంబాని చంద్రశేఖర్, మానవతారాయి, మట్ట దయానంద్ విజయకుమార్, పరిస్థితి ఏమిటి అనేది గందరగోళం ఉంది. తెలుసుకున్న మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుక చౌదరిని, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని, మరోసారి కలుసుకొని సత్తుపల్లి టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. ఇలా ప్రతిరోజు అన్ని గ్రామాల్లో పరోక్షంగా ఎన్నికల ప్రచారం జరుగుతుంది. ప్రజలు మాత్రం ఏమి పట్టించుకోకుండా ఎవరి పనులు వాళ్ళు నిమగ్నమే ఉన్నట్టు కనిపిస్తుంది.



కాంగ్రెస్ నేత సంభాని పరామర్శ(ఫైల్)



ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శ(ఫైల్)

ఖమ్మం విద్యకు గుమ్మం

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం ఉన్నత విద్యకు గుమ్మంగా మారిందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య దినదినాభివృద్ధి చెందిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాల ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ ఎంతో చారిత్రకమైనదని, జ్ఞాన తెలంగాణ నిర్మాణంలో అతిపెద్ద స్వయం ప్రతిపత్తి కళాశాల గా ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. రానున్న నాక్ గుర్తింపు లో ఉత్తమ గ్రేడ్ సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల అభివృద్ధిలో తనవంతు సహాయం నిరంతరం కొనసాగుతుందన్నారు. తెలంగాణ సాధించాక ఖమ్మంలో మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు సాధించుకోవడం వలన పేద విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువైందన్నారు. అనంతరం 750 మంది విద్యార్థులు పరిశోధనతో సేకరించిన మన ఊరు -మనచరిత్ర సంపుటాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతం, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, నగరమేయర్, పునుకొల్లు నీరజ, విత్తనాబివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ చావా నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.





పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ

నవతెలంగాణ -కూసుమంచి

మండలంలోని మల్లేపల్లి గ్రామంలో జిల్లా, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మన ఊరు-మనబడి పథకంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం తరగతి గదులను, వాటర్ సౌకర్యం, డైనింగ్ హాల్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్ నాయక్, డిసిసిబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల చైర్మన్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంపీపీ

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొరిలపాడు తండా, పాలేరు గ్రామంలో విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం పౌర పఠనం మందిరం (రీడింగ్ రూమ్, గ్రంథాలయం)ను ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, స్థానిక సర్పంచు బానోత్ సరస్వతి, ఎంపిడివో కరుణాకర్ రెడ్డి సంయుక్తంగా కలిసి ప్రారంభించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-మధిర

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఐక్య ప్రజా సంఘాల, సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ ప్రతిభ భాగంగా మధిర పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సమస్యలతో కూడిన వినతి పత్రాలను తాసిల్దార్ జి.కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 సంవత్సరాలు పరిపాలించిన పేదవాడికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇంతవరకు ఇవ్వలేదని, ఇప్పటికైనా ఇండ్ల స్థలం లేని వారికి ఇండ్లు స్థలం ఇచ్చి కేంద్ర ప్రభుత్వం పది లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందించాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి, గ్రామ కంఠం, అసైన్మెంట్ భూమి ఎక్కడ ఉందో గుర్తించి పేదవారికి అందజేస్తామన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, రైతులకు ఇచ్చే సబ్సిడీలు అందించాలని, దళిత బంధు పథకాన్ని దళితులకు అందరికీ అందించాలని, బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల రుణ ఆన్‌లైన్ డేట్ పెంచాలని, లక్ష రూపాయలు బీసీలందరికీ అందించాలని, మధిరలో సివిల్ సప్లై గోడౌన్స్ నిర్మించాలని కోరారు. ఖాళీ ప్లాట్లు చెత్తాచెదారంతో ఉండటం వల్ల దోమల విపరీతంగా చేరి మలేరియా లాంటి భయంకర వ్యాధులు వస్తున్నాయన్నారు. ఖాళీ స్థలాల్లో ఉన్న కంపెనీ కొట్టించి శుభ్రం చేయించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు నిలబెట్టాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, మండల కన్వీనర్ పడకంటి మురళి, ఐద్వా జిల్లా నాయకులు మండవ ఫణీంద్ర కుమారి, రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, వివిధప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఐసీడీఎస్ ను పరిరక్షించుకుందాం

- అంగన్‌వాడీలకు కనీస వేతన అమలు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు

నవతెలంగాణ-సత్తుపల్లి

ఐసిడిఎస్ ను పరిరక్షించుకుందామని, అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో షకీలా అధ్యక్షతన అంగన్వాడీ ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విఠల్ రావు పాల్గొని ప్రసంగించారు. ఐసీడీఎస్ కు బడ్జెట్లో అధిక మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు రూ 26వేలు వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. 45వ ఐఎల్సి సిఫారసులను అమలు చేయాలని విఠల్ రావు డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు ప్రమాదకరంగా మారిన నూతన విద్యా చట్టాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కారం సూపర్ అన్నారు. ఈనెల 16న ఆదిలాబాద్ లో ప్రారంభమై 25న సత్తుపల్లికి చేరుకుంటున్న జీపుజాతాను ఐసీడీఎస్ ఉద్యోగులు విజయవంతం చేయాలని చలమాల కోరారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల తక్షణ పరిష్కారం కోరుతూ చేపట్టిన ఈ జీపుజాతా యాత్ర విజయవంతంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు ఉదయశ్రీ, విజయలక్ష్మీ, రామేశ్వరి, నాగలక్ష్మీ, నాగేంద్ర, బసవమ్మ, లక్ష్మీ, సంధ్యారాణి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం జీపుజాతా పోస్టర్ ను ఆవిష్కరించారు.



IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
O.S.NO.472 / 2023

BETWEEN

1. Yalagandula Markandeya and thers ......Plaintiff

And

1. Yalagandula Baba Saheb and others
2. To whomsoever it may concern ... Defendants

To,
D-1) Yalagandula Baba Saheb S/o. Late Dargaiah Age: 67 years Occ: Business , R/o. H.No. 8-1-78, BK Bazar, Old Municipal office road, Khammam city and Dist.
D-2. To whomsoever it may concern
A) Declare that the Plaintiff No. 1 and the Defendant No. 1 are the legal heirs of Late Yalagandula Dargaiah and Bhagyamma @ Sowbhagyamma.
B) Declare that the Plaintiff No. 2, 3 and Defendant No. 2 are the Legal heirs of the deceased Yalagandula Lakshmi @ Kurapati Lakshmi D/o. Yalagandula Dargaiah and Bhagyamma W/o. Late K.Sathyanarayana.

I anyone having objection the objectors may approach this hon'bel court on **07-07-2023 at 10.30 AM** sharp in person or through as pleader duly instructed able to answer all material questions relating to the above proceddings.

// By order of the Court//
K. RAMA LAKSHMI
Advocate, Khammam
Cell : 9959125606

శ్రీయుత గౌరవ II ADDL. JFCM cum జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఖమ్మం
ఓ.ఎస్ నెం. 467/2023

బిట్వీన్:
1) ఉప్పల నారాయణమ్మ
2) ఉప్పల సంపత్ కుమార్
3) భూమా శ్రీలక్ష్మి .... వాదులు

మరియు

1) తహశీల్దరు, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం
2) ఎవరికి సంబంధించితే వారికి ... ప్రతివాదులు

పైన పేర్కొన్న వాదులు No. 1 to 3 స్వర్గీయ ఉప్పల కోటేశ్వరరావు గారి భార్య, కుమారుడు మరియు కుమార్తె అయి ఉన్నారు. స్వర్గీయ **ఉప్పల కోటేశ్వరరావు గారు దీ. 11-05-2020న మరణించినారు.** వారికి వారసులుగా వాదులు No.1 to 3 తప్ప ఇతర రక్తసంబంధీకులు ఎవరూ లేరు. కావున వాదులు నెం. 1 to 3 గార్లను స్వర్గీయ ఉప్పల కోటేశ్వర రావు గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని గౌరవ న్యాయస్థానం నందు డిక్లరేషన్ దావా వేసి ఉన్నారు. **అట్టి దావా వాయిదా దీ.07-07-2023 న ఉన్నది.** కావున పైన పేర్కొన్న దావా పై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల వారు **దీ. 07-07-2023 నాడు ఉ॥ గం. 10:30 ని॥లకు** కోర్టులో హాజరై వారి అభ్యంతరాలను వ్యక్తిగతంగా కాని న్యాయవాది ద్వారా గానీ తెలియజేయవచ్చు.

(గౌరవ న్యాయస్థానం వారి ఉత్తర్వులతో)
కొప్పుల రవికుమార్
తేరాల గంగాధర్
MD.అబ్దుల్ రెహమాన్
గొళ్ళ సురేష్
అడ్వకేట్స్
ఇ.నెం.4-2-180, శ్రీనివాస్‌నగర్, ఖమ్మం. సెల్ :8247536386
9121787967

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE :: AT KHAMMAM
O.S. NO. 658/2023

Between :
Dussa Jyothi ....Plaintiff

AND

1. The Tahsildar, Khammam Urban Mandal,
2. To whom so ever it may concern ....Defendants

NOTICE

పైన తెలిపిన వాది తడబోయిన గంగమ్మ గారి కుమార్తె. సదరు తడబోయిన గంగమ్మ గారు **తేది : 24.04.2023న మరణించినారు.** వారికి వాది తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరు లేరు. కావున వాదిని సదరు తడబోయిన గంగమ్మ గారికి చట్టబద్ధమైన వారసురాలుగా ప్రకటించమని పైన తెలిపిన న్యాయస్థానం నందు డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హెయిర్స్ దావా వేసినారు. **అట్టి దావా తేది : 01-08-2023న వాయిదా ఉన్నది.** కావున ఎవరికైనా ఏమైనా అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న యెడల దీ. **01-08-2023న ఉ.గం. 10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించ బడును.

//కోర్టు వారి అనుమతితో//
యస్. చార్లెస్ వినయ్
ఖమ్మం. న్యాయవాది, ఖమ్మం.
దీ.20.06.2023 సెల్ : 9966922155

మహారాజశ్రీ గౌరవ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ,ఖమ్మం
ఓ.ఎస్. నెంబర్ 471/ 23

బిట్వీన్
1) దాసరి సుశీల
2) దాసరి నవదీప్ కుమార్
3) దాసరి అజయ్ కుమార్
4) దాసరి రామకృష్ణ .....వాదులు

మరియు

1) దాసరి పద్మిని @ గంధమల పద్మిని
2) ఇట్టి విషయము ఎవరికి సంబంధించిన తో వారికి ......ప్రతివాదులు

టు
ఇటి విషయము ఎవరికి సంబంధించిన తో వారికి
దాసరి సుశీల, భర్త దాసరి వీరభద్రం (లేట్): వయసు :44 సంవత్సరాలు, వృత్తి : గృహిణి నివాసము:ఇంటి నెంబరు: 11-6-235, మేకలబండ పార్క్ 2 , ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా.

నోటీసు

పైన తెలిపిన వాదులు దాసరి వీరభద్రం గారు 03/07/2022న మరణించినారు. కావున వాదులు దాసరి వీరభద్రం కు భార్య, ముగ్గురు కుమారులు మరియు కుమారై ఉన్నారు. వారిని వారసులుగా ప్రకటించమని ఓ.ఎస్.నెంబర్ 471/ 23 మహారాజశ్రీ గౌరవ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి యున్నారు. అట్టి దావా వాయిదా **తేదీ 07/07/23న ఉ.గం. 10:30 ని॥లకు** ఉండి ఉన్నది. కావున ఆరోజు మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుసుకొనవచ్చును. లేని యెడల మీ పరోక్షంలో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి అనుమతితో)
యం. సైదేశ్వరరావు
కె.బాలకృష్ణ, అడ్వకేట్స్, ఖమ్మం
సెల్ : 9948844330
8919177139

CHANGE OF NAME

I MADDALA INDIRA PRIYADARSHINI (Old name)D/O MADDALA ANANDARAO H-no:8-2-160/161,Kavya Nursing Home Wyra road Khammam(Urban Mandal) Khammam District,Telangana State
I have changed my name as PERUMALLAPALLI INDIRA PRIYADARSHINI my name known as my W/O PERUMALLAPALLI KARTHIK

Date :20-06-2023 Place :KHAMMAM

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S.No.4306 Of 2021

Between:
Union Bank of India, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad. .....Plaintiff.

And

Mr.Cheelamsetti Venkateswarlu .. Defendant

To,
Mr.Cheelamsetti Venkateswarlu, S/o Mr.Krishnaiah,Aged about 56yrs,Occ: Govt service,Qt.No.BF282, D Colony, KTPS-Palavancha,Khammam District – AND Mr.Cheelamsetti Venkateswarlu, S/o Mr.Krishnaiah,P.A., KTPS, Department, T.S.GENCO,Palvancha, Khammam District – 507115. ..... Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 4306 of 2021 on the above court against you for recovery of due amount of Rs. 1,13,205.10 pertaining to your credit card ending with no. -8008. You are therefore directed to appear in person or through Advocate on 30.6.2023 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs. H.No. 1-1-336/18, Chikkadapalli,Hyderabad.

పీపుల్స్ మార్చ్‌లో పినపాక కాంగ్రెస్ నాయకులు

- సీఎల్పీ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన



నవతెలంగాణ-మణుగూరు

పీపుల్స్ మార్చ్ యాత్రలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేతుపల్లి గ్రామంలో సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకి సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నామని తెలిపారు. 1000 కిమీ పూర్తి చేసి, ప్రజా సమస్యల కోసం ఇంకా కొనసాగుతున్న పాదయాత్రలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్యను శాలువాతో సత్కారించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి పై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, కొత్తపల్లి సత్యనారాయణ, బోనగిరి శివ మన్నె (శ్రీనివాసరావు), మధు, యువజన నాయకులు కలబోయిన నాగరాజు పాదయాత్రలో పాల్గొన్నారు.

ఘనంగా విద్యాదినోత్సవ సంబరాలు

నవతెలంగాణ-దమ్మపేట

మండలంలోని మొద్దులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోగల టీడబ్ల్యూపీఎస్ మొద్దులగూడెం ఎస్‌టీ కాలనీ పాఠశాలనందు దశాబ్ధి ఉత్సవాలలలో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాదినోత్సవ కార్యక్రమాలలో భాగంగా పాఠశాల నందు జెండా వందన కార్యక్రమం అనంతరం కార్యక్రమ ముఖ్యఅతిథులు మొద్దులగూడెం ఎంపీటీసీ దొడ్డా నాగమణి, ఐటీడీఏ పాఠశాలల పర్యవేక్షణాధికారి శ్రీ కారం లక్ష్మయ్య, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ పూచి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నాగరాజు చేతులు మీదుగా విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులను 33 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. తదనాంతరం గ్రామ పాఠశాలనందు ఉత్తమ ప్రదర్శన కనబర్చి జిల్లాలో వివిధ గురుకుల పాఠశాలలలో సీట్లు సాధించి విద్యనభ్యసిస్తున్న 27 మంది విద్యార్థినీ, విద్యార్థులను వారి వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహ ఉపాధ్యాయులు బి.లక్ష్మీపతి, ఎస్‌ఎంసీ సభ్యులు సోయం శ్రీనివాసరావు, శైలు, వెంకటలక్ష్మి శ్రీనివాసరావు, కుంచం మారేష్ గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ హైస్కూల్స్‌తో పాటు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో గ్రామాలలో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్‌తో పాటు రెండు జతల దుస్తులు అందజేశారు. మధ్యాహ్న బోజనంలో భాగంగా విద్యార్థులకు బోజనం, రాగి జావ అందజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం రపభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు అపకా శంకర్‌రావు, మహదేవపురం ప్రదానోపాధ్యాయుడు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం : సీఎం కేసీఆర్ సారథ్యంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ప్రభుత్వ బడులలో చదువుకునే విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నారని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సుజాతనగర్ మండలం, నిమ్మల గూడెం గ్రామ సర్పంచ్ బండి రమేష్ తెలిపారు. మంగళవారం "మన ఊరు మన బడి" కార్యక్రమం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, పంచాయతీ సెక్రటరీ ఇజహెద్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ టి.రజిత, వైస్ చైర్మన్ బండి రమేష్, సహ ఉపాధ్యాయులు ఎండి.షఫీ అహ్మద్, అంగన్వాడీ టీచర్ ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియా ఆగడాలను ఎండగట్టండి

నవతెలంగాణ-మణుగూరు

మండలంలోని కమలాపురం, మణుగూరు, అనంతారం గ్రామాల్లో ట్రాక్టర్ల సహాయంతో గోదావరిలో ఎటువంట అనుమతులు లేకుండా రాత్రి, పగలు ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు మణుగూరు, పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్యం పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ క్రమంలో జరిగిన యాక్సిడెంట్‌లో కట్టు మల్లారం గ్రామం వద్ద యువకుడుని ఉదయం ఇసుక ట్రాక్టర్ గుద్దిందని, అక్కడికక్కడే ఆ యువకుడు చనిపోయాడు. ఏమి తెలియనట్టు అక్కడ నుంచి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ పారిపోయాడని తెలిపారు. ఇసుక మాఫియా ఆ యువకుడికి ఎంతో కొంత ముట్టచెప్పి చేతులు దులుపుకుందని తెలిపారు. 2012వ సంవత్సరంలో మంచం మల్లయ్య అనే రైతు గేదెలు రెండిటిని ఇసుక ట్రాక్టర్ కమలాపురం గ్రామంలో గుద్దగ రెండు గేదెలు చనిపోయాయని వాటి విలువ రూ.1.10లక్షలు ఉండగా, ఆ రైతుకు రూ.10వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇలా ఎన్నో సందర్భాల్లో కోళ్లు, కుక్కలు, మనుషులు చిన్న చిన్న దెబ్బలు తగిలిన వాళ్లకి డబ్బులు ఇస్తూ, వాళ్ళని బెదిరిస్తూ ఇసుక మాఫియా దందా యధావిధిగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇంత జరిగిన లోకల్‌లో ఉన్న తహశీల్దార్, పోలీసు వారు పట్టించుకోవడం లేదని, ఎందుకు కట్టించుకోవడంలేదని ఆరా తీయగా, అధికారులందరికీ ఇమిక మాఫియా ట్రాక్టర్ ఓనర్ల దగ్గర రూ.5 వేలు చొప్పున వసూలు చేసి అధికారులకు ఇస్తా ఉన్నారని తెలిపారు. ఇసుక అక్రమ తరలింపులకు పాల్పడుతున్న ఇసుక మాఫియా దీనికి అండదండలు అందిస్తున్న అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులకు సహకరిస్తున్న అధికారులయ నిలదీయండని, సహజ వనరుల సంరక్షణకై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

మెచ్చాకు ఐఎఫ్‌పీసెట్ గిఫ్ట్ ప్యాక్‌ను అందజేసిన ఎంఈఓ


నవతెలంగాణ-అశ్వారావుపేట



దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ ద్వారా పంపిన ఐఎఫ్‌పీ (ఇంట్రెస్టింగ్ ఫ్లాట్ ప్యానెల్) సెట్ గిఫ్ట్ ప్యాక్‌ను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు దమ్మపేట మండలం, తాటి సుబ్బన్న గూడెంలోని ఆయన నివాసంలో మంగళవారం ఎంఈఓ క్రిష్ణయ్య అందజేసారు. అనంతరం విద్యాశాఖ బ్రోచర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఇందులో మన ఊరు మన బడితో పాటు విద్యాశాఖకు సంబంధించిన కార్యక్రమాలుల వీడియోను ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఖర్చుతో కూడుకున్న ఐఎఫ్‌పీలను పాఠశాలల కోసం సీఎం కేసీఆర్ చొరవతో విద్యార్థులకు అందిస్తున్నారని, వీటితో డిజిటల్ తరగతులను నిర్వహించడంతో బాటు రీడింగ్ కార్నర్‌లను ఏర్పరచి విద్యార్థులకు అందుబాటులోకి గ్రంధాలయాలు పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. మధ్యాహ్న భోజన వర్కర్ల బిల్లులు వెంటనే మంజూరు చేయుటకు పై అధికారులతో మాట్లాడతానని అన్నారు. విద్యార్థులందరికీ పోషక విలువలతో కూడిన రాగి జావను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు, ఎఫ్‌ఎల్‌ఎన్ ఆర్‌పీ కట్టా మధు, సీసీ మహబూబ్‌లు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

నవతెలంగాణ-పినపాక



మండలంలోని జానంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పీఈటీ అనిల్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.రమణ, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, కేశవరావు, కన్నయ్య, రామారావు, వాణి, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంవి.రెడ్డి

కొత్తగూడెం టౌన్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పౌరసబంధాల అధికారి (డిపిఆర్‌ఓ) శీలం శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను పూర్వ విశ్రాంత కలెక్టర్ డాక్టర్.ఎంవి.రెడ్డి దంపతులు మంగళవారం పరామర్శించారు. ఈ నెల 14వ తేదీన డిపిఆర్‌ఓ మాతృ మూర్తి శీలం సరస్వతి ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎంవి.రెడ్డి చరవాని ద్వారా మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మంగళవారం కల్లూరు అంబేద్కర్‌నగర్ గ్రామంలోని శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంవి.రెడ్డి 2021 మే 31వ తేదీన పదవి విరమణ చేశారు. కలెక్టర్‌గా పనిచేసిన కాలంలో డిపిఆర్‌ఓ సేవలు మరువలేనివని, దీని కారణంగానే ఇక్కడికి నడిపించాయని ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు. సరస్వతి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



అనుదినం..జనస్వరం

www.praja.khammam@gmail.com

నవతెలంగాణ

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 21, జూన్ 2023

తెలంగాణ విద్యాదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ములకలపల్లి



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్యాదినోత్సవం సందర్భంగా ములకలపల్లి(మండలం), పోగల్లపల్లి(14లక్షలు), ఒడ్డు రామవరం (21లక్షల) మొత్తం సుమారు రూ.35లక్షలు మన ఊరూ మన బడి అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆనందంగా గడిపారు. అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ విద్యాదినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైనారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, గురుకుల అభివృద్ధి చిత్ర రూపంలో ప్రదర్శించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం సృజన కేసీఆర్‌గేటప్ తో అద్భుతంగా డ్యాన్స్ ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మండల నాయకులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

'కిరాయి' దందా..!

'కరప్షన్' ట్యాక్స్ ఆఫీసర్ వసూళ్లలో మరో కోణం

- బిల్డింగ్ రెంట్లపై జీఎస్టీకి బదులు లంచాల వేట!
- తన ప్రత్యేక ఏజెంట్ల ద్వారా కొత్తగూడెం సీటీవో అక్రమం?
- ఒక్కో షోరూం బిల్డింగ్ ఓనర్ నుంచి రూ.2లక్షలకు పైనే వసూలు?

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

పారిశ్రామికంగానే కాకుండా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ఒక్కటి భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం. పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌కు ఇది వేదికగా నిలుస్తోంది. గత నాలుగేళ్లుగా అతి భారీ షోరూంలు ఇక్కడ వెలిశాయి. ఈ మాల్స్‌కు బిల్డింగ్‌లను అద్దెకు ఇచ్చిన ఓనర్‌లు వార్షిక కిరాయిపై 18% జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. కానీ కొత్తగూడెం జిల్లా కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (డీసీటీవో) విశ్వకిరణ్ మాత్రం 'కంచే చేను మేసిన చందం'గా ఒక్క పైసా జీఎస్టీ వసూలు చేయకుండా సంబంధిత బిల్డింగ్ యజమానులు ఒక్కొక్కరి నుంచి రూ.లక్షలు దండుకుంటున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. కొత్తగూడెం-1, 2 సర్కిళ్ల వాణిజ్య పన్నుల శాఖ కార్యాల యాలకు సీటీవోగా వ్యవహరిస్తున్న విశ్వకిరణ్ ఏనాడూ ఆఫీస్ బయట కాలు మోపింది లేదని, తాను ఏర్పాటు చేసుకున్న ముఠా ద్వారానే ఈ అక్రమాలకు తెరదీసినట్లు తెలుస్తోంది. లేని నాలుగు కార్లను కాగితాలపై చూపించి ఒక్కో దానికి నెలకు రూ.32వేలు, త్రైమాసిక బడ్జెట్ రూపంలో మూడునెలల కోసారి రూ.1.20 లక్షలు కాజేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీటీవో అవి చాలదన్నట్లు 'కిరాయి'ల్లోనూ దందాకు పాల్పడుతున్నట్లు సమాచారం.

జీఎస్టీ సొమ్ము లూటీకి ప్రత్యేక ముఠా..!

ఏనాడూ ఆఫీసు బయట కాలుపెట్టని సీటీవో జనగాం నుంచి బదిలీపై వచ్చిన ఏసీటీవో, ఖమ్మం నుంచి వచ్చిన ఓ యూడీసీ, కొత్తగూడెం లోకల్‌గా ఉండే అటెండర్, డ్రైవర్, ఇక ప్రైవేట్‌గా ఆయన నియమించుకున్న కంప్యూటర్ ఆపరేటర్‌లతో ఓ ముఠాను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ముఠా ద్వారానే బిల్డింగ్ ఓనర్లకు నోటీసులు ఇవ్వడం, వారిని కార్యాలయానికి రప్పించుకుని లెక్కలు చెప్పి బేరసారాలు చేసుకుంటున్నట్లు సమాచారం.



బేరసారాలు ఎలా...?

కొత్తగూడెంలోని విద్యానగర్ మెయిన్‌రోడ్డు, సూపర్‌బజార్ తదితర ప్రాంతాల్లో భారీ బిల్డింగ్‌లను కార్పొరేట్ షాపింగ్ మాల్స్, షోరూంలకు కిరాయిలకు ఇచ్చారు. ఒక్కో షాపింగ్ మాల్‌కు నెలకు రూ.2 లక్షలకు పైనే కిరాయిలు వస్తుంటాయి. అంటే ఏడాదికి రూ.24 లక్షలకు పైనే రెంట్లు లభిస్తాయి. వాణిజ్యపన్నుల శాఖ లెక్కల ప్రకారం ఏడాదికి రూ.20 లక్షలు దాటితే ఆ బిల్డింగ్ ఓనర్ నుంచి 18% జీఎస్టీ వసూలు చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు కొత్తగూడెంలో మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఓ భారీ షాపింగ్‌మాల్ రెంట్ నెలకు సుమారు రూ.3.50 లక్షలు అంటే ఏడాదికి రూ.42 లక్షలు అన్నమాట. దీనిలో 18% జీఎస్టీని ఆ మాల్ బిల్డింగ్ ఓనర్ చెల్లించాల్సి ఉంటుంది. అంటే సుమారు రూ.7.50లక్షల పైన జీఎస్టీ చెల్లించాలన్న మాట. సీటీవో ముఠా ద్వారా ఆఫీస్‌కు వచ్చిన బిల్డింగ్ ఓనర్‌కు ఈ లెక్కలన్నీ చెప్పి రూ.4 లక్షలకు పైన బేరం కుదుర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. తద్వారా ప్రభుత్వానికి చెందాల్సిన బిల్డింగ్ కిరాయిల జీఎస్టీ సొమ్ము ఈ సీటీవో వచ్చిన నాలుగున్నరేళ్లలో ఒక్కపైసా కూడా నమోదు కాలేదని సమాచారం. కొత్తగూడెంలోనే ఏడాదికి రూ.20 లక్షలకు పైన కిరాయిలు వచ్చే బిల్డింగ్‌లు పదుల సంఖ్యలో ఉన్నాయి. ఆ లెక్కన రూ.పదుల కోట్లలో అక్రమాలు జరిగి ఉంటాయని అంచనా. ఇక ఇల్లెందు, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ వంటి పట్టణాలు సైతం జిల్లాలో ఉన్నాయి. అక్కడి నుంచి ఎంత పెద్దమొత్తంలో జీఎస్టీ నమోదు కావాలో దీనిని బట్టి అంచనా వేయవచ్చు.

ఆరోపణలపై సీటీవో..

తనపై వస్తున్న ఆరోపణలపై సీటీవో విశ్వకిరణ్‌ను వివరణ అడిగితే వీటిపై జాయింట్ కమిషనర్ గీతను విచారణ చేయాల్సిందిగా తానే స్వయంగా కోరానని, లేదంటే ఏ ఆరోపణలైనా ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే సమాచారం ఇస్తామని అంటున్నారు.



డిగ్రీ కాలేజీలో ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.భద్రయ్య తొలుత జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, సీపీడీఎస్ చైర్మన్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు అసోసియేట్ ప్రొఫెసర్ కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి తదితరులు ప్రసంగించారు. కళాశాల ప్రగతికి అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులు

- ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-టేకులపల్లి



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులతో విద్యాబోధన జరుగుతుందని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ అభిప్రాయపడ్డారు. మంగళవారం టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. తడికలపూడి ఉన్నత పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. మాట్లాడారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం విద్యారంగంలో విప్లవత్మక మార్పులకు శ్రీకారం చుడుతోందని అన్నారు. 26 స్కూళ్లలో మండలాల్లో సెలెక్ట్ చేసి రూ.5 కోట్ల వెచ్చించి ప్రతి స్కూలు ఏదైతే సెలెక్ట్ చేయబడిందో అందులో 12 రకాల మౌలిక వసతులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ పాఠశాలకు అదనపు సంబంధించి భవనాలకు ఎక్కడైనా మరమ్మతులు చేయాల్సినటువంటి అవసరం ఉన్నాయో వాటిని చేయించడం, రంగులు వేయించడం, విద్యార్థులకు టాయిలెట్ నిర్మాణం, డిజిటల్ తరగతులు, మంచి లైటింగ్, పాఠశాల ప్రాంగణంలో పచ్చని పరిసరాలు, మిషన్ భగీర నీళ్ల పంపుల ద్వారా పాఠశాలలో ఏర్పాటు చేయడం, పరిశుభ్రమైన తాగునీరు ఆ స్కూల్లో ఎలక్ట్రిసిటీ పరంగా ఉన్నటువంటి సమస్యలు అన్నీ కూడా సరిచేయడం విద్యార్థులకు, ఉపాధ్యాయులు కావలసినటువంటి అన్ని వసతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేసి, అంగన్ వాడీ చిన్నారులకు అక్షర అభ్యాసం చేయించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ, హెడ్మాస్టర్ లక్ష్మణ్, సర్పంచ్ బోడ సరిత, ఎంపీటీసీ జాలాది అప్పారావు, పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, నాయకులు, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్ నాయక్, దళపతి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ మౌలాన్, ఉద్యమకారుడు రవి తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా సర్కార్ బడులు

- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

నవతెలంగాణ-దమ్మపేట

కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా మన సర్కార్ బడులు ఉన్నాయని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యాదినోత్సవం సందర్భంగా మండలంలోని జగ్గారంలో సుమారు రూ.52లక్షలు, పాకలగూడెంలో రూ.32లక్షలు మొత్తం సుమారు రూ.84లక్షలు మన ఊరూ మన బడి అభివృద్ధి కార్యక్రమాలను మెచ్చా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి రెండు గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. చిన్నారులు సైతం మెచ్చాకు పుష్పగుచ్చం ఇచ్చేందుకు ఆసక్తి చూపించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సమయాన్ని గడిపారు. పిల్లలకు డిపార్ట్ మెంట్ వారి సహకారంతో స్కూల్ బ్యాగ్‌లు అందజేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. పాకలగూడెం గ్రామంలో అంగణవాడీ సెంటర్‌ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, దమ్మపేట ఉప సర్పంచ్ ధారాయుగంధర్, ఎంపీటీసీ, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్‌లు, గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు

నవతెలంగాణ-బూర్గంపాడు



రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడితో స్వరూపాన్ని మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేదెందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మండలంలోని అంజనాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యానోత్సవం, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 42 లక్షల 27 వేల అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సర్కార్ స్కూళ్ళను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేదెందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపిరెడ్డి రమణారెడ్డి, జక్కం సుబ్రహ్మణ్యం, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు గోనెల నాని, మాజీ ఎంపీటీసీ వంశీకృష్ణ, అంజనాపురం సర్పంచ్ భూక్య భారతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల జీవితాలలో వెలుగులు : రేగా

బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు బి.పర మేశ్వరరావుకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.40 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును వారి చేతుల మీదుగా బాధితుడికి అందజేసి, మాట్లాడారు. ఆస్పత్రులో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కేసీఆర్ కల్పించారన్నారు.

ఉద్యమకారులకు కేసీఆర్ అన్యాయం

- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ



తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలకు తెగించి ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు సీఎం కేసీఆర్ అన్యాయం చేశాడని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. పాల్వంచ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన 24 గంటల సత్యాగ్రహ దీక్షను మంగళవారం ఆయన పండ్లరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యమ కారులు ఆమరణ నిరహార దీక్షల్లో కూర్చుంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణాను వ్యతిరేకించిన వారు కెసిఆర్ పక్కన అధికారంలో కూర్చున్నారని, ఉద్యమకారులను హీనంగా, తెలంగాణ ద్రోహులను వీరులుగా చూపి వారిని అందలం ఎక్కించారని, కోదండరాం వంటి వారినే కేసీఆర్ తన అధికార దాహం కోసం పక్కన పెట్టారని, వ్యక్తులను, వ్యవస్థలను వాడుకుని వది లేయడం కేసీఆర్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదని ఎద్దేవా చేశారు. దశాబ్దాల ఉత్సవాల పేరిట జిల్లాకు రూ.100 కోట్లు కేటాయించిన కేసీఆర్ ఉద్యమకారుల ఊసే లేకుండా మాట్లాడుతున్నారన్నారు. సొంత రాష్ట్రంలో ప్రజలకు ఏమి చేయని వ్యక్తి పక్కరాష్ట్రల్లో బీఆర్ఎస్ అని పార్టీ పేరు పెట్టి కోట్లాది రూపాయల తెలంగాణ ప్రజల సొమ్మును అక్కడి వారికి ఇచ్చారని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ముందు మోకరిల్లిన కెసిఆర్ కుటుంబం ఆ తరువాత తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీయే లేకుండా చేయడానికి కుట్రలు పన్నారని, కెసిఆర్ చేస్తున్న మోసాలను ప్రజలంతా గమనిస్తు న్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యమకారులకు సముచిత స్థానం ఇచ్చి వారిని గౌరవించుకుంటామని, వారి దీక్ష విరానంతరం ఉద్యమకారులను ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, మండలాధ్యక్షుడు కొండం వెంకన్న గౌడ్, కిషోర్, బత్తుల వెంకటేశ్వర రావు, చంద్రగిరి సత్యనారాయణ, మరియు ఉద్యమకారులు రషీద్, మంజూరు, గౌస్, ఉబ్బెన శ్రీను, రాము, మిగతా ఉద్యమకారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT KOTHAGUDEM
D.O.P. NO. 37/2022

Between :
Kandula Mounika Indu ....Peitioner
AND
Kandula Santosh ....Respondent

NOTICE

To,
Respondent : Kandula Santosh, S/o. Galeeb, age : 32 yrs, Occ : Private Employee, R/o. H.No. 22-4-130, Vikalangula Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District.

That the above named petitioner filed the DOP against you for dissolution of marriage dated : 16-3-2015 by a decree of divorce. The above case is posted to **12-07-2023** for your appearance before the above said Hon'ble court.

Hence, you are hereby directed to appear before the above said court **at 10.30 AM on 12-07-2023** either in person or through your counsel, failing which the matter will be decided in your absence.

(By order of the court)
ARIKALA RAVI KUMAR
Advocate kothagudem
Cell : 9440161575

మహారాజశ్రీ స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ టూ గవర్నమెంట్ అండ్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ (మొబైల్ కోర్టు) భద్రాచలం.
ఒ.యస్. నెం. 102 ఆఫ్ 2023

పార్టీలు :
పాయం అర్జున్ తండ్రి : వీరయ్య, వయస్సు : 39 సం.లు, వృత్తి : వ్యవసాయం, కులం : కోయ, నివాసం : డిడి యార్డ్, బూర్గంపాడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ....వాదులు
మరియు
ఎవరికి సంబంధించితే వారికి ....ప్రతివాదులు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా! ది.23.03.2020న యానం వరమయ్య, తండ్రి : ధర్మయ్య (లేటు) ఉడ్ యార్డు బూర్గంపాడు అను వారు అనారోగ్యంతో చనిపోయినారు. వాది అయిన పాయం అర్జున్ తెలిపిన మొబైల్ కోర్టు వారసుడుగా నిర్ధారించుట కొరకు పైన తెలియపరిచిన వాది దావా విషయంలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరము లు, ఆక్షేపణలు ఉన్నట్లయితే పైన తెలిపిన కోర్టు నందు ది.19.07.2023న ఉ.గం. 10.30 ని॥లకు వ్యక్తిగతంగా కానీ లేక న్యాయవాది గారి ద్వారా గాని తమ అభ్యంతరములు లేక ఆక్షేపణలు సాక్ష్యాధారములతో తెలుపుకొనవలె నని లేనిచో వారి కుటుంబ సభ్యులను వారసులుగా కోర్టు యందు నిర్ధారించునని తెలియజేయనైనది.

//కోర్టు వారి ఆదేశానుసారములతో//
ముత్యాల రామచంద్రయ్య (కిషోర్)
దాట్ల సంధ్య
యలమందల జగదీష్
న్యాయవాదులు, భద్రాచలం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

మహారాజశ్రీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి కోర్టు, కొత్తగూడెం.
ఓ.యస్. నెం. 97/2021

బిట్వీన్ :
అజ్మీర లక్‌పతి ....వాది
మరియు
జె. శ్రీనివాసరెడ్డి ....ప్రతివాది

టు,
జె. శ్రీనివాసరెడ్డి,తండ్రి : జానకిరెడ్డి, వయస్సు : 48 సం.లు, వృత్తి : కె.టి.పి.యస్. ఉద్యోగి, నివాసం : నటరాజ్ సెంటర్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

వాది మీపైన, పైన తెలిపిన కోర్టు నందు దావా వేసియున్నారు. అట్టి దావా వాయిదా 30.06.2023 సాయంత్రం 3.00 గంటలకు ఉన్నది. అట్టి కోర్టు వారి ఆదేశానుసారం మీరు గాని, మీ తరఫు న్యాయవాది గారు కాని హాజరు కాగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

వాయిదా తేది :30.06.2023
(కోర్టు వారి అనుమతితో)
కె. నాగేశ్వరరావు
కొత్తగూడెం ది.19.6.2023
న్యాయవాది, కొత్తగూడెం
సెల్ : 9393468694

NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
E.P. NO. 32/2014 IN O.S. NO. 410/2012

Between :
Anumolu Narasimha Rao, ...D.Hr/Plaintiff
AND
Chintalapudi Ramu ...J.Dr/Defendant

To,
Chinthalapudi Ramu, S/o. late Mutyam, aged : 50 yrs, Occ : Business, R/o. 6-10-16, Ganesh Basthi, Kothagudem Town & Mandal, Bhadradri Kothagudem Dist. T.S (J.Dr/Defendant)

WHEREAS the D.Hr / plaintiff filed the above named E.P. against the J.Dr / defendant seeking to execute the Registered sale deed in respect of E.P. Schedule property and the E.P. is posted to **30.06.2023** for the appearance of J.Dr.

You are hereby called upon to appear before this Hon'ble court on **30-06-2023 at 10.30 AM** either by yourself of through your counsel. failing which the matter will be decided exparter.

// Order of the Hon'ble court//

E.P. SCHEDULE PROPERTY

RCC building consisting of two rooms. H.No. 6-10-16, (south part of the house) to an extent of 88.00 sq. yards situated at Ganesh Basthi, Kothagudem Town & Mandal, within the following boundaries :
East : House of Vuttunuri Naresh Kumar, **West :** Municipal Road, **North :** House of Chinthalapudi Vijay (his part of share 6-10-16)
South : House of Kancharla Satyanarayana.

G.V.K. MANOHAR RAO
J. PADMANABHA RAO
Advoctates
Kothagudem

వేతనాల చెల్లింపునకు అంగీకారం



నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి వ్యాప్తంగా సివిల్-సివిక్ విభాగంలో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న తెలిపారు. మంగళవారం సింగరేణి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడారు. ట్రాక్టర్ డ్రైవర్లకు జూన్ నెల వేతనాలు, స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని 1 అక్టోబర్ 2022 నుండి రావలసిన ఏరియర్సును చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సివిల్ డిపార్ట్మెంట్‌లోని డివైజీఎం రాజశేఖర్‌ని కలిసి ఒక మెమోరాండంని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కోశాధికారి సూరం ఐలయ్య, బ్రాంచ్ కార్యదర్శి గిడ్ల శ్యాం కుమార్, ట్రాక్టర్ డ్రైవర్స్ వినోద్, రామకృష్ణ, నర్సింగరావు, వినోద్, మల్లయ్య, కోటేశ్వరరావు ఇంకా మొదలగువారు పాల్గొన్నారు.

ఐటీసీ పీఎస్పీడీ కాలుష్యాన్ని అరికట్టాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల



నవతెలంగాణ-బూర్గంపాడు

ఐటీసీ కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో యాజ మాన్యం ఆటలాడుకుంటుందని, చాలి చాలని జీతాలతో కుటుంబాలని పోషించలేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సారపాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటిసి పీఎస్‌పీడీ కర్మాగారం నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని యాజమాన్యం అరికట్టి, అదుపులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. కొన్ని సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ కార్మికుల సమస్య పరిష్కారం కాకుండా యాజమాన్యం దగ్గర కాంట్రాక్టు దగ్గరే మిగిలి పోయాయని ఆయన పేర్కొన్నారు. స్కిల్డ్ మ్యాట్రిక్స్‌ను వెంటనే అమలు చేసి 2022 నుండి ఏరియర్స్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వీఆర్ఎస్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్మికులకు కనీసం బతకాలి అంటే రూ.26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలో పని చేసే కాంట్రాక్టు కార్మికులు మినిమం 4000 మంది ఉన్నారని, వారికి ప్రమాదాలు జరిగితే ఐటిసి పిఎస్పీడీ వెంటనే ఆసుపత్రికికు తీసుకెళ్లే పరిస్థితి లేదని ఆయన ఆరోపించారు. క్యాజువల్ కార్మికుడు రిటైర్మెం ట్ అయినప్పుడు యాజమాన్యం గుడ్ విలువ రూ.10 లక్షలు కార్మికుల కుటుంబానికి ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. 40 సంవత్సరాలు ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికుడు అందుకు యాజమాన్యం సానుకూలంగా కార్మికులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు.

108లో మహిళ ప్రసవం

నవతెలంగాణ-ములకలపల్లి

మండలంలో పాత గుండాలపాడు గ్రామానికి చెందిన కొండ్రు రాధ (24) పురిటి నొప్పులు రావడంతో ఆశ కార్యకర్త 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అన్నపురెడ్డిపల్లి 108 సిబ్బంది బాధితురాలు దగ్గరకి చేరుకొని ప్రాథమిక పరీక్షల నిర్వహించి అంబులెన్స్‌లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడం గమనించిన ఈఎంటి నాగరాజు, పైలెట్ రాజా అంబులెన్స్ పక్కకు నిలిపి రాధకి అంబులెన్స్ నందు పురుడు పోశారు. రాధ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారు. వీరిని భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు జాయిన్ చేయడం జరిగింది. కుటుంబ సభ్యులు ఈఎంటి నాగరాజు, పైలెట్ రాజాని అభినందించారు.

ఏమి సాధించారని దశాబ్ది ఉత్సవాలు

- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చంటి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఏమి అభివృద్ధి సాధించారని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కోడి చంటి, ఎస్టీసెల్ డివిజన్ నాయకులు కణితి సమ్మయ్యలు విమర్శించారు. మంగళవారం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న మిషన్ భగీరథ మంచినీళ్లు చాలా గ్రామాలకు అందడం లేదన్నారు. మండలంలో విద్యుత్ వెలుగులు చూడని అనేక పేద కుటుంబాలు ఉన్నాయన్నారు. రైతులు పండించిన పంటలకు పక్క రాష్ట్రమైన చత్తీస్‌ఘడ్‌లో గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని మన రాష్ట్రంలో లక్ష రూపాయల రుణ మాఫీ సంగతి అతిగతి లేదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొర్సా రాఘవ, మడకం ఇర్మయ్య, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు తీర్పు వచ్చేవరకు రైల్వే నిర్మాణ పనులు ఆపాలి

- బీటీపీఎస్ భూ నిర్వాసితులు నిరసన దీక్షలు



నవతెలంగాణ-మణుగూరు

కోర్టు తీర్పు వచ్చేవరకు భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని భూములు కోల్పోయిన భూ నిర్వాసితులందరికీ ఉద్యోగ అవకాశాలు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని బీటీపీఎస్ రైల్వే భూ నిర్వాస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రెండవ రోజు నిరసన దీక్షలు నిర్వహించారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ భూనిర్వాసితులు, రైల్వే ట్రాక్ నిర్మాణంలో పట్టా భూములు కోల్పోయిన గిరిజన రైతులకు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అధికారులు మా పట్టా భూముల్లో మా అనుమతి లేకుండానే రైల్వే ట్రాక్ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. కోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో కోర్టు తీర్పు రాకముందే భద్రాద్రి పవర్ ప్లాంట్ అధికారులు మా భూమిలో రైల్వే ట్రాక్ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో ఉద్యోగ కల్పన, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దృష్టి సారించి తమకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యా దినోత్సవం



నవతెలంగాణ-దమ్మపేట

పార్క్ ఎలాగండి బాలుర ఆశ్రమ పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజా ప్రతినిధులు విద్యార్థులు కలిసి జెండాను ఆవిష్కరించి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు బీ.ధర్మా ఆశ్రమ స్కూలుకు 100శాతం రిజల్ట్ రావడంతో ప్రధాన ఉపాధ్యాయుడను సాలువాతో సన్మానించారు. అనంతరం విద్యార్థులకు టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, బ్యాగ్స్, ట్రంక్ బాక్స్, యూనిఫార్మ్ మొదలైన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, సర్పంచ్ కొరసా సాగర్, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ లక్ష్మి, ఎంపీటీసీ, వార్డు సభ్యులు ఎస్ఎంసి చైర్మన్, గోపాల్ రావు పెంటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ

నవతెలంగాణ-పినపాక

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవం మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నిర్వహించారు. పీఎస్ గాండ్ల బయ్యారం, ఈ.బయ్యారం పాఠశాలలో మన ఊరు మనబడి పనులు పూర్తి గాక ఆ పాఠశాలలను ఎంపీపీ గుమ్మడి గాంధీ ప్రారంభించారు. పాఠశాలల్లో అమలయ్యే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీతోపాటు, బడుల ప్రారంభం, పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వారంలో మూడు రోజుల పాటు రాగి జావా అందిస్తామని, మరో మూడు రోజులు గుడ్డు అందిస్తున్నట్లుగా హెడ్మాస్టర్ ముప్వా వెంకటేశ్వర రావు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం అందజేసే డిజిటల్ క్లాసులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, జడ్పిటిసి సుభద్ర దేవి వాసు బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవార్డు సాధించడం అభినందనీయం

- చైర్‌పర్సన్ సీతాలక్ష్మి, కమిషనర్ రఘులకు సన్మానం



నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించడం అభినందనీయమని పలు సంఘాల నాయకులు అన్నారు. ఇటీవల 'సానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్' రంగాలలో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర స్థాయి అవార్డును సాధించి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె.తారక రామారావు, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ల చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జి.రఘులను మాల మహానాడు, టిజిబికేఎస్ నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు నాయకులు ఎస్.మధుసూదన్ రావు (చిన్ని) టిజిబికేఎస్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి జే.శ్రీనివాస్, నాయకులు ఎం.వెంకటరెడ్డి, మాల మహానాడు రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటి రవీందర్, మాలమహానాడు పట్టణ అధ్యక్షుడు ఎస్.నాగేందర్ (బూసీ), కృష్ణ, నరేష్, ప్రవీణ్, పలువురు కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, ఉపాధి కల్పనలో బీజేపీ ప్రభుత్వం విఫలం

- కార్పొరేట్లకు కొమ్ముకాసే పార్టీలకు కార్మికుల, పేదల సమస్యలు పట్టవు
- ప్రజా సంఘాల పోరాట వేదిక, బస్సు జాతా కన్వీనర్ ఎస్.వీరయ్య



నవతెలంగాణ-ఇల్లందు

ప్రజల జీవన ప్రమాణం, విద్య, వైద్యం, ఉపాధి, భద్రత కల్పనలో కేరళలోని సీపీఐ(ఎం) ప్రభుత్వ నమూనాయే ఏకైక మార్గమని ప్రజా సంఘాల పోరాట వేదిక, సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, బస్సు జాతా కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. నీళ్లలో చేపలాగా ప్రజలను అంటిపెట్టుకుని వారి సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న కమ్యూనిస్టులకు వారు పడతున్న కష్టాలు తెలుసునన్నారు. ప్రజలు అడగకుండానే సమస్యలు తీర్చి అభివృద్ధి బాటలు వేశారని అన్నారు. అందుకే కేరళలో సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించడం వల్లే రెండోసారి అధికారంలోకి వచ్చిన సిఎం పినరయి విజయన్ ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోను ప్రజలు సిపిఎం పార్టీని ఆదరిస్తే కేరళ నమూనాను తీసుకురావచ్చన్నారు. కార్పోరేట్లకు కొమ్ముకాసే బీజేపి, బీఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపిల పార్టీలకు కార్మికుల, పేదల సమస్యలు పట్టవన్నారు. ప్రజా సంఘాల పోరాట వేదిక, బస్సు జాతా మంగళవారం కొత్తగూడెం నుండి భూపాలపల్లి వెళుతూ మార్గమధ్యలో ఇల్లందుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని సున్నం రాజయ్య నగర్, రాజీవ్ నగర్, సంజయ్‌నగర్‌లలో తండాలలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదలను కలుసుకున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమాలో మాట్లాడారు.

సంక్షేమం ఉపాధి కల్పనలో బీజేపి ప్రభుత్వం పూర్తిగా విఫలం

కార్పొరేట్లకు కొమ్ముకాసే పార్టీలకు కార్మికుల,° ఎదల సమస్యలు పట్టవు

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతోందన్నారు. సంక్షేమం ఉపాధి కల్పనలో బీజేపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం కింద 2022 డిసెంబర్ నాటికి అందరికీ ఇండ్లు అన్న మోడీ నినాదం నీటిమూలయ్యిందన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గప్పాలు కొట్టిన బీజేపి ఉన్న ఉద్యోగాలు ఊడదీసిందన్నారు. బీజేపి పాలిస్తున్న మణీపూర్‌లో తెగల మధ్య గొడవలు జరుగుతూ మంటలు రేగుతున్నా ప్రధాని మోడి నోరు మెదపడంలేదన్నారు.

రియల్ ఎస్టేట్ కబ్జాదారులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలవడం మానుకోవాలి

రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కబ్జాదారులకు అండగా నిలవడం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల భూకబ్జాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం, అధికారులు వారికి అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 30లక్షల మంది ఇల్లులేని పేదలు ఉన్నారని అన్నారు.

ఇల్లు కట్టుకోవడమేమోగాని వారికి భూములు కొనుగోలు చేసే స్థితి కూడ లేదన్నారు. ప్రభుత్వ విధానాలు, రియల ఎస్టేట్ ఆగడాల మూలంగా పేదలకు భూమి దొరికే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. రాష్ట్రంలోని మహబూబాద్, మంచిర్యాల, కోరుట్ల, చెన్నూరు,జనగాంలోని బచ్చన్నపేట తదితర ఏరియాలలో సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తుండగా ప్రభుత్వ, పోలీసు యంత్రాంగం కలిసి ప్రొక్లైన్స్,డోజర్లు పెట్టి కూల్చివేస్తోందన్నారు. అరెస్టులు చేసి చిత్రహింసలు పెట్టి కోర్టుల చుట్టు తిప్పుతోందన్నారు. ఇది దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య, కేవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర నేత కోటం రమేష్, సోషల్ మీడియా రాష్ట్ర నేత జగదీష్‌లు, ఇల్లందు సిపిఎం మండల కార్యదర్శి నబి, నాయకులు కూకట్ల శంకర్, తాళ్ళూరి కృష్ణ, ఆలేటి కిరణ్, వెంకటమ్మ పాల్గొన్నారు.

డా.గోళ్ళ భూపతి రావుకు హరితోత్సవ పురస్కారం



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా మంగళవారం హరితోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో భద్రాచల వాసి లయన్ డా.గోళ్ళ భూపతి రావుకు గ్రీన్ భద్రాద్రిలో వీరు చేసిన సేవలు, ప్రకృతి వనాల ఏర్పాటు, ఉద్యాన రైతులకు సలహాలు, సూచనలు మొదలగు కార్యక్రమలు నిర్వహించినందుకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వ హరితోత్సవ పురస్కారం ప్రదానం చేయుటకు ఐటీడీఏ పీఓ గౌతమ్ పొట్రూ ప్రభుత్వంనకు సిఫార్సు చేసారు. తదుపరి వీరు నిర్వహించిన హరిత కార్యక్రమలను విశ్లేసించిన ప్రభుత్వం, ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా రవీంద్ర భారతి నందు నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో డా.గోళ్ళ భూపతి రావుకు రాష్ట్ర ప్రభుత్వ హరితోత్సవ పురస్కారంను అటవీ శాఖ మాత్యులు అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, హెూమ్ శాఖ మాత్యులు మహమూద్ అలీ, ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, చీఫ్ కన్సర్వేటర్ హాఫ్ ఫారెస్ట్స్ ఆర్.యమ్.డో బ్రియల్, లోకేష్‌జైస్వాల్, మహేష్ భగవతి, కమలహాసన్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు రాష్ట్ర ప్రభుత్వ పురస్కరాన్ని డా.గోళ్ళ భూపతి రావుకు అందచేశారు.

బొగ్గు సరఫరాపై సింగరేణి-ఎన్టీపీసీ మధ్య కీలక ఒప్పందాలు

- ఒప్పందంలో 207 లక్షల టన్నుల బొగ్గును మూడు ప్లాంట్లకు సర్దుబాటుకు అంగీకారం



నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు ఎన్‌టిపిసి (నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్)కు మధ్య దక్షిణ భారత స్థాయిలో బొగ్గు సరఫరాకు సంబంధించి నాలుగు కీలక ఒప్పందాలు జరిగాయి. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవెమెంట్ జె.ఆల్విన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కీలక ఒప్పందలపై సింగరేణి జనరల్ మేనేజర్ మార్కెటింగ్ కె.సూర్యనారాయణ, ఎన్టీపీసీ సౌత్ అండ్ వెస్టన్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దేభశిష్ ఛటోపాధ్యాయ సంతకాలు చేశారు. ఒప్పంద విశేషాలు ఈ విధంగా ఉన్నాయి. ఎన్.టిపిసి వారు కర్ణాటక రాష్ట్రంలో నిర్వహిస్తున్న కుడిగీ 2 ఇంటూ 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రానికి సింగరేణి సంస్థ ఏడాదికి 67.5 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయడం కోసం ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం తక్షణమే అమలులోకి వస్తుంది. ఎన్టీపీసీ వారు మహారాష్ట్రలోని షోలాపూర్ వద్ద నిర్వహిస్తున్న 660 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రానికి గతంలో గల బొగ్గు సరఫరా ఒప్పందాన్ని పెంచుతూ ఏడాదికి 28.2 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేయడానికి మరో ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందాలు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశం మేరకు జరిపినట్లు సింగరేణి అధికారులు వెల్లడించారు. ముందస్తు చెల్లింపులకు మరో ఒప్పందం సాధారణంగా వినియోగదారులు బొగ్గును స్వీకరించిన తర్వాత దానికి సంబంధించిన చెల్లింపులు జరుపుకుంటారు. కాగా, ఈ జరిగిన ఒప్పందంలో ఎన్టీపీసీ వారు రామగుండంలోని తమ ప్లాంట్ సరఫరా చేసే బొగ్గుకు ముందుగా అడ్వాన్స్ చెల్లింపులకు అంగీకరిస్తూ సింగరేణితో మరో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎన్టీపీసీ వారు ఈ ప్లాంట్‌కు ప్రతినెలా సుమారు 85 నుండి 90 లక్షల టన్నుల బొగ్గు స్వీకరిస్తుంటారు. ఇరుపక్షాలకు లాభదాయకంగా ఈ ఒప్పందం ఉండగలదని అధికారులు వెల్లడించారు. 4వ ఒప్పందం ప్రకారం ఎన్టీపీసీ సంస్థ సింగరేణి నుంచి కొనుగోలు చేస్తున్న మొత్తం 207.7 లక్షల టన్నుల బొగ్గును, తాను నిర్వహిస్తున్న మూడు ప్లాంట్లలో అక్కడి అవసరాన్ని బట్టి ఏ ప్లాంటుకైనా సరే స్వీకరించడానికి లేదా మళ్లించడానికి అవకాశం కల్పిస్తూ ఫ్లెక్సీ (వెసులుబాటు) అంగీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి నుండి ఏజీఎం మార్కెటింగ్ ఎన్. రాజశేఖర్ రావు, డీజీఎం టి.శ్రీనివాస్, డీజీఎం కోల్ మూవెమెంట్ ఎస్.సంజయ్, డీజీఎం మార్కెటింగ్ సురేంద్ర రాజు, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి, ఎన్టీపీసీ నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫ్యూయల్ మేనేజ్మెంట్ ప్రదీప్ కుమార్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న ప్రసాద్

- ప్రజల ప్రయోజనమే జర్నలిస్టుల లక్ష్యం కావాలి
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల్ గౌడ్



నవతెలంగాణ-ఇల్లందు

అత్యంత ప్రతిష్టాత్మకమైన మోటూరి హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పుట్టపర్తిలో అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. అవార్డు కింద రూ.పది వేల నగదు బహుమతిగా ప్రసాద్‌కు అందజేశారు. ప్రసాద్ నవభూమి దినపత్రికలో మార్చి నెల 8న 85 సంవత్సరాల అత్త అనారోగ్యంతో ఉన్న తన కోడలికి కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవలను 'మగువా నీకు వందనం' అనే శీర్షికతో వార్తా కథనాన్ని రాయగా, దానిని నవభూమి దినపత్రికలో ప్రచురించారు. ఈ వార్తా కథనమే రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ వార్తా కథనంగా మోటూరి హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు రావడానికి కారణం అయ్యింది. ప్రసాద్‌కు ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందజేసిన వారిలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజ, ప్రజాశక్తి దినపత్రిక ఎడిటర్ బి.తులసీదాస్, పొలిటికల్ ఎనలిస్టు తెలకపల్లి రవి, నాగార్జున యూనివర్శిటీ జర్నలిజం విభాగం అధిపతి జి.అనిత తదితరులు ఉన్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ప్రయోజనమే జర్నలిస్టుల లక్ష్యంగా ఉండాలని అన్నారు. పత్రికా యాజమాన్యాలు పక్షపాత ధోరణి విడనాడి ప్రజల పక్షం నిలవాలని, మోటూరి బాటలో నడవాలని పిలుపునిచ్చారు. మోటూరి హనుమంతరావు అవార్డు ఎంపిక కమిటీ చైర్మన్ తెలకపల్లి రవి మాట్లాడుతూ పెద్దా, చిన్నా పత్రికలు అనే తేడా లేకుండా ఉత్తమ వార్తా కథనాలనే పరిశీలించామని అన్నారు. నాగార్జున యూనివర్శిటీ జర్నలిజం విభాగం అధిపతి జి.అనిత మాట్లాడుతూ ఉత్తమ జర్నలిస్టు అవార్డు గెలుచుకున్న తుమ్మలపల్లి ప్రసాద్ రాసిన వార్తా కథనం అవార్డు కమిటీ సభ్యులందరి మనసులను కదిలించిందని, అందుకే ఏకగ్రీవంగా ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హైదరాబాద్ నుండి నవభూమి దినపత్రిక ఎడిటర్ ఎస్.ఎ.అజీద్ కూడా పాల్గొన్నారు.

తునికాకు బోనస్‌ను చెల్లించాలి

- ఎన్డీ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజర్‌కు వినతి



నవతెలంగాణ-ఇల్లందు

కూలీలకు తునికాకు బోనస్‌ను తక్షణమే చెల్లించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందు ఫారెస్ట్ రేంజర్ నాగేశ్వర రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్, ఉపాధ్యక్షులు కోల లక్ష్మీనారాయణ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర 8వ మహాసభ విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండలం రొంపేడు క్యాంపు కొమ్ముగూడెం, అశోక్ నగర్, బొంబాయి తండా, మిట్టపల్లి గ్రామాలలో ప్రదర్శన నిర్వహించి ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్ మాట్లాడుతూ మహాసభలో భాగంగా జులై 4న ఇల్లందు వ్యవసాయ మార్కెట్ నుండి ప్రదర్శన నిర్వహించి అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. జులై 5న పగడాల వెంకన్న హాల్(ఐతా ఫంక్షన్ హాల్)లో మహాసభ జరుపుకుంటున్నామని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య మంగ్య, కొండ్రు సురేష్, నరేష్, కొండ్రు రామకృష్ణ, వజ్జ సురేష్, బుగ్గ నాగార్జున్, వజ్జ నాగేష్, గుంపిడి సురేష్, రఘు, రాము సూరయ్య శ్రీహరి, హచ్చు, సుధాకర్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్ళపల్లి ప్రజలు అభిమానంతో రావడం హర్షణీయం

- మాజీ మంత్రి తుమ్మల వ్యాఖ్య
- సాయిబాబా ప్రతిమను అందజేసిన అతహర్



నవతెలంగాణ-ఆళ్ళపల్లి

గతంలో ఉమ్మడి ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లో చేసిన వంతెనలు, రోడ్లు, చెరువులు, తదితర అభివృద్ధి పనులను గుర్తుంచుకుని, ఆ విశ్వాసం, అభిమానంతో నన్ను కలవడానికి నా స్వగ్రామానికి పలువురు నాయకులు, ప్రజలు నేటికీ రావడం పట్ల మాజీ ఆర్అండ్‌బి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆళ్ళపల్లి మండల సీనియర్ నాయకులు మొహమ్మద్ అతహార్ తాను ఎంతగానో అభిమానించే ప్రియతమ ప్రజా నాయకుడు, రాజకీయ గురువు తుమ్మల నాగేశ్వరరావుకు ఆరాధ్య దైవమైన సాయిబాబా ప్రతిమను అత్యంత వ్యయ ప్రయాసలతో కూడిన టేకు కలపతో తయారు చేయించి, చిరు కానుకగా తుమ్మలకు అందజేశారు. ఈ టేకు కలప విగ్రహాన్ని ఆళ్ళపల్లికి చెందిన కుల వృత్తి చేసే వడ్రంగి, సూర్య రిపోర్టర్ మండలోజు సదానంద చారి తన కళానైపుణ్యంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాడు. దీనికి ముందు తుమ్మలను కలవడానికి వెళ్లిన వారిని ఆయనే స్వయంగా "కైసే హై అతహార్, ఆళ్ళపల్లి, గుండాల ప్రాంత ప్రజలు ఎలా ఉన్నారు అని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం తన పామాయిల్ తోటలో ఇల్లందు, ఆళ్ళపల్లి నాయకులతో ప్రాంత సమస్యలపై తుమ్మల కాసేపు ముచ్చటించారు. త్వరలో వీలు చూసుకుని స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి రోడ్లు, వంతెనల సమస్యల పరిష్కారానికి ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లో తప్పక పర్యటిస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం ఆళ్ళపల్లి మండలం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన తుమ్మలను స్థానిక పలువురు పాత్రికేయులు శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు సీనియర్ నాయకులు కనగాల పేరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్‌లు గౌరిశెట్టి సత్యనారాయణ, నల్లమాసు రాజన్న నాయకులు ప్రభునాథ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మండల యువజన నాయకులు సయ్యద్ ఆరీఫ్, ఆళ్ళపల్లి మండల విలేకరులు మొహమ్మద్ ఫయామ్, పరమ ప్రభాకర్, తాళ్లపల్లి శ్రావణ్, తాళ్లపల్లి శేఖర్, అంబోజు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు మున్సిపాలిటీకి అవార్డుల పంటలు

- మంత్రి చేతుల మీదుగా హరితోత్సవ అవార్డు అందుకున్న చైర్మెన్, కమిషనర్



నవతెలంగాణ-ఇల్లందు

నిన్న పురపాలక శాఖ నేడు అటవీశాఖ ఇల్లందు మున్సిపాలిటీకి అవార్డుల పంటలు పడుతున్నాయి. రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా మున్సిపాలిటీలో చిట్టడివి నిలిపినందుకు డివైడర్‌కి ఇరువైపులా మొక్కలను పెంచినందుకు గుర్తించి అవార్డు ప్రకటించింది అటవీ శాఖ. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా రవీంద్ర భారతిలో జరిగిన హరితోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ అంకు షావలి అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును స్వీకరించిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే హరిప్రియ సారధ్యంలో పురపాలక సంఘానికి దక్కిన గౌరవం అన్నారు. అవార్డు అందుకోవడానికి కృషి చేసిన మున్సిపల్ కౌన్సిలర్లకు, అధికారులకు, పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



స్వరాష్ట్రంలో విద్యా వ్యవస్థకు బంగారు బాట

- మన ఊరు మన బడిలో పాఠశాలలకు మహర్దశ
- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

నవతెలంగాణ-చంద్రుగొండ

స్వరాష్ట్రంలో విద్యా వ్యవస్థకు బంగారు బాటపడిందని, సీఎం కేసీఆర్ విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమంలో చేపట్టడం జరిగిందని అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి నూతన పాఠశాల భవనాలను మండలంలో దామరచర్ల, బెండలపాడు ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మనబడి కింద రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, ధారా వెంకటేశ్వరరావు, ఉపతల ఏడుకొండలు, భూపతి రమేష్, సయ్యద్ రసూల్, మేడామోహన్రావు, జడ వెంకయ్య, గాదే శివప్రసాద్ సత్యం, నాగేశ్వరరావు భూపతి శ్రీనివాసరావు, సంఘం వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.



అవగాహనతోనే ఆచరణ..

ఫిట్‌గా ఉండాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తారు. అందుకోసం డైటింగ్ పేరుతో చేయకూడనివి చేస్తుంటారు. ఇవి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అవుతుంది. సన్నగా అవ్వాలన్న ఆరాటంలో చేసే పొరపాట్లు తీవ్ర అనారోగ్య సమస్యలకు కారణం కావచ్చు. ఫిట్‌గా ఉండాలంటే డైటింగ్ పట్ల సరైన అవగాహన ఏర్పరుచుకుని అవలంభించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎలా డైట్ ఫాలో అవ్వాలంటే...

❑ డైటింగ్ చేయాలనుకుంటే ముందుగా డాక్టర్‌ని తప్పక సంప్రదించాలి. ఎంత బరువున్నారు? ఎంత తగ్గాలి? ఏయే వ్యాయామాలు చేయాలి? ఏమేం తినాలి?... ఇలా ప్రతి ఒక్కటీ డాక్టర్‌ని అడిగి సలహా తీసుకోవాలి. ఎందుకంటే కొందరి శరీరం కొన్ని రకాల వ్యాయామాలను తట్టుకోలేకపోవచ్చు. కొన్ని రకాల ఆహారం కొందరికి మేలు చేయకపోవచ్చు. అందుకే ఎవరి శరీర తత్వాన్ని బట్టి వారు డైట్ ఫాలో అవ్వాల్సి ఉంటుంది. అందుకే డాక్టర్ సలహా తప్పనిసరి.

❑ త్వరగా బరువు తగ్గిపోవాలన్న ఆతృతతో ఒకేసారి ఎక్కువ డైటింగ్ చేసేస్తుంటారు. అలా చేస్తే మొదటికే మోసం వస్తుంది. ఏదైనా మెల్లగా మొదలు పెట్టి పెంచుకుంటూ పోవాలి. ఒక్కసారిగా ఆహారపు అలవాట్లు మార్చేస్తే నీరసం వచ్చేస్తుంది. డైటింగ్ అంటే మరీ కడుపు మాడ్చేసుకోనవసరం లేదు. బలవర్ధకమైన ఆహారాన్ని కొద్ది కొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవడమే డైటింగ్. ఘనాహారాన్ని మెల్లమెల్లగా తగ్గించుకుంటూ ద్రవాహారాన్ని మెల్లమెల్లగా పెంచుకుంటూ పోవాలి. అలాగే కొన్ని రకాల ఫ్యాట్స్ ఆరోగ్యానికి మంచిది. వాటిని చెడు చేసే ఫ్యాట్స్ అనుకుని పొరబడి తినకుండా ఉండకండి. ఏది తినాలో ఏది తినకూడదో ముందు తెలుసుకోవాలి.

❑ కొన్నిసార్లు ఎంత డైటింగ్ చేసినా బరువు తగ్గరు. అలాంటప్పుడు డైట్ ప్లాన్ చేంజ్ చేసుకోవాలే తప్ప వాటినే తింటూ ఉండిపోకూడదు. ఎప్పటికప్పుడు బరువు పరిశీలించుకుంటూ ఉంటే ప్లాన్ చేంజ్ చేయాలా లేదా అన్నది తెలుస్తుంది. కొందరైతే ఆహారం తగ్గించేసి ప్రొటీన్ షేక్స్, విటమిన్ ట్యాబ్లెట్లూ వేసేసుకుంటూ ఉంటారు. ఆ పొరపాటు ఎప్పుడూ చేయవద్దు. ఆహారాన్ని ఏదీ రీప్లేస్ చేయలేదన్న విషయాన్ని మర్చిపోకండి.

❑ చాలామంది చేసే తప్పేంటంటే... డైటింగ్ పేరుతో అన్నీ కంట్రోల్ చేసేస్తారు. ఆ తర్వాత దేనికో టెంప్ట్ అయ్యి తినేస్తుంటారు. ఇలాంటి సందర్భంలో ఎక్కువ చెడు జరిగే అవకాశాలున్నాయి. తినకూడదు అనుకున్న వాటి జోలికి అస్సలు వెళ్లకూడదు. ఫ్రెండ్స్ బలవంత పెట్టారనో, ఇంట్లో పార్టీ ఉందనో కాంప్రమైజ్ అయిపోవద్దు. లేదంటే డైట్ కంట్రోల్ చేసి ఉపయోగం ఉండదు. దీని వల్ల ఎంత మెల్లగా బరువు తగ్గుతారో అంత వేగంగా పెరుగుతారు.

❑ ఇక అన్నిటికంటే ముఖ్యమైనది విశ్రాంతి, నిద్ర. డైటింగ్ చేసేవాళ్లకు కచ్చితంగా విశ్రాంతి ఉండాలి. నీరసంగా ఉందని ఒళ్లు మొరాయిస్తున్నా వ్యాయామం చేసేయడం, తిండి తినకుండా పని చేసేయడం వంటివి చేయకండి. అంతేకాదు... కంటికి సరిపడా నిద్రపోవాలి. లేదంటే ఆరోగ్యం దెబ్బ తింటుంది. నిజంగా ఫిట్‌గా ఉండాలంటే ఈ తప్పులేవీ చేయకూడదు. డైటింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. లేదంటే ఏదో అనుకుంటే ఇంకేదో అవుతుంది. తర్వాత బాధపడాల్సి వస్తుంది.

పాట మనలో చైతన్యం నింపుద్ది

పాటకు రాయిసైతం కరిపోవల్సిందే. గంటల కొద్ది ఉపన్యాసం చేయాలేని పని ఓ చిన్న పాట చేస్తుంది. మనలో కొత్త ఉత్తేజాన్ని నింపుతుంది. పాటకు అంతటి ప్రభావం వుంది. అటువంటి పాటతో సమాజంలో మార్పు తీసుకురావాలని నిర్ణయించుకుంది. మహనీయుల జీవితాలను పాటలుగా అల్లి ప్రజల్లో చైతన్యం నింపుతుంది. తెలంగాణ ఉద్యమంలో మాటా, పాటతో తన వంతు పాత్ర పోషించింది. ప్రజాగాయినిగా గుర్తింపు తెచ్చుకుంది. ఆమే గంగాజమున. ఈ రోజు ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...



నిజామాబాద్ జిల్లా, సుంకెట గ్రామంలో పుట్టాను. అమ్మ గంగు, నాన్న రాజారాం. నాకు ఇద్దరు తమ్ముళ్లు. చిన్నతనంలోనే నాన్న మమ్మల్ని వదిలి వెళ్ళిపోయాడు. అమ్మ బీడీలు చుడుతూ మమ్మల్ని బతికించింది. అమ్మకు సాయంగా నేను కూడా బీడీలు చుట్టేదాన్ని. చాలా కష్టాలు పడ్డాము. మా గ్రామంలోనే ఏడో తరగతి వరకు చదువుకున్నా. ఎనిమిదో తరగతి నుండి డిగ్రీ వరకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉండి చదువుకున్నాను.

నా ఫొటో పేపర్లో చూసి...

చిన్నప్పటి నుంచి పాటలంటే చాలా ఇష్టం. నా గొంతు బాగుందని అమ్మ చాలా ప్రోత్సహించేది. ఎంత చదువు చదివినా ఏదో ఒక కళలో రాణిస్తే మంచి గుర్తింపు వస్తుందని అంటుండేది. చదువుకునేటపుడు ప్రతి కల్చరల్ ప్రోగ్రామ్‌లో పాల్గొనే దాన్ని. డిగ్రీలో ఉన్నప్పుడు ఘంటశాల ఉత్సవాల సందర్భంగ నిజామాబాద్ జిల్లా పరిధిలో పాటల పోటీలు జరుగుతున్నాయని పేపర్లో చూశాను. నా పేరు కూడా నమోదు చేసుకున్నా. అందులో పాల్గొన్నందుకు బహుమతి వచ్చింది. ఆ ఫొటో పేపర్లో వచ్చింది. అది చూసి మా అమ్మ చాలా సంతోషించింది.

ఫీజు కట్టలేక మానేశాను

గాయనిగా మంచి పేరు వస్తుందని, సంగీతం నేర్చుకుంటే ఇంకా బాగా పాడగలనని అమ్మ నన్ను సంగీతం క్లాసులో చేర్పించింది. ప్రముఖ గాయకులు రాజేంద్రప్రసాద్ వద్ద జంట స్వరాల వరకు నేర్చుకున్నాను. ఆయన దగ్గర శిష్యురాలిగా చేరడం నాకు దక్కిన మంచి అవకాశం. చాలా ప్రోత్సహించేవారు. 'నాలుగు నెలలు వచ్చి నేర్చుకో చాలు, నీకు మంచి భవిష్యత్ ఉంటుంది' అన్నారు. కానీ నెలకు ఐదు వందలు ఫీజు కట్టాలి. అమ్మకు చాలా కష్టమయ్యింది. దాంతో నెల రోజులు మాత్రమే నేర్చుకుని మానేశాను. 2010లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో చేరాను. అక్కడ కూడా ఎన్నో బహుమతులు వచ్చాయి. డీన్ ధర్మరాజు సార్ చాలా ప్రోత్సహించారు. అక్కడే మంజులక్క పరిచయం. తనతో పాటు ప్రతి ప్రోగ్రామ్‌కు తీసుకుపోయేది. పెద్ద పెద్ద గాయకులు పరిచయమయ్యారు. విమలక్క, గోరటి వెంకన్నతో కలిసి చాలా కార్యక్రమాల్లో పాల్గొన్నా. దేశపతి శ్రీనివాస్, రసమయి అక్కడే పరిచయమయ్యారు.



అమ్మ చనిపోయింది...

2012లో అమ్మ గుండెపోటుతో చనిపోయింది. అప్పుడే నా పీజీ అయిపోయింది. తమ్ముళ్లు చిన్న వాళ్ళు. ఎలా బతకాలో తెలియలేదు. దాంతో కొంత కాలం ఓ స్కూల్లో ఇంగ్లీష్ టీచర్‌గా పార్ట్ టైం చేశాను. నించున్న దగ్గరే నిలబడి చూస్తుంటే మనమేం చేయలేం. నడుస్తూపోతే అన్నీ మనకు అనుకూలంగా మారతాయి. అడ్డంకులు కూడా తొలగిపోతాయి. అది అప్పుడే నేర్చుకున్నాను. తమ్ముళ్లు ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్ళారు. నేను ఇక్కడ ఒంటరిగా ఉండేదాన్ని. 'తల్లి లేదు, తమ్ముళ్లు ఎక్కడో ఉంటున్నారు. ఇలా పాటలంటూ తిరుగుతుంది' అంటూ నా గురించి కొంత మంది చెడుగా మాట్లాడుకున్నారు. నా తమ్ముళ్ళు మాత్రం నాకు సపోర్ట్ చేశారు. 'నీకు ఇష్టమైన రంగంలో నువ్వు ఉండు, వేరే వాళ్ళ మాటలు పట్టించుకోకు' అంటూ అవసరమైనప్పుడు డబ్బులు కూడా పంపించేవారు.

మంచి అవకాశాలు...

యూనివర్సిటీకి వచ్చిన తర్వాత నా జీవితం చాలా వరకు మారిపోయింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాను. అప్పట్లో ఉద్యమాలకు అడ్డ ఉస్మానియా యూనివర్సిటీ. 2012లో ఇప్పటి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన సొంత గ్రామం పోచారంలో తెలంగాణ తల్లి విగ్రహం అవిష్కరించారు. అక్కడికి నన్ను ఆహ్వానించారు. అక్కడ దేశపతి శ్రీనివాస్ 'జమున బాగున్నావా, నీ గొంతు చాలా బాగుంది, అందుకే నిన్ను ఇక్కడికి పిలిపించాను' అన్నారు. చాలా సంతోషంగా అనిపించింది. ఇక అప్పటి నుండి ఎక్కడ ఉద్యమం జరుగుతున్నా వెళ్ళి పాటలు పాడేవాళ్ళం. అలాగే గోగు శ్యామలక్కను చూసి స్ఫూర్తి పొందాను. 'మీలాంటి యువతులు బయటకు రావాలి, సమాజ మార్పు కోసం అమ్మాయిలు బయటకు వచ్చి మాట్లాడాలి' అనేవారు.

నాయకురాలిగా ఎదిగాను

2013లో స్వేరో నెట్ వర్క్‌లో చేరాను. అక్కడే నాకు భాస్కర్‌తో పరిచయం. అప్పటికే భాస్కర్ పేరున్న డప్పిస్ట్. ప్రవీణ్ కుమార్ మా ఇద్దరికీ పెండ్లి చేశారు. ఇప్పుడు నేను స్వేరో నెట్‌వర్క్ రాష్ట్ర కార్యదర్శిని. దీని ఆధ్వర్యంలో చాలా సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. కరోనా సమయంలో కూడా ఎన్నో చేశాం. ఓ నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకుంది ఈ సంస్థ ద్వారానే. ప్రస్తుతం డబుల్ పీజీ పూర్తి చేసి పీహెచ్‌డీ కూడా చేస్తున్నాను.

మహనీయుల జీవితాలపై...

బుక్కు చదివితే జ్ఞానం వస్తుంది. అందుకే సమాజం కోసం త్యాగాలు చేసిన మహనీయుల జీవిత చరిత్రలు బాగా చదువుతాను. అవి చదివి స్ఫూర్తిపొంది వాళ్ళపై అనేక పాటలు రాశాను. సావిత్రీబాయి, అంబేద్కర్, జ్యోతిరావుపై ఎన్నో పాటలు రాశాను. అలాగే ప్రేమ పాటలు కూడా రాశాను. యూట్యూబ్ షార్ట్ ఫిలింమ్స్ కోసం ఎన్నో పాటలు రాశాను, పాడాను. జీసెస్ పాటలు, జానపదాలు కూడా రాశాను. ఇలా సుమారు 200 పాటల వరకు రాశాను. మాకు యూట్యూబ్ ఛానల్ కూడా ఉంది. నేనూ, భాస్కర్ కలిసి పాటలు రికార్డ్ చేసి అందులో పెడుతుంటాము.

అమ్మ ఏడ్చేసింది

పాటకు రాయయినా కరిగిపోతుంది. పాటలకు అంతటి గొప్పతనం ఉంది. ఎంత గొప్ప ఉపన్యాసం ఇచ్చినా ఒక చిన్న పాట ఎంతో మంది హృదయాలను తాకుతుంది. అందుకే నాకు ఇలాంటి మంచి భవిష్యత్ ఇచ్చిన మా అమ్మకు ధన్యవాదాలు. ఈ సందర్భంగా నేను ఓ చిన్న జ్ఞాపకాన్ని మీతో పంచుకోవాలి. చిన్నప్పుడు ఆడపిల్లపై ఒక పాట విన్నాను. దాన్ని నేర్చుకుని మా అమ్మకు వినిపిస్తే ఏడ్చేసింది. ఎందుకు ఏడ్చిందో అప్పట్లో అర్థం కాలేదు. తర్వాత ఒక రోజు అమ్మతో పాటు బీడీలు చుట్టడానికి కార్ఖానాకు వెళ్ళా. అక్కడ వందల మంది మహిళలు బీడీలు చుడుతూ ఉంటారు. 'జమునా నువ్వు బాగా పాడతావంట కదా, ఒక పాటపాడరాదు' అంటే అడ పిల్ల పాటనే అక్కడ కూడా పాడాను. అందరూ ఏడుస్తున్నారు. అప్పుడు అని పించింది. ఒక పాటకు ఇంతటి ప్రభావం వుందా అని. పాట ఎంతో మందిని కదిలిస్తుంది. అలాంటి పాటతో సమాజాన్ని ఎందుకు మార్చలేం అనే నిర్ణయానికి వచ్చాను. అప్పటి నుండి పాడుతూనే ఉన్నాను.

ఇంటర్వ్యూ : సలీమ
ఫొటోలు : వెంకటేష్ పిప్పళ్ల

విద్యతోనే వికాసం-అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

శిక్షణ ఇచ్చేలా చూస్తామన్నారు. తొమ్మిదేండ్ల కిందట విద్యా, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాలు ఎలా ఉండేవో.. ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. తండాలను జీపీలుగా చేశామన్నారు. అనేక సమస్యలకు పరిష్కారం చూపామని వివరించారు. పలకతో వచ్చి పట్టాతో వెళ్లాలనే లక్ష్యంతో గంభీరావుపేటలో కేజీ టూ పీజీ క్యాంపస్ ఏర్పాటు చేశామన్నారు. మూడు దశల్లో 510ప్రభుత్వ పాఠశాలల్లో 12మౌలిక సదుపాయలు, వసతులు సమకురుతాయన్నారు. 60పాఠశాలల్లో 22వేల మంది విద్యార్థులకు కంప్యూటర్ చాంప్స్ పేరుతో బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలలకు టి-ఫైబర్‌తో అనుసంధానం చేయనున్నామన్నారు. సిరిసిల్ల ఇప్పటికే అనేక అంశాల్లో దేశంలోనే ముందుందన్నారు. దేశంలో విద్య విషయంలో బెస్ట్ స్కూల్ ఎక్కడ ఉన్నాయంటే సిరిసిల్ల అనే పేరు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ రాఘోత్తంరెడ్డి, టెస్కాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీ చైర్మెన్ అరుణ, గ్రంథాలయ చైర్మెన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో ఇండ్లు గుడిసెల జాడేది?

(మొదటిపేజీ తరువాయి)

పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎర్ర చెరువు శిఖం భూమిలో పేదలు వేసుకున్న గుడిసెల వద్ద బహిరంగ సభ నిర్వహించారు.

పసర గుడిసెవాసుల ప్రాంతంలో నాయకులు పొదిళ్ల చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన సభకు వెంకట్ హాజరై మాట్లాడారు. కోట్ల రూపాయలు వెచ్చించి 20 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను రోజుకో పేరుతో నిర్వహిస్తోందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల కోసం గుడిసె వాసులు చేస్తున్న పోరాటాలు, వారి కష్టాలు ప్రభుత్వానికి కనబడలేదా అని ప్రశ్నించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వమూ ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిందని, అయినా ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన పాపానపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలను నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ఇండ్ల కోసం ఢిల్లీ స్థాయిలో ఉద్యమిస్తామని స్పష్టంచేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య మాట్లాడుతూ.. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని 61 ప్రాంతాల్లో గుడిసె వాసులు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో ఇండ్ల ఉత్సవాల ప్రస్తావన లేకపోవడం పేదవారి గృహాలపై ప్రభుత్వానికి ఉన్న సవతి ప్రేమను తెలియజేస్తుందన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా బెదిరింపులకు పాల్పడినా తట్టుకొని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది విలువైన భూములు అన్యాక్రాంతం కాకుండా పేద ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

భూపాలపల్లిలోని ఎర్ర చెరువు శిఖం భూమిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన జరిగిన సభలో ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్. వీరయ్య మాట్లాడారు. నివసించే వారికి కూడు, గూడు, ఉపాధి కల్పించాలని రాజ్యాంగంలో ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఏర్పడిన కాలనీ ఒక్కటి కూడా లేదని, మొత్తం ఎర్రజెండా వేసుకున్న గుడిసెలేనని స్పష్టంచేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా బెదిరింపులకు పాల్పడినా పేదలకు స్థలాలు పంపిణీ చేసేవరకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు.

యాత్రలో.. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి పైల్ల ఆశయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి జగదీష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి. సంజీవ, గొర్ల కాపరుల సంఘం మండల నాయకులు కడారి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు అంబాల పోషాలు, ఐద్వా నాయకులు కవిత, గుడిసెవాసుల పోరాట కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఏం చేశారు..?

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ సర్కార్ తొమ్మిదేండ్ల పాలనలో మహిళలను తీవ్రంగా మోసగించిందనీ, కేంద్ర ప్రభుత్వం వారికి ఒరగబెట్టిందేమీ లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ ఉపాధ్యక్షులు సుధాసుందర్‌రామన్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఉపాధ్యక్షులు టి జ్యోతి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మితో కలిసి ఆమె మాట్లాడారు. తొమ్మిదేండ్ల కాలంలో ప్రజలకు ఎంతో చేశానని ప్రధానమంత్రి చెబుతున్నారు కదా..! మహిళల అభివృద్ధికి ఏం చేశారో నిర్దిష్టంగా చెప్పాలని ప్రశ్నించారు. ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక సమస్యలు ఈ కాలంలో పెద్ద ఎత్తున ముందుకొచ్చాయని వివరించారు. మోడీ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలన్నీ పేదలకు అందనంత ఎత్తుకు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.400 ఉన్న గ్యాస్ ధర రూ.1200కు పెరిగింది నిజం కాదా? అని ప్రశ్నించారు.సబ్సిడీలు ఎత్తివేసి మహిళలను మోసం చేశారని విమర్శించారు. బీజేపీ ఆధ్వర్యంలోని మోడీ సర్కార్‌లో మహిళల ఉపాధి తగ్గిందన్నారు. అసంఘటిత రంగంలోనే ఏదో ఒక పని చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో భద్రత లేదనీ, కార్మిక చట్టాల రద్దువల్ల శ్రామిక మహిళల పరిస్థితి దయనీయంగా మారిందని చెప్పారు. లైంగిక వేధింపులకు నిరసనగా ఆరు నెల్లుగా ఆందోళన చేస్తున్న మహిళా మల్లయోధుల ఆక్రందనను ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు.

చివరకు సుప్రీంకోర్టు జోక్యంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారనీ, అందులోనూ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫోక్సో కింద అభియోగాలు లేకుండా చేశారని తెలిపారు. దీనికి సంబంధించి బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ హింసకు బీజేపీ విభజన రాజకీయాలే కారణమని చెప్పారు. దీంతో వేలాది మంది మహిళలు తమ ఇండ్లను వదిలి పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదం కాగితాలకే పరిమితమైందని సుధాసుందర్‌రామన్ ఈ సందర్భంగా చెప్పారు. కెప్టెన్ లక్ష్మిసెహగల్, మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జులై 7నుంచి 9వరకు హైదరాబాద్ నగరంలో ఐద్వా జాతీయ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామనీ, ఈ సమావేశాల్లో మోడీ ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాల గురించి చర్చిస్తామని చెప్పారు. ఆగస్టులో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ప్రకటించారు.

రాష్ట్రంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి-మల్లు లక్ష్మి

రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మల్లు లక్ష్మి తెలిపారు. అర్హులైన అందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామంటూ సీఎం కేసీఆర్ 2014లో ప్రకటించారని గుర్తు చేశారు. కానీ..ఆచరణలో ఆ హామీ అమలు కాలేదని చెప్పారు. రెండో సారి అధికారంలోకి వచ్చినప్పుడు ఇండ్ల జాగా ఉన్న వారికి రూ.మూడు లక్షల ఆర్థికం సాయం చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. దాన్నీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం 22జిల్లాల్లో 64 కేంద్రాల్లో భూపోరాటాలు కొనసాగుతున్నాయని చెప్పారు. పేదలు గుడిసెలు వేసుకుంటే..ప్రభుత్వ యంత్రాగం అత్యంత దుర్మార్గంగా వాటిని తొలగిస్తోందని చెప్పారు. ఈ పోరాటంలో పాల్గొంటున్న వారిలో 80శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు. ఎంతో మందిపై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. పేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలనీ, తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28నుంచి వచ్చే రెండో తారీఖువరకు భూపోరాట కేంద్రాల్లో దీక్షలు, మూడో తారీఖున కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహంచాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా ఉపాధ్యక్షులు కెఎన్ ఆశాలత, వినోద తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ గూండాల దాడికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరీంనగర్‌లో ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై ఏబీవీపీ గూండాల దాడిని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రయివేటు విద్యాసంస్థ అనుమతి లేకుండా యూనిఫారామ్, పుస్తకాలు అమ్ముతుంటే ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై ఆ యాజమాన్యానికి మద్దతుగా ఏబీవీపీ నిలిచిందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై ఏబీవీపీ గూండాలు దాడి చేశారని విమర్శించారు. కర్రలతో, బైక్ "కీ"లతో దాడి చేసి ఎస్ఎఫ్ఐ నాయకతాన్ని గాయపర్చారని తెలిపారు. ఫీజులపై, విద్యార్థి సమస్యలపై పోరాడుతూ ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐపై భౌతికంగా దాడి చేయడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. చాతనైతే సమస్యలపై పోరాడాలి కానీ భౌతిక దాడులకు దిగడం సరైంది కాదని తెలిపారు. ఏబీవీపీ దాడిని, మేధావులు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థిలోకం ఖండించాలని కోరారు.

గింజ గోస...

(మొదటిపేజీ తరువాయి)

విక్రయిస్తున్నట్టు సమాచారం. ఇదేమంటే 'లాట్ రాలేదు.. వచ్చిన లాట్ ఫెయిలైంది.. మళ్లీ వస్తాయో రావో తెలియదు.. ఆ కంపెనీల విత్తనాలు ఇప్పటికే కోటాకు మించి వచ్చాయి.. ఇక రాకపోవచ్చు.." అంటూ భయాందోళనలకు గురిచేస్తూ దుకాణదారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయమై వ్యవసాయ అధికారుల నుంచి కూడా స్పష్టమైన సమాధానం రావడం లేదంటున్నారు.

మిర్చిలో 2222 బ్లాక్..

తేజా సన్నరకం మిర్చిలో సెమినిస్ ఎస్వీహెచ్ఏ 2222 విత్తనాలకు బాగా డిమాండ్ ఉంది. పది గ్రాములు ఉండే ఒక్కో ప్యాకెట్ ధర రూ.790. సాధారణ రకాలు ఎకరానికి 20-30 క్వింటాళ్ల దిగుబడినిస్తే ఇది మాత్రం 30-40 క్వింటాళ్ల దిగుబడినిస్తుంది. పైగా దీనికి తెగుళ్లను తట్టుకొనే శక్తి అధికంగా ఉండటంతో రైతులు దీనిపై ఆసక్తి చూపుతున్నారు. దీన్ని వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం విత్తనాలను తీసుకెళ్లి రైతులు నర్సరీలో ఇస్తున్నారు. అలాగే నర్సరీ నిర్వాహకులు కూడా ఈ రకం విత్తనాలను అధికంగా పెంచుతున్నారు. ఈ రకం విత్తనాలు అడిగిన రైతులకు పది ప్యాకెట్లలో ఆరు ఇవి ఇచ్చి.. మరో నాలుగు ప్యాకెట్లు వేరే రకం విత్తనాలను అంటగడుతున్నారు. 2222 కంటే కూడా బాగా దిగుబడి వస్తాయని నమ్మబలుకుతున్నారు. అయినప్పటికీ ఇదే రకం కావాలంటే ప్యాకెట్‌కు రూ.500 వరకు అదనంగా తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. ఇక సిన్‌జెంటా 2043 విత్తనాల ప్యాకెట్ 990 ఉంటే దీనిపైనా రూ.300 వరకు అదనంగా తీసుకుంటున్నట్లు ఆరోపిస్తున్నారు.

కొందరి హెచ్చరికలు.. మరికొందరి కుమ్మక్కు

కలెక్టర్లు సహా వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నా బ్లాక్ దందా మాత్రం ఆగట్లేదని తెలుస్తోంది. చంద్రుగొండ మండలంలో యూఎస్ 7067 పత్తి విత్తనాలను ఇటీవల పెద్దఎత్తున బ్లాక్‌లో విక్రయిస్తుండటంతో రైతులు సమీపంలోని ఖమ్మం జిల్లా ఏన్కూరు వెళ్లి కొంటున్నారు. ఈ రకం విత్తనాలకు ఖమ్మం జిల్లా కేంద్రంతోపాటు కూసుమంచి, వైరా, తల్లాడ, టేకులపల్లి, ఇల్లెందు, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, గుండాల, ఆళ్లపల్లి, పొరుగున ఉన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మరిపెడ, డోర్నకల్, గార్ల, తొర్రూర్, వరంగల్ తదితర ప్రాంతాల్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని తెలుస్తోంది.

పత్తిలో యూఎస్ 7067, మిర్చిలో 2222 రకం విత్తనాలు ఎక్కువగా బ్లాక్ అవుతున్నట్లు సమాచారం. కొందరు వ్యవసాయ అధికారులు బ్లాక్ మార్కెట్‌పై హెచ్చరిస్తుండగా.. మరికొందరు మాత్రం వ్యాపారులతో కుమ్మక్కవుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

విచారించి చర్యలు తీసుకుంటాం.. లాల్‌చంద్, ఏడీఏ, భద్రాద్రి కొత్తగూడెం

చంద్రుగొండ, భద్రాచలం ప్రాంతాల్లో బ్లాక్‌లో విత్తనాలు అమ్ముతున్నట్టు మా దృష్టికి వచ్చింది. దీనిపై విచారణ చేస్తున్నాం. విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా.. అధిక ధరలకు విక్రయించినా చర్యలు తీసుకుంటాం. అడిగిన విత్తనాలు కాకుండా వ్యాపారులు వేరే రకం అంటగట్టే ప్రయత్నం చేస్తే మా దృష్టికి తీసుకురావాలి.

లౌకికవాదులు ఒక్కటవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల క్యాంపెయన్‌లు చేస్తున్నాయని తెలిపారు. 2024లో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే అది రాజ్యాంగానికి మరణ శాసనంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ విధానాలను వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలని ఒక వేదికపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే ఈనెల 23న బీహార్‌లో ప్రతిపక్ష రాజకీయ పార్టీల సమావేశం జరగనుందని తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) హాజరవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి కేసీఆర్ కూడా హాజరుకావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హాజరు కావడం హాజరు కాకపోవడం వారి ఇష్టమని, కానీ బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ఉంటే హాజరుపై ఆలోచించాలని కోరారు. తమకు కూడా కేరళలో కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థిగా ఉందని, అయినప్పటికీ బీజేపీని ఓడించాలన్న లక్ష్యంతో, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ముందుకెళ్తున్నామని చెప్పారు.

త్వరలో జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో మోడీ ప్రభుత్వం ప్రమాదకరమైన చట్టాలను తీసుకురాబోతుందని చెప్పారు. ఢిల్లీలో తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక ఆర్డినెన్స్‌ను అన్ని పార్టీలు ఖండించాయని, ఫెడరల్ వ్యవస్థను బలపరచాలన్న లక్ష్యం ఉన్న వారందరూ ఆ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించాలని కోరారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను బలవంతంగా దేశంపై రుద్దేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. దీనివల్ల ప్రజల మధ్య విభజన సృష్టించి మత విద్వేషాలతో రాజకీయాలు చేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నిటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి జాగా ఉన్నవారికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పంపిణీ చేయాలని, పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. పేదలు గుడిసెలు వేసుకుంటే పీకేయడం, కేసులు పెట్టడం సరింది కాదని ఆ చర్యలను మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

త్రిపుర పార్టీకి రూ.16,200 సహాయం

త్రిపుర రాష్టంలో జరుగుతన్న హింసాకాండతో కమ్యునిస్టు పార్టీ కార్యకర్తలు అన్యాయనికి గురౌతున్నారని రాఘవులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సంఘీభావం తెలుపుతూ.. ఆదుకోవాలని కోరగా ముఖ్య కార్యకర్తలు స్పందించారు. ఎవరికి తోచిన వారు తమ వంతు సహాయంగా అందజేశారు. మొత్తంగా 16,200 రూపాయలు అందించారు. ఆ విరాళాలను త్రిపుర కమిటీకి అందజేస్తామని చెప్పారు.

బీఆర్ఎస్ దశాబ్ది దగా

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులపై చర్చించింది. అనంతరం మహేష్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్... ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నదని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలన్నీ దశాబ్ది దగా కార్యక్రమలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కేసీఆర్ దిష్టిబొమ్మను రావణ సురుడిలాగా తయారు చేయాలి. పది తలలు ఏర్పాటు చేసి వాటికి ప్రభుత్వ వైఫల్యాలను రాయాలి. భారీ ప్రదర్శన నిర్వహించాలి. ఆ తర్వాత దహనం చేయాలి. అనంతరం ఆర్‌డీవోకుగానీ, ఎమ్మార్వోకు గానీ వినతిపత్రం సమర్పించాలి' అని సూచించారు. ఆయా పథకాల బాధిత ప్రజలు ఆ నిరసన ప్రదర్శనల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నియోజకవర్గాల్లోని నాయకులంతా ఈ కార్యక్రమం జయప్రదానికి కృషి చేయాలని సూచించారు.

ప్రభుత్వ వైఫల్యాలివే...

- కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య
- ఫీజ్ రీయింబర్స్ మెంట్
- ఇంటికో ఉద్యోగం
- నిరుద్యోగ భృతి
- పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి
- పోడు భూములకు పట్టాలు
- రైతు రుణ మాఫీ
- 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు
- 12 శాతం గిరిజన రిజర్వేషన్లు


రామ్‌చరణ్, ఉపాసన

నవచిత్రం

ఈ పాప ఎంతో అపురూపం - చిరంజీవి

మెగాస్టార్ ఇంట సంబరాలు మిన్నంటాయి. రామ్‌చరణ్, ఉపాసన దంపతులు తల్లిదండ్రులయ్యారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో ఉసాపన ఆడబిడ్డకు జన్మనిచ్చారు. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్టు అపోలో అస్పత్రి ప్రకటన విడుదల చేసింది. మనవరాలు పుట్టటంపై చిరంజీవి మీడియాతో స్పందిస్తూ, 'మంగళవారం ఉదయం 1 గంట 49 నిమిషాలకు రామ్‌చరణ్, ఉపాసనలకు పాప పుట్టింది. ఇంటిల్లి పాది చాలా సంతోషంగా ఉన్నాం. ఈ పాప ఎంతో అపురూపం. మమ్మల్ని గ్రాండ్ పేరెంట్స్ చేసింది. పాప పుట్టిన ఘడియలు పెద్దలు చాలా మంచివని అంటున్నారు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో చరణ్ ఎదుగుదల, తను సాధించిన విజయాలు, అలాగే వరుణ్ తేజ్ ఎంగేజ్‌మెంట్. ఇలా మా ఇంట్లో అన్నీ శుభకార్యాలే జరగటం చూస్తుంటే ఈ బిడ్డ ప్రభావం మాపై ఉంది. నా కుటుంబం ఆంజనేయ స్వామినే నమ్ముకున్నాం. ఆయనకు సంబంధించిన మంగళవారం రోజున ఆడ బిడ్డను ప్రసాదించటం అనేది అపురూపంగా భావిస్తున్నాం' అని ఆనందం వ్యక్తం చేశారు.

లవ్ యు రామ్ రిలీజ్‌కి రెడీ

డైరెక్టర్ కె దశరథ్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం 'లవ్ యు రామ్'. ఈ చిత్రానికి డివై చౌదరి దర్శకుడిగానే కాకుండా నిర్మాత కూడా. రోహిత్ బెహల్, అపర్ణ జనార్దనన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ,'ఈనెల 30న ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా మైత్రీ మూవీస్ వారి ద్వారా విడుదల చేస్తున్నాం. ఇదొక మంచి ఎంటర్‌టైనర్. మ్యూజిక్, కథ అన్నీ బావుంటాయి' అని చెప్పారు.'అందరికీ నచ్చేలా సినిమా వచ్చింది. ఇప్పటి వరకూ చూసిన వారందరూ హ్యాపీగా ఫీలయ్యారు. పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి' అని దర్శకుడు, నిర్మాత డివై చౌదరి అన్నారు.


రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్

హిట్ ఖాయం

శివ కందుకూరి హీరోగా నూతన దర్శకుడు భరత్ పెదగాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మను చరిత్ర'. ప్రొద్దుటూరు టాకీస్ బ్యానర్ పై ఎన్ శ్రీనివాస రెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో మేఘా ఆకాష్, ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్ కథానాయికలు. ఈనెల 23న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హీరో కార్తికేయ మాట్లాడుతూ, 'ట్రైలర్, టీజర్ చాలా హార్డ్ హిట్టింగ్‌గా ఉన్నాయి. 'ఆర్‌ఎక్స్ 100' విడుదలకు ముందు ఎలాంటి వైబ్స్ ఉండేవో ఇప్పుడు అలానే అనిపిస్తుంది. సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుంది' అని అన్నారు. 'ప్రతి యాక్టర్‌కి ఒక బకెట్ లిస్టు ఉంటుంది. ఫైట్స్, డ్యాన్స్ చేయాలి, మాస్ పాటలు ఉండాలని అనుకుంటాం. ఇవన్నీ నాకు 'మను చరిత్ర' కంప్లీట్ చేసింది' అని హీరో శివ కందుకూరి చెప్పారు. దర్శకుడు భరత్ పెదగాని మాట్లాడుతూ,'ఇది చాలా స్వచ్ఛమైన కథ' అని తెలిపారు.


శివ కందుకూరి, మేఘా ఆకాష్

సీనియర్ ఎడిటర్ వెంకటేశ్వరావు కన్నుమూత

ప్రముఖ సీనియర్ ఎడిటర్ పి.వెంకటేశ్వరరావు (72) కన్నుమూశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు చెన్నైలో ఆయన తుది శ్వాస విడిచారు. ఎన్టీఆర్ నటించిన 'యుగంధర్'తో పాటు 'మొండి మొగుడు పెంకి పెళ్ళాం', 'కెప్టెన్ కృష్ణ', 'ఇద్దరు అసాధ్యులు', 'ముద్దాయి' వంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు ఎడిటర్‌గా పని చేశారు.
తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 200కు పైగా సినిమాలకు పని చేసి సౌత్ ఇండియాలో ఎడిటర్‌గా తనకంటూ ఓ ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. ఎన్నో గొప్ప చిత్రాల ఘన విజయాల్లో కీలక పాత్ర పోషించిన వెంకటేశ్వరరావు మృతి పట్ల తెలుగు ఫిల్మ్ ఎడిటర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు కోటగిరి వెంకటేశ్వర రావు (చంటి), ప్రధాన కార్యదర్శి మార్తాండ్ కె వెంకటేష్ సంతాపాన్ని ప్రకటించారు. వెంకటేశ్వరరావు అంతిమ సంస్కారాలు గురువారం చెన్నైలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.


పి.వెంకటేశ్వరరావు

మన జోడీ వరల్డ్ నం.3

- సాత్విక్, చిరాగ్ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్
- ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్ విడుదల



న్యూఢిల్లీ : ప్రపంచ బ్యాడ్మింటన్‌లో కొంతకాలంగా దిగజారుతున్న భారత షట్లర్ల ర్యాంకింగ్స్ పరంపరకు ఈ వారంతో బ్రేక్ పడింది!. ఇటు మెన్స్ డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ సాధించగా.. అటు మెన్స్ సింగిల్స్‌లో మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్, యువ షట్లర్ లక్ష్యసేన్ సైతం చెప్పుకోదగిన పురోగతి సాధించారు. ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్ పురుషుల డబుల్స్ చాంపియన్స్‌గా నిలిచిన సాత్విక్, చిరాగ్ ద్వయం ఆకర్షణీయమైన ప్రైజ్‌మనీ, విలువైన పాయింట్లతో పాటు వరల్డ్ నం.3 ర్యాంక్‌ను సైతం సొంతం చేసుకున్నాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య మంగళవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో సాత్విక్, చిరాగ్ జంట మూడు స్థానాలు ఎగబాకి మూడో స్థానం దక్కించుకుంది.

పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ మూడు స్థానాలు మెరుగయ్యాడు. యువ సంచలనం లక్ష్యసేన్ సైతం రెండు స్థానాలు ఎగబాకాడు. కిదాంబి శ్రీకాంత్ వరల్డ్ నం.19, లక్ష్యసేన్ వరల్డ్ నం.18 ర్యాంక్‌లతో తిరిగి టాప్-20లోకి అడుగుపెట్టారు. ఇండోనేషియా ఓపెన్ సెమీఫైనల్లో విక్టర్ అక్సెల్సెన్‌కు టైటిల్ పోరు బెర్త్ చేజార్చుకున్న హెచ్.ఎస్ ప్రణయ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. మెన్స్ సింగిల్స్‌లో భారత్ నుంచి ఉత్తమ ర్యాంక్ ఆటగాడు ప్రణయే. వర్థమాన షట్లర్ ప్రియాన్షు రజావత్ నాలుగు స్థానాలు మెరుగై 30వ స్థానంలో నిలిచాడు. టాప్-30లోకి ప్రవేశించటంతో రజావత్‌కు ఇదే ప్రథమం. మహిళల సింగిల్స్‌లో టాప్ షట్లర్ పి.వి సింధు వరల్డ్ నం.12గా నిలువగా.. వెటరన్ షట్లర్ సైనా నెహ్వాల్ ఓ స్థానం మెరుగై 31వ స్థానంతో సరిపెట్టుకుంది. మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి 16వ, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి, రోహన్ కపూర్‌లు 33వ స్థానాల్లో నిలిచారు.

తైపీలో మెరుస్తారా? : ఇక తైపీ ఓపెన్‌లో నేటి నుంచి ప్రధాన టోర్నీ పోటీలు ఆరంభం కానున్నాయి. మెన్స్ సింగిల్స్‌లో మూడో సీడ్ హెచ్.ఎస్ ప్రణయ్ నేడు తొలి మ్యాచ్‌లో క్వాలిఫయర్ చైనీస్ తైపీ ఆటగాడితో తలపడనున్నాడు. టాప్ సీడ్ ఉపసంహరణతో నేరుగా ప్రధాన డ్రాలోకి వచ్చిన పారుపల్లి కశ్యప్ నేడు జర్మనీ క్వాలిఫయర్‌తో ఆడనున్నాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కి రెడ్డి, రోహన్ కపూర్‌లతో మరో భారత జోడీ నవనీత్, ప్రియ జంట ఢీకొట్టనుంది. మిథున్ మంజునాథ్, ఆకర్షి కశ్యప్, కిరణ్ జార్జ్, శంకర్ ముతుస్వామి, సతీశ్ కుమార్‌లు సైతం నేడు తొలి రౌండ్లో పోటీకి సై అంటున్నారు.



టాలన్స్ 30-30 ఐరన్‌మెన్

- ఫలితం తేలని అగ్ర జట్ల సమరం
- ఆఖరు క్షణంలో టాలన్స్ టై గోల్
- ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ 2023





జైపూర్ : ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీ హెచ్‌ఎల్) అగ్ర జట్ల నడుమ ముఖాముఖీ పోరు 'టై'గా ముగిసింది. ఆఖరు క్షణం వరకు అత్యంత ఉత్కంఠగా సాగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో తెలుగు టాలన్స్, మహారాష్ట్ర ఐరన్‌మెన్ 30-30తో సమవుజ్జీలుగా నిలిచాయి. ఆట 59వ నిమిషంలో 30-28తో ఐరన్‌మెన్ రెండు గోల్స్ ఆధిక్యంలో నిలిచి గెలుపుపై దీమాగా కనిపించినా.. ఆఖరు 60 సెకండ్లలో తెలుగు టాలన్స్ అసమాన ప్రదర్శన చేసింది. రాహుల్ నైన్ మెరుపు గోల్‌తో ఆశలు సజీవంగా నిలుపగా.. ఆఖరు క్షణంలో కైలాష్ పటేల్ కండ్లుచెదిరే గోల్‌తో అదరగొట్టాడు. 30-30తో ఐరన్‌మెన్‌తో టాలన్స్ మ్యాచ్ టైగా ముగిసింది. టైగా ముగిసిన మ్యాచ్‌లో తెలుగు టాలన్స్, మహారాష్ట్ర ఐరన్‌మెన్ చెరో పాయింట్ పంచుకున్నాయి. 9 మ్యాచుల్లో ఏడు విజయాలు, ఓటమి, టైతో 15 పాయింట్లతో ఐరన్‌మెన్... 9 మ్యాచుల్లో ఆరు విజయాలు, రెండు ఓటములు, ఓ టైతో తెలుగు టాలన్స్ పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. తెలుగు టాలన్స్, మహారాష్ట్ర ఐరన్‌మెన్ ఇప్పటికే సెమీఫైనల్స్‌కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. తెలుగు టాలన్స్ గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌లో నేడు గార్విట్ గుజరాత్‌తో పోటీపడనుంది.

ఆఖర్లో అద్భుతం :
ఆఖరు వరకు పోరాడే తత్వమే తెలుగు టాలన్స్‌ను ఐరన్‌మెన్‌తో మ్యాచ్‌లో నిలబెట్టింది. నిజానికి మ్యాచ్‌లో ఏ దశలోనూ తెలుగు టాలన్స్ ఆధిక్యంలో నిలువలేదు. ఆట ఆరంభమైన తొలి 3 నిమిషాల్లో 2-1తో ముందంజ వేసిన తెలుగు టాలన్స్.. ఆ తర్వాత ఐరన్‌మెన్ ఒత్తిడికి తలొగ్గింది. గోల్ కీపర్ రాహుల్ ఈ మ్యాచ్‌లో అంచనాలను అందుకోలేదు. దీంతో ప్రథమార్ధం 30 నిమిషాల ఆట ముగిసేసరికి తెలుగు టాలన్స్ 11-16తో ఐదు గోల్స్ వెనుకంజలో నిలిచింది. ద్వితీయార్ధంలోనూ తెలుగు టాలన్స్ వెనుకంజలోనే కొనసాగినా.. గోల్ వేటలో రెచ్చిపోయింది. అయినా 13-17, 14-18, 16-21, 20-24తో ఐరన్‌మెన్ ముందంజ వేసింది. చివరి మూడు నిమిషాల ఆటలో తెలుగు టాలన్స్ తడాఖా చూపించింది. 27-29, 28-29తో ఆధిక్యం తగ్గించిన తెలుగు టాలన్స్ చివరి నిమిషంలో రెండు మెరుపు గోల్స్ కొట్టి లెక్క సరి చేసింది. విరామం అనంతరం సెకండ్ హాఫ్‌లో తెలుగు టాలన్స్ 19 గోల్స్ నమోదు చేయగా.. ఐరన్‌మెన్ 14 గోల్స్ మాత్రమే సాధించింది. తెలుగు టాలన్స్ స్టార్ ఆటగాడు దేవిందర్ సింగ్ భుల్లార్ ఏడు గోల్స్ కొట్టగా.. కైలాష్ పటేల్ ఐదు గోల్స్ సాధించాడు. మోహిత్ కుమార్, నసీబ్ సింగ్, రాహుల్‌లు మూడేసి గోల్స్‌తో రాణించారు.

కుకీ గిరిజనుల రక్షణపై అత్యవసర విచారణకు సుప్రీం తిరస్కృతి



న్యూఢిల్లీ : మణిపూర్ జాతుల మధ్య ఘర్షణలు, హింస అనేది పూర్తిగా శాంతి భద్రతల అంశమని సుప్రీం కోర్టు మంగళవారం వ్యాఖ్యానించింది. సైన్యం లేదా కేంద్ర భద్రతా బలగాలను మోహరించాల్సిందిగా కోర్టులను కోరబోరని ఆశిస్తున్నామని పేర్కొంది. కుకీ గిరిజనులకు సైనిక రక్షణ కల్పించాలంటూ మణిపూర్ గిరిజన వేదిక ఢిల్లీ (ఎంటిఎఫ్‌డి) దాఖలు చేసిన పిటిషన్‌ను ఒకటి రెండు రోజుల్లో అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్‌ఎం.ఎం.సుందరేశ్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ తిరస్కరించింది. వేసవి శలవులు ముగిసిన తర్వాత జులై 3వ తేదీన విచారిస్తామని తెలిపింది. ఈ దశలో ఏదో ఒక రకంగా కోర్టు జోక్యం చేసుకుంటే రాష్ట్రంలో పరిస్థితి మరింత పెచ్చరిల్లుతుందని బెంచ్ పేర్కొంది. మే 3వ తేదీ నుండి కుకీ, మెయితీ కమ్యూనిటీల మధ్య ఘర్షణలు తలెత్తాయి. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే విషయంలో ప్రభుత్వాన్ని నమ్మాలని, ప్రభుత్వం ఆ దిశగానే పనిచేస్తోందని బెంచ్ మౌఖిక వ్యాఖ్యలు చేసింది. మణిపూర్, కేంద్ర ప్రభుత్వాల తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, భద్రతా బలగాలు క్షేత్ర స్థాయిలో శాయశక్తులా కృషి చేస్తున్నాయని చెప్పారు.

మోడీ గారూ .. మౌనం వీడండి

న్యూఢిల్లీ : ఇంఫాల్‌లోని మహిళలు నిర్వహిస్తున్న 'ఎమా కైథాల్' లేదా 'మదర్స్ మార్కెట్ ' ప్రతినిధులు రాష్ట్రంలో హింసాత్మక పరిస్థితులపై ప్రధాని మౌనం వీడి.. చర్యలు చేపట్టాలంటూ మోడీకి ఓ సందేశాన్ని పంపారు. వీరంతా హిందూ మరియు పంగల్ ముస్లిం వర్గాలకు చెందిన మెయిటీలు. మణిపూర్‌లో హింసను నిరోధించేందుకు, రాష్ట్ర సమగ్రతను కాపాడేందుకు ప్రధాని చర్యలు చేపట్టాలని ఆ సందేశంలో పేర్కొన్నారు. ఓట్ల కోసం బహిరంగ సభలు నిర్వహించేందుకు ప్రధాని సహా ఇతర కేంద్ర మంత్రులు తమ రాష్ట్రానికి వరుస కట్టారని, ప్రస్తుతం హింసాకాండలో ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

సోమవారం న్యూఢిల్లీ చేరుకున్న ప్రతినిధుల బృందం జంతర్ మంతర్‌లో ఆందోళన చేపట్టింది. మెయిటీ భాషలో అనువాదకుల ద్వారా వారు మీడియాకు అక్కడి పరిస్థితులను వివరించారు. ఆస్తి, నగలు నష్టాన్ని పునరుద్ధరించుకోవచ్చు, కానీ ప్రాణనష్టం అలా కాదని బినోదిని అనే ప్రతినిధి పేర్కొన్నారు. కొండలు, అడవులు తేడా లేకుండా అగ్నికి ఆహుతవుతున్నాయి. దీంతో అక్కడి తల్లులు, యువకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



ప్రధాని మోడీ ముందు తమ ఫిర్యాదులను తెలిపేందుకు ఇక్కడకు వచ్చామని.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులను అడ్డుకునేలా ప్రధాని జోక్యం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న హింసాకాండపై ప్రధాని మోడీ స్పందించలేదని, కనీసం రాష్ట్రాన్ని సందర్శించలేదని అన్నారు. ఒకవేళ జాతి ప్రాతిపదికన రాష్ట్రాన్ని విభజించాలని మోడీ ప్రభుత్వం భావిస్తోందా అని వారు అనుమానం వ్యక్తం చేశారు.

హింస ప్రారంభమైన 20 రోజుల తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్‌లో పర్యటించారని, కానీ రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని మరో ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా పర్యటన సమయంలోనూ రాష్ట్రంలో హింస నెలకొందని మరో ప్రతినిధి పేర్కొన్నారు. ఈ హింసాకాండలో అధికశాతం మంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని, తమ పిల్లలకు బదులుగా తల్లులమైన తాము ఇక్కడ ప్రాణ త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మరో ప్రతినిధి తెలిపారు.

మృతులకు రూ.10 లక్షల పరిహారం అందిస్తామని హోం మంత్రి ప్రకటించారని, తాము డబ్బు కోరుకోవడం లేదని, రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు మెరుగైన చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నా మని మరో ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పాలని, హింసాకాండకు కుకీ తిరుగుబాటుదారులను బాధ్యులను చేయాలని, సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ అగ్రిమెంట్, 2008 నుండి ఉపసంహరించుకోవడం వంటి కీలక డిమాండ్లతో మెమొరాండం సమర్పించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి పలు మెమొరాండంలు సమర్పించామని, కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. మణిపూర్‌లో మే 3న మెయిటీలు, కుకీల మధ్య నెలకొన్న ఘర్షణలు ఉద్రిక్తతకు దారితీసిన సంగతి తెలిసిందే. సుమారు 110 మంది మరణించగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారు.

ఢిల్లీ తెలంగాణ భవన్‌లో ఘనంగా బోనాలు

న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఘనంగా బోనాలు నిర్వహించారు. ఇండియా గేట్ నుంచి తెలంగాణ భవన్ వరకు లాల్ దర్వాజ్ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఘటాల ఊరేగింపు నిర్వహించారు. బోనాల వేడుకల్లో ఢిల్లీలోని తెలుగు వారు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడే విధంగా బోనాల వేడుకలు జరిగాయి. డప్పు చప్పులు, నృత్యాలతో కళాకారులు అలరించారు. తెలంగాణ భవన్ కళాకారులకు రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, అధికారులు స్వాగతం పలికారు.

దేశంలో వేడి తీవ్రతపై కేంద్రంలో చలనం

- రాష్ట్రాలకు కేంద్ర బృందాలు
- యూపీలో 64 మంది మృతి, 450 మంది ఆసుపత్రిలో చేరిక

న్యూఢిల్లీ : దేశంలోని అనేక రాష్ట్రాల్లో వేడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంలో చలనం వచ్చింది. పలు రాష్ట్రాల్లో ఉన్న వేడి తీవ్రతను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, భారత వాతావరణ విభాగం (ఐఎండీ) సీనియర్ అధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష జరిపారు. వేడి తీవ్రత ఉన్న రాష్ట్రాల్లో పర్యటించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ, ఐఎండీ విభాగానికి చెందిన ఐదుగురు అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేశారు. ఈ బృందం తీవ్రంగా వేడి ప్రభావితమైన రాష్ట్రాలను సందర్శిస్తుందని మన్సుఖ్ మాండవియా తెలిపారు. వేడి గాలులు, వాతావరణ పరిస్థితుల యొక్క ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి చర్యలను సూచించాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)ను కూడా ఆదేశించినట్టు కేంద్రమంత్రి పేర్కొన్నారు. వేడి తీవ్రత ప్రభావం సాధారణ ప్రజలపై చూపకుండా ఉండేందుకు తగిన సూచనలు, సలహాలు చెప్పాలని ఐసీఎంఆర్‌ను కేంద్రం కోరింది. ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, జార్ఖండ్, విదర్భ, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కేంద్ర బృందం పర్యటించనున్నది. రానున్న కొన్ని రోజుల పాటు ఈ రాష్ట్రాల్లో అతి తీవ్రమైన వేడిగాలులు ఉంటాయని వాతవారణ శాఖ అంచనా వేసింది. గత కొన్ని రోజులుగా పలు రాష్ట్రాల్లో వేడి గాలులు, వాతావరణ పరిస్థితి కారణంగా మరణాలు నమోదు కావడంతో కేంద్రం చర్యలు మొదలుపెట్టింది. ఉత్తరప్రదేశ్‌లో పరిస్థితి దారుణంగా ఉంది. గడిచిన నాలుగు రోజుల్లో దాదాపు 64 మంది వేడి తీవ్రతతో మృతిచెందారు. మరో 450 మంది ఆస్పత్రిలో చేరారు. బీహార్‌లో 44 మంది మృతిచెందారు.

రేపు అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభం

- నిరంతరం నివాళులు
- 3.29ఎకరాల్లో బ్రహ్మాండమైన నిర్మాణం
- 1700టన్నుల స్టీల్ వాడాం
- జర్మనీ నుంచి స్టేయిన్‌లెస్ స్టీల్
- అన్ని హంగులతో ఏర్పాట్లు
- మీడియాతో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు ఆగష్టు 15, జూన్ 2వ తేదిన నివాళులర్పించడం కాదు. గుడిలో పూజలు చేసినట్టుగానే అమరవీరులకు నిరంతరం నివాళులర్పించాలి. అందుకే హుస్సేన్‌సాగర్ తీరాన 3.29 ఎకరాల్లో బ్రహ్మాండమైన కట్టడాన్ని నిర్మించాం. గురువారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అమరవీరుల చిహ్నాని ప్రారంభిస్తాం' అని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. సంబంధింత ఏర్పాట్లను సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, సిటీ పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్, ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ గణపతిరెడ్డిలతో కలిసి మంగళవారం మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అమరవీరులకు ప్రతి రోజూ నివాళులర్పించేవిధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి అమరవీరుల చిహ్నాన్ని సందర్శించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. 3.29ఎకరాల స్థలంలో ఆరు అంతస్తుల్లో దీన్ని నిర్మించామని తెలిపారు. లక్ష చదరపు అడుగుల్లో 400కార్ల కోసం పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 30వేల చదరపు అడుగుల్లో ఎగ్జిబిషన్/ ఆర్ట్ గ్యాలరీని నిర్మించామని చెప్పారు. దీనిలో పుస్తక ప్రదర్శలు, చిత్ర ప్రదర్శనలు, తదితర కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. మొదటి అంతస్తులో అమరవీరులకు సంబంధించిన వివరాలు, ఉద్యమ ప్రస్థానం, ఫొటో గ్యాలరీ, 100సీట్లతో థియేటర్ నిర్మించామని తెలిపారు. ఈ థియేటర్‌లో తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, రాజకీయ ప్రక్రియలు, తెలంగాణ సాధించిన ప్రగతికి సంబంధించిన 25నిమిషాల వీడియోను సందర్శకులకు చూపించనున్నామని తెలిపారు. మొదటి అంతస్తులో 800సీట్లతో కన్వెన్షన్‌హాల్ ఉంటుందని, దీనిలో సెమినార్లు, బిజినెస్ మీటింగులు, చర్చాగోష్ఠులు, సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి అవకాశముంద న్నారు. మూడు, నాలుగు అంతస్తుల్లో సందర్శకుల కోసం రెస్టారెంట్, టెర్రస్ రెస్టారెంట్, గ్రాస్‌రూఫ్ రెస్టారెంట్‌లను నిర్మించామని తెలిపారు. అమరవీరుల చిహ్నం చుట్టూ మూడెకరాల్లో కుటుంబసమేతంగా సందర్శించడానికి లాంజ్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు.



అమరవీరుల చిహ్నం నిర్మాణానికి 1700టన్నుల స్ట్రక్చరల్ స్టీల్ ఉపయోగించామనీ, జర్మనీకి చెందిన 100టన్నుల స్టెయిన్‌లెస్ స్టీల్ వినియోగించామని తెలిపారు. కరోనా సమయంలో కంపెనీతో ప్రభుత్వానికి సంబంధాలు తెగిపోయాయని, ఆ సమయంలో స్టెయిలెస్‌స్టీల్ తీసుకురావడం కష్టంగా మారిందని చెప్పారు. అయినా జర్మనీ నుంచి స్టెయిన్‌లెస్ స్టీల్ వచ్చాకే నిర్మాణం చేపట్టాలంటూ సీఎం కేసీఆర్ చెప్పారని, ఖర్చుకు వెనకాడకుండా పనులు చేయాలని సూచించినట్టు తెలిపారు.

ప్రపంచంలో ఇలాంటి కట్టడాలు మూడు ఉన్నాయని, ఒకటి అమెరికాలో చికాగోబీమ్, రెండోది దుబాయి మ్యూజియం, మూడోది తెలంగాణ అమరవీరుల చిహ్నమని, వీటిలో ఇదే పెద్దదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఢిల్లీలోని బాపుఘాట్‌ను విదేశీయులు ఎలా సందర్శిస్తారో అదే తరహాలో హైదరాబాద్‌కు వచ్చే విదేశీ పర్యాటకులు కూడా అమరవీరుల చిహ్నాన్ని సందర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ అమరవీరులకు ఏమాత్రం గౌరవం తగ్గకుండా ఆర్అండ్‌బీ అధికారులు, కేపీసీ కన్‌స్ట్రక్షన్స్, అర్కిటెక్చర్, శిల్పి, ఇంజినీర్లు ఎంతో కష్టపడి పనిచేశారని తెలిపారు.

రేపు అమరవీరుల స్మృతివనం వద్ద డ్రోన్లతో లేజర్ షో

- మంత్రి శ్రీనివాసగౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 22న అమరవీరుల స్మృతివనం, తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద 750 డ్రోన్లతో లేజర్ మెగా డ్రోన్లషో నిర్వహిస్తున్నట్లు మంత్రి శ్రీనివాసగౌడ్ వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లో మెగా షోలో ప్రదర్శించే డ్రోన్లను టూరిజం కార్పొరేషన్ ఎండీ మనోహర్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం వివిధ జిల్లాలైన వరంగల్, సిద్దిపేట, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలలో లేజర్ షోలను ప్రదర్శిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తన్మయి, భాస్కర్ రెడ్డి, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

మమతా సర్కార్‌కి సుప్రీంలో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల వేళ మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పంచాయితీ ఎన్నికలకు కేంద్ర భద్రతా బలగాలను మోహరించాలంటూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టును మంగళవారం ఆశ్రయించాయి. ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన వెకేషన్ బెంచ్ విచారించింది. ఈ సందర్భంగా ఆయా పిటిషన్లను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. బెంగాల్‌లో ఒకేరోజులో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, సజావుగా ఎన్నికలు జరగాలన్నదే హైకోర్టు ఆదేశాల వాస్తవ ఉద్దేశమని స్పష్టం చేసింది.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886